తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years
epaper.vaartha.com
WWW.VAARTHA.COM
హైదరాబాద్ సిటీ
fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
16-8-2017 బుధవారం సంపుటి :23 సంచిక : 196 పేజీలు :12 వెల : 5.00



మంగళవారం స్వాతంత్య్ర వేడుకల సందర్భంగా ఢిల్లీలోని ఎర్రకోట వద్ద ప్రసంగిస్తున్న మోదీ

2022 నాటికి నవ భారతం

అభివృద్ధిలో ప్రపంచంలోనే అగ్రస్థానం

నల్లడబ్బుపై నిరంతర పోరాటం.. స్వచ్ఛ, సుసంపన్న దేశం నా లక్ష్యం

ఈ శతాబ్దం యువతరానిదే.. వారి కలలు నెరవేరుస్తా

రైతాంగం ఆదాయం రెట్టింపు చేసేందుకే ప్రయత్నం

విశ్వాసాలపేరుతో హింసను సహించం

ఎర్రకోట ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోడీ

న్యూఢిల్లీ, అగస్టు 15: నవీన భారతావని నిర్మాణమే జాతి లక్ష్యం కావాలన్నారు ప్రధాని నరేంద్రమోడీ. ఈ లక్ష్యాలను చేరుకునేందుకు త్వరిత గతిన నిర్ణయాలు జరగాలని, లేదంటే ఆలస్యం అయిన కొలదీ అమృతమైనా విషంగా మారి పోతుందన్న వాస్తవమేనని అన్నారు. మంగళవారం ఆయన స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ఎర్రకోటపై త్రివర్ణపతాకాన్ని ఎగరేసిన అనంతరం జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తూ, సరికొత్త భారతావని కోసం దేశంలోని ≫2

సంక్షేమ బాటలో.. ముమ్మొందుకు



1,12,536 ఉద్యోగాలు ఇస్తాం

వచ్చే బతుకమ్మ పండుగ నుంచి 93 లక్షల మంది మహిళలకు చీరెల పంపిణీ

నవీన క్షౌరశాలల కోసం లక్ష రూపాయలు చొప్పున అందజేత

భూ సర్వే జయప్రదం చేయాలని రైతులకు పిలుపు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ ప్రసంగంలో సిఎం కెసిఆర్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు15: తెలంగాణలో ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నాయి. సాధారణంగా కొత్తగా ఏర్పడిన రాష్ట్రాలు అంత తొందరగా కుదురుకోవు, కానీ ఆ పరిస్థితిని మన రాష్ట్రం సమర్థవంతంగా అధిగమించింది.' అని టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు స్పష్టం చేశారు. మంగళవారంనాడు 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ జెండాను ≫2

ఉద్యోగాల జాతర

2345 నియామకాలకు నోటిఫికేషన్లు జారీ

21 నుంచి వచ్చేనెల 15 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

మొత్తం ఉద్యోగ ఖాళీలు లక్షా 12 వేలు... భర్తీ చేసినవి 27,660

భర్తీ ప్రక్రియలో వివిధ దశల్లో ఉన్నవి 36,806 పోస్టులు

కొత్త పోస్టులు భర్తీ చేయాల్సినవి 48,070

హైదరాబాద్, ఆగస్టు 15 ప్రభాతవార్త: స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్సీ) భారీగా ఉద్యోగ నియామక ప్రకటనలు జారీ చేసింది. వైద్య విధాన పరిషత్, వైద్య విద్య, బీమా వైద్య సేవలు, అటవీ శాఖల్లో 2345 ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్లు మంగళవారం ఇచ్చింది. వైద్య విధాన పరిషత్‌లో 205 సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, 10 డెంటల్ అసిస్టెంట్ సర్జన్ల భర్తీకి అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించింది. వైదయ విద్యాసంచాలకుడి పరిధిలో 65 ట్యూటర్లు, రేడియోలాజీ ఫిజిక్స్‌లో అధ్యాపకుల పోస్టుల భర్తీకి కూడా ప్రకటనలను జారీ చేసింది. బీమా వైద్య సేవల విభాగంలో 43 సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, రెండు అసిస్టెంట్ ఫిజియో థెరపిస్టు ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానించింది. ఈపోస్టులకు ఈనెల 22వ తేదీనుంచి వచ్చెనెల 15వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులన స్వీకరించనున్నట్లు టిఎస్‌పిఎస్సీ తెలిపింది. అలాగే అటవీ శాఖలో 67 రేంజ్ ఆఫీసర్లు, 90 సెక్షన్ ఆఫీసర్లు, 1867 బీట్ ఆఫీసర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేన్లను జారీ చేసింది. ఈపోస్టులకు సంబంధించి ఈనెల 21వ తేదీ నుంచి వచ్చే నెల 12వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను సీ ్వకరించనున్నట్లు తెలిపింది. ఈ పోస్టులన్నింటికీ సంబంధించిన పూర్తిస్థాయి నోటిఫికేషన్‌ను..పరీక్ష తేదీల వివరాలను నోటిఫికేషన్ల పూర్తి వివరాలు సంబంధిత వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు టిఎస్‌పిఎస్సీ వెల్లడించింది. కాగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సిఎం కేసిఆర్ త్వరలో రాష్ట్రంలో 48 వేల కొత్త ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు ప్రకటించడంపై లక్షలాది మంది ఉన్నత విద్యావంతుల్లో ఆశలు చిగురించాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే లక్ష ఉద్యోగాలు వస్తాయని ఉద్యమం సమయంలో తాను చెప్పానని, ఇప్పుడు దాన్ని నెరవేర్చున్నట్టు ఆయన స్పష్టం చేయడంతో గత కొంతకాలంగా నిరాశలో ఉన్న నిరుద్యోగులకు సంతోషం కలిగిస్తోంది. ప్రభుత్వం ప్రస్తుతం 1,12,536 ఉద్యోగాలను భర్తీ చేస్తోందని, వాటిలో ఇప్పటికే 27,660 ఉద్యోగాలకు భర్తీ చేశామని, మరో 36, 806 ఉద్యోగాలకు నియామక ప్రక్రియ కొనసాగుతుందన్నన్నారు. వచ్చే ఏడాది ఏర్పడే ఖాళీలను కూడా భర్తీ చేసేందుకు ఈఏడాదే నియామకాలు చేపట్టాలని ఆదేశించినట్లు సిఎం ప్రకటించడంతో తెలంగాణలోని నిరుద్యోయువతీ, యువకులు సంతోషంవ్యక్తం చేస్తున్నారు. అయితే ఖాళీ పోస్టుల భర్తీకి వెంట వెంటనే నోటఫికేషన్లు జారీ చేయాలనీ..పరీక్షలకు కూడా ఎక్కువ సమయం ≫2



మంగళవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ ఇచ్చిన విందుకు హాజరైన తెలుగు రాష్ట్రాల సిఎంలు కెసిఆర్, చంద్రబాబు, కేంద్రమంత్రులు దత్తాత్రేయ, సుజనా చౌదరి

గవర్నర్ 'ఎట్‌హోమ్'లో ఇద్దరు 'చంద్రు'లు

విందుకు తొలిసారి పవన్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు15: రాజ్‌భవన్‌లో మంగళవారం సాయంత్రం గవర్నర్ నరసింహన్ ఏర్పాటు చేసిన ఎట్‌హోమ్ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, కల్వకుంట్ల చంద్ర శేఖర రావులు హాజరయ్యారు. ఈసారి గవర్నర్ ఆహ్వానం మేరకు సినీనటుడు, జనసేన పార్టీ నేత పవన్ కళ్యాణ్ హాజరు కావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. దాదాపు అన్ని పార్టీల నేతలు హాజరయ్యారు. సిఎంలతో పాటు ప్రముఖులందరికీ గవర్నర్ దంపతులు సాదర స్వాగతం పలికారు. ఇద్దరు చంద్రులు ప్రముఖులను కలుసుకుని సందడి చేశారు. అయితే ఇంతకు ముందు కూడా ఇద్దరు సిఎంలు ఈ కార్య క్రమంలో పాల్గొన్నా ఈసారికి ఉన్న ప్రత్యేకత వేరని తెలుస్తోంది. విభజన తర్వాత రెండు రాష్ట్రాల మధ్య రెండు రాష్ట్రాల మధ్య ఎన్నో సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయి. ఈ సమస్యల పరిష్కారానికి రెండు రాష్ట్రాల త్రిసభ్య కమిటీలు ఎన్నోసార్లు చర్చలు జరుపుకున్నాయి. ఒక్కోసారి గవర్నర్ కూడా ఈ చర్చల్లో పాల్గొన్నారు. ఈసారి ఇద్దరు ముఖ ్యమంత్రులు మరింత చేరువయ్యారు. ఢిల్లీ పర్యటనలో ఆ తర్వాత కెసిఆర్ తన పాత మిత్రుడికి స్నేహ హస్తం చాపారు. విభజన సమస్యలపై కలిసి మాట్లాడుకుని పరిష్కరించుకుందామని చంద్రబాబుతో చెప్పినట్లు కెసిఆర్ తెలిపారు. చంద్రబాబు కూడా మొదటి నుంచి ఇదే చెబుతూ వస్తున్నారు. ఈ తరుణంలో ఇద్దరు చంద్రులతోనూ గవర్నర్ ఎట్‌హోమ్ కార్యక్రమం తర్వాత గవర్నర్ కొద్దిసేపు ప్రత్యేకంగా మాట్లాడారు. కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ, మరో కేంద్ర మంత్రి, సుజనా చౌదరి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య, తెలంగాణ సిఎల్పీ నేత జానారెడ్డి, తెలంగాణ పిసిసి చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ ఎంపీ సుబ్బరామిరెడ్డి, మండలిలో విపక్ష నేత షబ్బీర్ అలీ, తెలంగాణ బిజెపి ≫2

రూ.250 కోట్ల పింక్ వజ్రం చోరీ

భారతసంతతి దక్షిణాఫ్రికా వ్యాపారులపై ఆరోపణలు

రంగంలోకి ఇంటర్‌పోల్- రెడ్‌కార్నర్ నోటీసులు జారీ

నోటీసులు రద్దు చేయాలంటూ కోర్టు కెక్కిన వ్యాపారులు



న్యూఢిల్లీ, ఆగస్టు 15: 250 కోట్ల రూపాయల విలువైన పింక్ వజ్రం పలు దేశాల నుంచి తప్పించిన కేసులో రంగంలోకి దిగిన ఇంటర్‌పోల్ నలుగురు భారత సంతతికి చెందిన ఆఫ్రికన్ వ్యాపారులపై రెడ్‌కార్నర్ నోటీసులు జారీ చేసింది. దీంతో వీరంతా నోటిసులు నిలపివేయాలంటూ ప్రిటోరియా హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసారు. ఈ కేసుకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయ. భారత సంతతి ఆఫ్రికన్ వ్యాపారులు జునొద్ మోతీ, ఆష్రక్ కాకా, సలీం బోబట్, అబ్బాస్ ఆబూబకర్ కొన్నాళ్ల క్రితం పింక్ డైమండ్‌ను 250 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసేందుకు రష్యాకు చెందిన వజ్రాల వ్యాపారి, టెలి కమ్యూనికేషన్ టైకూన్‌లతో ఒప్పందం చేసుకున్నారు. తీరా చెల్లింపులు తుది దశకు చేరకునే సరికి టైకూన్, వజ్రాల వ్యాపారి వజ్రం దొంగిలించారంటూ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవటంతో పాటు కోర్టులని ఆశ్రయించారు. ఈ క్రమంలో ఆఫ్రికన్ వ్యాపారులు సైతం దుబాయ్, జింబాబ్వే, లెబనాన్, ఫ్రాన్స్‌లలో విచారనలు ఎదుర్కోనాల్సి వచ్చింది. ఇటీవల ప్రిటోరియా కోర్టులో ఇదే అంశంపై జరిగిన విచారణకు హాజరైన వ్యాపారులు వజ్రం కొనుగోలులో తమకు సహకరించిన తమ మాజీ భాగస్వామి అలిబెక్ ఇన్సేవ్ ఈ వజ్రాన్ని అపహరించి ఉంటారని వాంగ్మూలం ఇచ్చారు. అయితే తాజాగా అంతర్జాతీయ వజ్రాల వ్యాపారి సైల్లా మౌస్సా రంగంలోకి దిగి, 2003లోనే తన నుంచి వ్యాపారులు పింక్‌డైమండ్ అపహరించారని ఆరోపణలు గుప్పించారు. దీంతో తమ బకాయిలు తీర్చే క్రమంలో అత్యంత ఖరీదైన వజ్రాన్ని మౌస్సానే ఇచ్చారని వ్యాపారులు చెప్తున్నారు.

పోలీసు పహారాలో పంద్రాగస్టు వేడుకలు

గోల్కొండ కోట సహా అన్ని ప్రాంతాలలో భారీ భద్రత

హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం నాడు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు భారీ భద్రత మధ్య ఘనంగా జరిగాయి. ఓవైపు ఉగ్రవా దుల హెచ్చరికలు, మరోవైపు నక్సలైట్ల కదలికల నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో పంద్రాగస్టు వేడుకలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. జంట నగరాల వర కు వచ్చే సరికి సర్కారు అధికారికంగా నిర్వహించిన వేడుకలకు చారిత్రాత్మక గోల్కొండ కోట వేదిక కావడంతో ఇక్కడ అసాధారణమైన బందోబస్తును ఏర్పాటు చేయడం తో పాటు అడుగడుగునా సాయుధులను మొహరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత నాలుగవ సారి స్వాతంత్ర వేడుకలు జరుపుకున్న నేపథ్యంలో గోల్కొం డ కోటను సుందరంగా ముస్తాబు చేశారు. సిఎం కెసిఆర్‌తో పాటు ఆయన మంత్రి వర్గ సహచరులు, అతిరథ మహారథులు పాల్గొన్న ఈ వేడుకలకు ప్రజలు కూడా పె ద్ద సంఖ్యలో హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత పంద్రాగస్టు వేడుకలకు గోల్కొండ కోటను వేదికగా సర్కారు ఎంచుకోవడం తెలిసిందే. భద్రతా పర ంగా సున్నితమైన ప్రాంతంగా గోల్కొండ కోట వుండడం విదితమే. అయినప్పటికీ పోలీసులు భద్రత విషయంలో ఎక్కడా రాజీ లేకుండా విధులు నిర్వహించారు. గోల్కొండ కోటలో సిఎం కెసిఆర్ జాతీయ పతాకాన్ని ఎగుర వేయగా నగరంలోని ఇతర ప్రాంతాలలో జరిగిన వేడుకల్లో పలువురు మంత్రులు, ఇతర ప్రముఖులు జాతీ య పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలకు కూడా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోనూ పంద్రాగస్టు వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ వేడుకలు సాఫీగా సాగేందుకుగానూ అన్ని ప్రాంతాలలో భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు వేడుకలకు వచ్చిన ప్రముఖులకు క ట్టుదిట్టమైన భద్రత కల్పించారు. పంద్రాగస్టు వేడుకల వేళ గతంలో జరిగిన అసాంఘీక కార్యకలాపాల నేపథ్యంలో రాష్ట్రంలోని అన్నిచోట్ల ఈ సారి ముందస్తు భద్రతా చర్యలు చేబట్టారు.



మంగళవారం రాజ్‌భవన్ 'ఎట్‌హోమ్'లో ఏపి సిఎం చంద్రబాబుతో పవన్ కరాచాలనం

గవర్నర్ 'ఎట్‌హోమ్'లో ఇద్దరు 'చంద్రు'లు

≫ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్, బిజెఎల్పీ నేత కిషన్‌రెడ్డి, ఏపి అసెంబ్లీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు, తెలంగాణ ఉప ముఖ్యమంత్రులు కడియం శ్రీహరి, మహమూద్ అలీ, మంత్రులు కెటిఆర్,నాయిని నర్సింహారెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, ఈటెల రాజేందర్, లక్ష్మారెడ్డి, మహేందర్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఏపి నుంచి మంత్రి కామినేని శ్రీనివాస్, టిఆర్‌ఎస్ ఎంపీలు డి. శ్రీనవాస్, కె.కేశవరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి, నగర మేయర్ బొంతు రామ్మోహన్, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, డిజిపి, పోలీస్ అధికారులు, సిఎస్,ఐఏఎస్ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉద్యోగాలజాతర

≫ ఇవ్వకుండా..కోర్టుల పరంగా ఏమైనా అటంకాలు లేకుండా కూడా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకో వాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కాగా ఆయా ప్రభుత్వ శాఖల వారీగా ఇప్పటికే భర్తీ చేసిన పోస్టులు..ప్రస్తుతం ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు ఇలా ఉన్నాయి.

శాఖ	ఖాళీలు	భర్తీ చేసినవి	భర్తీ చేయాల్సినవి
1.పోలీస్ శాఖ	37,820	10499	27440
2.విద్యుత్ శాఖ	12961	--	--
3.టీచర్స్	12005	--	12005
4.రెసిడెన్సియల్స్	8511	--	12436
5.మెడికల్, హెల్త్	8347	--	8347
6.సింగరేణి	7485	5515	1970
7.ఆర్టీసీ	3950	3950	--
8.రెవెన్యూ	2506	--	--
9.అగ్రి, హార్టికల్చర్	2435	1506+251=1757	1418
10.ఫారెస్ట్ శాఖ	2033	--	2033
11.ఎంఏయుడి	1952	102 (గ్రేడ్.వాటర్)	
12.ఉన్నతవిద్య	1678	--	--
13.ఫైనాన్స్	720	--	720
14.వుమెన్,ఛైల్డ్	587	--	--
15.ఆర్అండ్‌బి	513	--	513
17.ఎక్సైజ్	340	--	--
18.ట్రాన్స్ పోర్టు	182	182	--
19.పంచాయతీరాజ్	3528	123	3528
మొత్తం	**1,12,536**	**22,468**	**74,594**

వారం - వర్జ్యం

16-8-2017 బుధవారం
హేవళంబి నామ సంవత్సరం
దక్షిణాయనం, శ్రావణమాసం కృష్ణపక్షం
నవమి మ. 1.31
రోహిణి రా. 12.19
రా. మ. 12.00-1.30
వ. సా. 4.52-6.22
వ. తె. 5.30 లగాయతు



మంగళవారం న్యూఢిల్లీలోని ఎర్రకోట వద్ద నిర్వహించిన స్వాతంత్య్ర వేడుకల్లో మాజీ ప్రధాని మన్మోహన్, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్, జైట్లీ, బిజెపి అధ్యక్షుడు అమిత్‌షా, కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా తదితరులు

2022 నాటికి నవ భారతం

≫ 125 కోట్ల మంది ప్రజలు సంకల్పం తీసుకుంటే సాధించడం పెద్ద సమస్యే కాదన్నారు. రైతుల సంపాదన రెట్టింపు జరిగేలా, ఏనాడూ వారు ఆందోళన చెందిన భారతావని ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అవినీతితో రాజీ పడబోమని, యువత తమ భవిష్యత్ కోసం కంటున్న కలలు నెరవేర్చేలా స్వచ్ఛమైన సుసంపన్నమైన భారత్‌ని చోటు చేస్తామని, ఇందులో పేదలు నివసించే ఇళ్లు, ఆహార, ఉద్యోగ భద్రతలు ఉంటాయన్నారు. రాజ్యపాలనలో రాముడు, అలుమందలను కాపాడేందుకు గోవర్ధన గిరి ఎత్తిన శ్రీకృష్ణుడు నేటి యువతరానికి ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. యువతరం నిరాశాభావాలను విడనాడి సరికొత్త సంకల్పాలను నిర్దేశించుకుని లక్ష్యం సాధించేందుకు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు మోడీ. ఈ శతాబ్ది ప్రారంభంలో జన్మించిన వారందరికీ తొలిసారి ఓటు హక్కు రాబోతోందని, నవీన పంథాల ఆలోచనలకు పదునుపెట్టగల సత్తా ఈ తరం సొంతం కాబోతోందని జోస్యం చెప్పారు ప్రధాని.

రాముడు పాలించిన ఈ దేశంలో అక్రమాలను నిలువరించి, నిజాయితీ పరులను అగ్రస్థానంలో నిలపాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఈ క్రమంలో బినామీ ఆస్తుల స్వాధీన చట్టాన్ని అమలులోనికి తీసుకువచ్చినట్లు చెప్పారు. ఈ చట్టం ద్వారా దేశంలో ఇప్పటి వరకు 800 కోట్ల రూపాయల ఆస్తులను స్వాధీనంలోకి తీసుకున్నట్లు తెలిపారు. దేశంలో అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ నిబద్ధతగల వ్యాపారీకరణ, పన్ను వసూళ్ల ఉండటం ద్వారా ధరలను అదుపులోనికి తీసుకురావటంతో పాటు బ్లాక్ మార్కెటింగ్‌ని నిలువరించొచ్చన్న ఉద్దేశంలో ప్రభుత్వం జిఎస్టీని ప్రవేశ పెట్టిందని స్పష్టం చేసారు. ప్రభుత్వ వ్యవహారాలను సులభతరం చేసే మార్గాలతో మనం ముందుకు దూసుకు పోతున్న క్రమంలో జిఎస్టీ విధానాన్ని త్వరిత గతిన అమలులోనికి తీసుకురావటాన్ని చూసి ప్రపంచమే ఆశ్చర్యపోతోందని ఆన్నారు ప్రధాని. ప్రభుత్వ నిబంధనలు ప్రజలకు ప్రయోజనాకరంగా ఉండాలన్నదే తమ ఉద్దేశ్యమని, ఇందుకు అనుగుణంగా చట్టాలలోనూ పెనుమార్పులు తీసుకువస్తున్నట్లు వివరించారాయన.

శుక్రగ్రహానికి చేరటానికి కేవలం మనవారికి 9 నెలలు మాత్రమే పట్టగా కేవలం 70 కిలోమీటర్ల రైల్వేలైను నిర్మాణం మాత్రం 42 ఏళ్లకు గానీ పూర్తికాని విషయం చెపితే ఎవరినైనా ఆశ్చర్యానికి గురిచేస్తుందని, కానీ ఇది వాస్తవమని అన్నారు. అభివృద్ధిని శరవేగంగా జరుపుతామంటే దేశంలోని ప్రజలు వద్దంటారా? అందుకే రాష్ట్రాలకు పూర్తి జవసత్వాలు కల్పించేందుకు ఉదయ్ పథకాన్ని అమలు చేస్తున్నామని, ఆర్థిక సౌలభ్యం, వెసులుబాట్లు లభించడం ద్వారా అభివృద్ధి పుంజుకుందని చెప్పారు. దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్తున్నందునే ప్రజలు ప్రభుత్వానికి అండగా నిలుస్తున్నారని, అది నోట్ల రద్దయినా, గ్యాస్ సబ్సిడీని వదులుకోవాలని కోరినా, జిఎస్టీని అమలు చేసినా వారి స్పందన అమోఘం అద్వితీయమంటూ ప్రసంశలు కురిపించారు మోడీ.

అభివృద్ధి విషయంలో కొంత వెనుక బడిన తూర్పు భారతంలోని ఒడిస్సా, బీహార్, అస్సాం, పశ్చిమబెంగాల్‌తో పాటు ఈశాన్య రాష్ట్రాలపైనా ప్రత్యేక దృష్టి సారించామని, దేశంలోని అన్ని రాష్ట్రాలతో సమానంగా పోటీ పడేలా వీటినీ తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు చెప్పారు ప్రధాని, ఈ దేశాన్ని పట్టి పీడిస్తున్న అవినీతి, నల్లధనంపై దృష్టి సారించామని, పెద్దనోట్ల రద్దుతో నల్లకుబేరులు తెరవెనుక దాచుకున్న మూడున్నర లక్షల కోట్ల రూపాయలు ధ్వంసం చేయగలిగామని చెప్పారు ప్రధాని. కొన్ని దశాబ్దాలుగా వీరంతా విదేశాలలో దాచుకున్న నిధుల వివరాలు ఇప్పటికే ప్రభుత్వం వద్ద ఉన్నందున వీటిని వెలికి తీసేందుకు ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసామని, అన్ని ద్రవ్య విలువల్ని ప్రధాన స్రవంతిలోకి తిరిగి రప్పించే ఏర్పాట్లు ముమ్మరం చేసామన్నారు. 18లక్షలమంది వద్ద తమ ఆదాయం కన్నా ఎక్కువ ఆస్తులు ఉన్నట్లు గుర్తించినట్లు ప్రధాని చెప్పారు. దేశంలోని రైతాంగ సమస్యలపై అనునిత్యం పోరాటాలు చేస్తునే ఉన్నామని, ప్రకృతి ప్రకోపాల నుంచి రైతులని అదుకుంటూ వారికి వెన్నంటి ప్రభుత్వం ఉంటుందని భరోసా ఇచ్చారు ప్రధాని ఈ సందర్భంగా.ప్రతి నీటిబొట్టును సద్వినియోగపరచి, రైతులకు అందించడం ద్వారా ఈ దేశాన్ని మరింత సస్యశ్యామలం చేయాలన్నదే తన ఉద్దేశ్యమని, కొద్దిపాటి నీటితోనూ తనువెల్ల పులకరించి, బంగారాన్ని పండించగల సత్తా ఉన్న రైతాంగం ఈ దేశం సొంతమన్నారు. ప్రధాన మంత్రి కృషి యోజన ద్వారా రైతులకు సాగునీరు అందించే

తలాక్ పేరుతో అన్యాయానికి గురవుతున్న ముస్లిం మైనార్టీ మహిళలలకు దేశమంతా అండగా నిలుస్తుందని, మత ఆచారాల కారణంగా తాము దుర్భర జీవితాలు గడపాల్సి వస్తోందన్న ఆందోళన వారిలో కలిగిందని, ఈ నేపథ్యంలో ట్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా అనేక మంధి మహిళలు పోరాటం చేయటానికి సమాయుత్తం కావటం హర్షణీయపరిణామమని అన్నారు ప్రధాని. మహిళా సాధికారికతలో అపూర్వఘట్టం ఆవిష్కరణకు మీరు వేదిక కానున్నారు. అద్భుత విజయాన్ని మీరు సొంతం చేసుకోవటం ఖాయమంటూ ముస్లిం మహిళలకు భరోసా ఇచ్చారు ప్రధాని మోడీ.

మరోవైపు కాశ్మీర్ అంశాన్ని ఆయన ప్రస్థావిస్తూ ఎన్నో ఏళ్లుగా కాశ్మీర్‌లోయలో ప్రజలు శాంతికోసం ఎదురుచూపులు చూస్తున్నారని, సున్నితమైన ఈ సమస్యను దశాబ్దాలుగా దూషణలు, బుల్లెట్లతో ప్రక్కదారులు పట్టించడం వల్లనే పరిష్కారానికి నోచుకోకుండా పోయిందని వ్యాఖ్యానించారు. ఈ ప్రాంత ప్రజలను అక్కున చేర్చుకుని ఆత్మీయ స్పర్శ ద్వారా ఇక్కడి ఉద్రేకాలను తొలగించుకోవచ్చని, బుద్ధభగవానుడు నడయాడిన ఈ నేలపై ఆయన సూచించిన శాంతియుత మార్గం అనుసరణీయమన్నారు. అయితే దేశ భద్రత విషయంలో ఏదేశంతోనూ రాజీపడే ప్రశ్నలేనే లేదని తేల్చి చెప్పారు ప్రధాని. దేశ భద్రతకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఈ దేశంలోని త్రిపదాతి దళాలు నిత్యం అప్రమత్తతో వ్యవహరిస్తున్నాయని అన్నారు. మన సైనిక బలగాల సత్తా ఏపాటిదో సర్జికల్ దాడుల సమయంలో యావత్ ప్రపంచానికి తెలిసి వచ్చిందని వ్యాఖ్యానించారు మోడీ.

సంక్షేమ బాటలో ముమ్ముందుకు



మంగళవారం గోల్కొండలో నిర్వహించిన స్వాతంత్య్రవ వేడుకల్లో గౌరవ వందనం స్వీకరిస్తున్న సిఎం కెసిఆర్

≫ ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. '2016-17 ఆర్థిక సంవత్సరంలో 21.7శాతం ఆదాయ వృద్ధి రేటుతో తెలంగాణ దేశంలోనే అగ్రభాగాన నిలిచింది. ఇది మనందరికీ గర్వకారణం రాష్ట్ర ప్రగతికి శుభ సూచకం, తెలంగాణ ప్రభుత్వం అవలంభిస్తున్న పారదర్శక విధానాల వల్ల పటిష్టమైన ఆర్థిక క్రమశిక్షణ వల్లనే ఈ ఫలితం వచ్చింది. ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల రూపకల్పనలో నూతన ఒరవడిని దిద్దింది. మనం ప్రవేశ పెట్టిన పథకాలు దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నాయి. ఇవి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. ప్రజల మద్దతుతో,ప్రభుత్వ యంత్రాంతమంతా నిబద్ధతతో, సమన్వయ ంతో చేసిన నిరంతర కృషి వల్లనే ఈ అభివృద్ధి సాధ్యమవుతున్నది' తెలిపారు. ఇదే సమయంలో పవిత్ర స్వాతంత్ర్య దినోత్సవ వేళ తెలంగాణ నిరుద్యోగ యువతకు సిఎం కెసిఆర్ శుభవార్తను ప్రకటించారు. ఇప్పటి వరకు చేపట్టిన 27.660 నియామకాలతో పాటు మరో84,876 ఉద్యోగాల నియామక ప్రక్రియను సత్వరమే చేపట్టబోతున్నామని తెలియజేశారు. దీంతో తెలంగాణలో ఆశించిన దానికంటే మిన్నగా 1,12,536 ఉద్యోగాలను ప్రభుత్వం భర్తీ చేస్తున్నది. వచ్చే సంవత్సరం ఏర్పడే ఖాళీలను భర్తీ చేయడానికి కూడా ఈ సంవత్సరమే నియామక ప్రక్రియను ప్రారంభిస్తామని తెలిపారు.

'రైతు కష్టాలను తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం వచ్చే సంవత్సరం నుంచి ఆదర్శవంతమైన పథకాన్ని ప్రవేశపెడుతున్నది, పంట వేసే సమయంలో పెట్టుబడి కోసం రైతు అక్కడా ఇక్కడా అప్పు కోసం చేయి చాచే పరిస్థితి ఇక ఉండొద్దని నిశ్చియించి, సంవత్సరంలో రెండు పంటల కోసం ఎకరానికి 8వేల చొప్పున రాష్ట్రంలోని ప్రతీ రైతుకు ప్రభుత్వమే పెట్టుబడిని సమకూరుస్తుంది. రైతులను సంఘటిత పరిచి వారి ప్రయోజనాలు వారే రక్షించుకునే విధంగా రైతు సంఘాలను, సమాఖ్యలను ప్రభుత్వమే పూనిక వహించి ఏర్పాటు చేస్తున్నది. సమగ్ర భూ సర్వేలో తెలంగాణ రాష్ట్రం కొత్త చరిత్ర సృష్టించబోతున్నది. 81 సంవత్సరాల తర్వాత తెలంగాణ ప్రభుత్వం భూ సర్వేను నిర్వహిస్తున్నది. రాబోయే కొద్ది నెలల సమయంలోనే జరిగే ఈ భూ సర్వే విజయవంతం కావడానికి రాష్ట్రంలోని రైతులే సారధ్యం వహించాలి. ఎక్కడి రైతులు అక్కడే వారి వారి గ్రామాలకు కథానాయకులు కావాలి. ఇది ఎవరి పనిగానో భావించి ప్రేక్షక పాత్ర వహించకుండా, ఇది మన పని అనుకుని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రైతు సంఘాలు సర్వేను విజయవంతం చేయాలని పవిత్ర స్వాతంత్ర్య దినోత్సవం శుభ సందర్భాన పిలుపునిస్తున్నాను. రైతులకు కొత్త పాస్ పుస్తకాల పంపిణీ జరుగుతుంది. భూ సమస్యల పరిష్కారం కోసం రైతాంగం నెలల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి దూరమవుతుంది. అవినీతికి ఆస్కారం లేని పారదర్శక విధానం అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా ఈ సర్వే జరుగుతుంది' అని తెలిపారు.

'వచ్చే బతుకమ్మ పండుగ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా తెల్ల రేషన్ కార్డు కలిగిన 93లక్షల మంది మహిళలకు చీరలను పండుగ కానుకగా అందించే పథకం ప్రవేశ పెడుతున్నది ప్రతీ సంవత్సరం పండుగ సందర్భంగా కుల,మతాలకతీతంగా పేదలందరికీ పండుగ బట్టలు ప్రభుత్వం పంపిణీ చేస్తుంది. ఈ పథకం కోసం చేనేత,పవర్ లూమ్ ద్వారా ఉత్పత్తి అయిన చీరలనే కొనుగోలు చేస్తున్నది. తద్వారా చేనేత, పవర్ లూమ్ కార్మికుల ఉపాధికి పూర్తి హామీ ఏర్పడుతుంది. మరోవైపు వరంగల్‌లో అతిపెద్ద టెక్స్‌టైల్ పార్క్ సిరిసిల్లలో అపరెల్ పార్క్ నిర్మాణాలకు కొద్ది రోజుల్లోనే ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతున్నది' అని తెలిపారు. 'గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యప్రదమైన నవీన క్షౌరశాలలను ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం నాయీ బ్రాహ్మణు లకు ఒక్కక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించే పథకాన్ని ప్రవేశపెడుతున్నది. ఈ పథకం ద్వారా నాయీ బ్రాహ్మణుల సంక్షేమంతో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అవకాశం కలుగుతుంది. రజక సోదరులు బట్టలు పరిశుభ్రం చేసేందుకు ఆధునాతన యంత్రాలను అందించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నది. తద్వారా వారి వృత్తిని ఆధునీకరించి వర్తమాన సమాజంలో వారు నిలదొక్కుకునేల చేయడం కోసం ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయబోతున్నది' అని పేర్కొన్నారు.'విశ్వకర్మలుగా పిలవబడే ఔసుల, కమ్మరి, కంచరి, వడ్రంగి, శిల్పకారులకు, బట్టలు కుట్టి జీవించే మేర కులస్తులకు, కల్లు గీతతో జీవించే గౌడులకు,కుమ్మరి పనివారికి తదితర కులవృత్తుల వారందరికీ అవసరమైన ఆర్థిక సహకారం, పరికరాల పంపిణీ చేయడానికి నిర్ధిష్ట పథకాలను ప్రభుత్వం రూపొందిస్తున్నది' అని తెలిపారు..

'రైతు పండించిన పంటకు డిమాండ్ రావడం కోసం ప్రభుత్వం రాష్ట్రాన్ని పంటల కాలనీలుగా విభజిస్తుంది. దీని వల్ల రైతులంతా ఒకే పంట వేసే నష్టపోయే పరిస్థితి ఉత్పన్నం కాదు, పండిన పంటకు మార్కెటింగ్ సమస్య తలెత్తదు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు దేశంలో ఏ రాష్ట్రం కూడా అమలు చేయని విధంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ఈ ప్రణాళికలో రైతులు నిబద్ధతతో భాగస్వాములు కావాలి' అని కోరారు.'గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మానవ వనరులను గుర్తించడంలో సరికొత్త విధానాన్ని తెలంటాణ ప్రభుత్వం అవలంభిస్తున్నది. గొర్రెల పెంపకంలో గొప్ప ప్రావీణ్యం కలిగిన గొల్ల కురుమలు రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఉన్నారు. వీరందరికీ గొర్రెలు పంపిణీ చేయడం ద్వారా రాష్ట్రంలో పెద్ద ఎత్తున గొర్రెలు పెంచే పథకాన్ని ఐదువేల కోట్ల రూపాయలు వెచ్చించి అమలు చేస్తున్నది. ఈ పథకంలో భాగంగా ప్రతీ గొర్ల కాపరికి 20 గొ ర్రెలు, ఒక్క పొటేలు కలిపి ఒక యూనిట్‌గా పంపిణీ చేస్తున్నది. ప్రభుత్వం గొర్రెల యూనిట్ల కోసం 4లక్షల దరఖాస్తులు వస్తాయని వేసిన అంచనాకు భిన్నంగా 7లక్షల దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తుదారుందరికీ కోటీ 47 లక్షల గొర్రెలను అందించే ప్రక్రియ కొనసాగుతుంది. ఇప్పటికే 12 లక్షల గొర్రెలను 57వేల కుటుంబాలకు అందించింది. ఈ పథకం ద్వారా గొల్ల కురుమల ఆర్థిక శక్తి పెరగడంతో పాటు రాష్ట్రానికి అవసరమైన మాంసాహారం, సేంద్రీయ ఎరువు రాష్ట్రంలోనే లభిస్తుంది.' అని పేర్కొన్నారు.. 'ప్రభుత్వం ప్రవేశపెట్టిన టిఎస్ ఐపాస్ చట్టం ప్రపంచ వ్యాప్తంగా పారిశ్రామికవేత్తల దృష్టిని ఆకర్శించగలిగింది, ఇప్పటి వరకు లక్షా ఒక వేయి ఏడు వందల ఇరవై రెండు కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రానికి తరలి వచ్చాయి. 4,118 నూతన పరిశ్రమలు అనుమతులు పొందాయి. వీటి ద్వారా 2లక్షల 90వేల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తున్నాయి. నవంబర్ 28 నుంచి 30వ తేదీ వరకు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో జరిగే ప్రతిష్టాత్మకమైన ప్రపంచ పారిశ్రామిక వేత్తల సదస్సుకు దేశ ప్రధాని నరేంద్ర మోడీతో పాటు, అమెరికా దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కుమార్తె, అమెరికా ప్రభుత్వ సలహాదారు ఇవాంకా ట్రంప్ హాజరవుతున్నారు. ఈ సదస్సు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పారిశ్రామిక వేత్తలందరూ పరస్పరం చర్చించుకునేందుకు సహకరించుకునేందుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు స్ఫూర్తిని పంచేందుకు వేదిక కాబోతున్నది. ఈ సదస్సును విజయవంతం చేసే తెలంగాణ ఘనకీర్తని దశదిశలా చాటేందుకు ప్రభుత్వం ఘనమైన ఏర్పాట్లు చేస్తున్నది' అని తెలిపారు. ఆయన ప్రసంగంలోని పలు అంశాలు ఇలా ఉన్నాయి. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, నేత, గీత కార్మికులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు, బీడీ కార్మికులతో పాటు ఇటీవలనే ఒంటరి మహిళలకు కూడా జీవన భృతిని కల్పించింది. కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాల కింద ఇచ్చే మొత్తాన్ని రూ.75వేలకు ప్రభుత్వం పెంచింది. ఆడపిల్ల పెండ్లి భారాన్ని ప్రభుత్వం పంచుకోవడంతో నిరుపేద ఆడపిల్లల తల్లిదండ్రులు ఎంతో ఊరట పొందుతున్నారు.

విద్యుత్ రంగంలో తెలంగాణ ప్రభుత్వం విప్లవాత్మకమైన అభివృద్ధిని సాధించింది. వ్యవసాయ రంగానికి 9 గంటల పాటు పగటిపూట నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నది. ఇటీవల పాత మెదక్,కరీంనగర్, నల్గొండ జిల్లాల్లో ప్రయోగాత్మకంగా వ్యవసాయానికి 24 గంటల పాటు విద్యుత్‌ను నిరంతరాయంగా అందిస్తున్నది. వచ్చే యాసంగి నుంచి రాష్ట్రంలోని రైతులందరికీ 24 గంటల ఉచిత విద్యుత్ అందివ్వడానికి తీవ్రంగా కృషి జరుగుతున్నది.

ప్రభుత్వం చేపట్టిన కెజి టు పిజి ఉచిత విద్యావిధానంలో భాగంగా పెద్ద ఎత్తున గురుకుల పాఠశాలలను నెలకొల్పుతున్నది. 58 ఏండ్ల చరిత్రలో గత ప్రభుత్వాలు అరకొర వసతులతో 259 రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తే, కేవలం మూడేళ్ల వ్యవధిలోనే ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీల కోసం కార్పొరేట్ విద్యా సంస్థల కన్నా మెరుగైన వసతులతో 522 గురుకుల పాఠశాలలను ప్రభుత్వం నూతనంగా ప్రారంభించింది. ఒక్కో విద్యార్థి మీద ప్రతి సంవత్సరం లక్షా 25వేల రూపాయలు వెచ్చిస్తున్నది.

'అభివృద్ధి,సంక్షేమం అనే రెండు చక్రాల మీద పరిపాలన సాగుతున్నది. కేవలం ఆర్థిక లక్ష్యాలను సాధించడమే లక్ష్యంగా భావించే యాంత్రిక ధోరణిని ప్రభుత్వం విడనాడింది. సమానత్వం,సమాజిక న్యాయం అనే ఉదాత్త లక్ష్యాలను సాధించే దిశగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు కనీస జీవన భద్రతను కల్పించేందుకు సంక్షేమ రంగానికి బడ్జెట్‌లో సింహ భాగాన్ని వెచ్చిస్తున్నది.' అని తెలిపారు.

కెసిఆర్ కిట్ పథకం ప్రవేశపెట్టిన రెండున్నర నెలల్లోనే 42వేల మంది ఈ కిట్ ప్రయోజనాలను అందుకున్నారు. కెసిఆర్ కిట్ పథకం వల్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను గణనీయంగా పెంచడంలో ప్రభుత్వం సఫలీకృతం అయింది.

పోలీస్ వ్యవస్థను పటిష్టపరచడంతో శాంతిభద్రతలు ఎంతో మెరుగుపడ్డాయి, నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టింది, పేకాట,గుడుంబా మహమ్మారులను దాదాపు తరిమికొట్టగలిగాం, మాదక ద్రవ్యాల లాంటి సామాజిక రుగ్మతలను ఆదిలోనే అంతం చేసేందుకు ప్రభుత్వం రాజీలేని వైఖరిని అవలంభిస్తున్నది.

తెలంగాణకు జీవన రేఖలుగా ఉన్న గొలుసు కట్టు చెరువులను పునరుద్దరించేందుకు మిషన్ కాకతీయ పథకాన్ని అమలు చేసు ్తన్నది. మొత్తం 46,500 చెరువుల్లో ఇప్పటికే 20వేల చెరువులను పునరుద్దరించింది. చెరువుల్లో నీటి నిలువ సామర్థ్యం పెరగడం, విద్యుత్ సరఫరా మెరుగు కావడంతో ఈ సంవత్సరం చరిత్రలో ఎన్నడూ లేనంతగా పంటలు పండినయి. దాదాపు 96 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించి తెలంగాణ రైతాంగం నూతన చరిత్రను లిఖించింది.

తెలంగాణలో కోటీకి పైగా ఎకరాలకు నీరందించడం లక్ష్యంగా సంవత్సరానికి రూ.25వేల కోట్ల నిధులు కేటాయిస్తూ నీటిపారుదల రంగానికి అగ్ర ప్రాధాన్యం ఇస్తున్నది. కాళేశ్వరం, పాలమూరు. సీతారామ ఎత్తిపోతల పథకాల నిర్మాణం శరవేగంగా జరుగుతున్నది. కల్తీలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించేందుకు చట్టాలలో మార్పులు తెచ్చింది. మార్కెట్లో రైతుల పంట నిల్వ చేసుకునేందుకు పెద్ద ఎత్తున గోదాముల నిర్మించింది. గతంలో కేవలం 4లక్షల టన్నుల సామర్థ్యం కలిగిన గోదాములుంటే, నేడు తెలంగాణలో 22.5లక్షల టన్నుల నిల్వ సామర్థ్యం కలిగిన గోదాములున్నాయి. ఇది ప్రభుత్వ పనితీరుకు ఒక మెచ్చు తునక.

ఆదిలాబాద్ జిల్లాలో ఐదో విడత స్ఫూర్తియాత్ర

ఎన్ని నిర్భందాలు ఎదురైనా స్ఫూర్తియాత్రను కొనసాగిస్తాం

ఢిల్లీలో తెలంగాణ పాలనపై సభ: టి.జాక్ చైర్మన్ కోదండరామ్

హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త: ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు విధించినా అమరుల ఆశయ సాధన కోసం స్ఫూర్తి యాత్రను కొనసాగిస్తామని తెలంగాణ పొలిటికల్ జేఏసీ చైర్మన్ ప్రొ. కోదండరామ్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో ఐదో విడత స్ఫూర్తి యాత్రను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 22న ఢిల్లీలో తెలంగాణలో మూడేళ్ల పాలనపై సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా టీ జాక్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జరిగిన టీ జాక్ స్టీరింగ్ కమిటీ సమావేశంలో ఇటీవల కామారెడ్డి జిల్లాలో ప్రభుత ్వం స్ఫూర్తియాత్రను అడ్డుకోవడం, అనంతరం చోటు చేసుకున్న పరిణామాలు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకు వెళితే ప్రభుత్వం అరెస్టులకు పాల్పడుతున్నదని విమర్శించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగుతున్నట్లయితే ప్రభుత్వం ఎందుకు భయపడుతున్నదనీ, కనీసం సభలు నిర్వహించుకునే హక్కు కూడా



మంగళవారం టీ.జాక్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న చైర్మన్ కోదండరామ్

లేదా అని ప్రశ్నించారు. నిజామాబాద్ యాత్రను పోలీసుల రూపంలో ప్రభుత్వం అడ్డుకున్న విధానం గురించి సమావేశంలో చర్చించామనీ, యాత్రను జరపాలన్న అభిప్రాయాన్ని అందరూ వ్యక్తం చేసినట్లు చెప్పారు. ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నందునే టీ జాక్ స్ఫూర్తి యాత్రను ప్రభుత్వం అడ్డుకోవడం సరికాదని ప్రతిపక్షాలు తమకు అండగా నిలబడి మద్దతు ఇచ్చినట్లు పేర్కొన్నారు. సమస్యలు తెలుసుకునేందుకు ప్రజల వద్దకు వెళితే అరెస్టులు చేస్తున్నారు...ఇది మా ఒక్కరికే కాదు భవిష్యత్తులో అన్ని ప్రతిపక్షాలకు ఎదురవుతుందని పేర్కొన్నారు. ధర్నా చౌక్ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద తెలంగాణలో మూడేళ్ల పాలనపై సభ నిర్వహించాలని భావిస్తున్నట్లు చెప్పారు. అది సాధ్యం కాని పక్షంలో మీడియా సమావేశం నిర్వహించనున్నట్లు వివరించారు. మూడు రోజుల పాటు ఢిల్లీలో తమ కార్యక్రమాలు ఉంటాయనీ, దసరా తరువాత నిరుద్యోగ సమస్యపై హైదరాబాద్‌లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జేఏసీని నిర్మాణాత్మకంగా బలోపేతం చేయాలని నిర్ణయించామనీ, నిజామాబాద్‌లో హాల్ మీటింగ్‌ను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.

విద్యుత్ సవాళ్లను అధిగమించాం

36,000 కోట్లతో అదనంగా

5,880 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి పెంచాం

మే 2018 నుంచి వ్యవసాయానికి 24 గంటలు

సరఫరా: ట్రాన్స్‌కో,జెన్‌కో సిఎండి ప్రభాకర్‌రావు



మంగళవారం విద్యుత్ సౌధలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభాకర్‌రావు

హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం విద్యుత్‌రంగంలో ఎదురైన సవాళ్లను అధిగమించి పురోగాభివృద్ధి సాధిస్తోందని తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి దేవులపల్లి ప్రభాకర్‌రావు అన్నారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా విద్యుత్‌సౌధలో జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో గత మూడేళ్లలో 36000కోట్లు వెచ్చించి అధనంగా 5880 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 600మెగావాట్ల కెటిపిఎస్, 240మెగావాట్ల జూరాల ప్రాజెక్టు ట్రాన్స్‌కో అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు. మరో 30మెగావాట్లతో మూడు యూనిట్లు ఈ ఏడాది చివరి వరకుఅందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. తెలంగాణ వచ్చేనాటికి 6574మెగావాట్ల స్థాపిత సామర్థ్యం ఉంటే నేడదిని 13095మెగావాట్లకు చేరిందని మరో 15149 మెగావాట్ల ప్రాజెక్టుల వివిధ దశల్లో ఉన్నాయని చెప్పారు. ఎత్తిపోతల పథకాలు, పరిశ్రమల అభివృద్ధి అవసరాలకు 8500 మెగావాట్లు అవసరమవుతాయని గుర్తించిందని తెలిపారు. ట్రాన్స్‌మిషన్ వ్యవస్థను మెరుగుపరచడానికి 54 సబ్‌స్టేషన్లను, 2832 కిలోమీటర్ల విద్యుత్ సర్క్యూట్ లైన్లను ఏర్పాటు చేశామని వివరించారు. సూర్యాపేట్ నుంచి శంకర్‌పల్లి వరకు 400 కెవి అత్యంత సామర్థ్యం కలిగిన 462 కిలోమీటర్ల ట్రాన్స్‌మిషన్ లైన్లను ఏర్పాటుచేశామని తెలిపారు. వచ్చే ఏడాది మే నుంచి 24 గంటలపాటు వ్యవసాయానికి మెరుగైన విద్యుత్ సరఫరా చేయనున్నామని తెలిపారు. గత జూలై 31 నాటికి అత్యధిక డిమాండ్ 9326 మెగావాట్‌లకు చేరిందని సరఫరా 194.65 మిలియన్ యూనిట్లకు చేరిందన్నారు. 11 వేల వరకు డిమాండ్ పెరుగుతుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే నార్త్‌గ్రిడ్ కనెక్టివిటీ చేసి గత మే నుంచి చత్తీస్‌ఘడ్ నుంచి విద్యుత్ కొనుగోళ్లు చేస్తున్నామని, సింగరేని1,2లద్వారా వ్యవసాయని సరైన విద్యుత్ ఇవ్వగలుగుతున్నామని తెలిపారు. పవర్ ఎక్సేంజ్‌ద్వారా అత్యధికంగా జూలై 29న 58మిలియన్ యూనిట్లను సరాసరి వ్యయం రూ.3.49 పైసలకు నార్త్ రీజియన్‌ద్వారా కొనుగోలు చేశామని ప్రభాకట్‌రావు వివరించారు.

రవాణాలో దక్షిణ మధ్య రైల్వేది కీలకస్థానం

జీఎం వినోద్‌కుమార్ యాదవ్

హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త: రవాణా రంగంలో దక్షిణ మధ్య రైల్వేది కీలక స్థానమని జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్ తెలి పారు. భారతీయ రైల్వే రంగంలోనే దక్షిణ మధ్య రైల్వే కీలకమైన రవాణా సర్వీసు ప్రొవైడవర్‌గా మారిందన్నారు. ఇది భారతీయ రైల్వే రంగానికే గర్వకారణమన్నారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడులకను మంగళవారం రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్ గ్రౌండ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్ రైల్వే పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సంద ర్భంగా నిర్వహించిన పేరేడ్ చూపరులను ఆకట్టు కుంది. అనంతరం జీఎం వినోద్‌కుమార్ మాట్లా డుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 4,320 కోట్ల ఆర్జించిందని తెలిపారు. ఏప్రిల్ నుంచి జూలై మధ్య కాలంలోనే రైల్వే ఈ రికార్డును నెలకొల్పిందని తెలి పారు. ఈ నాలుగు నెలల కాలంలో 32.73 మిలి యన్ టన్నులు లగేజీ రవాణా చేసిన దక్షిణ మధ్య రైల్వే 130.67లక్షల మందిని గమ్య స్థానాలకు చేర్చిందని తెలిపారు. ఈ ఏడాది దీన్ని మరింత విస్తరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇందులో భా గంగానే 315.46 కిలోమీటర్ల కొత్త రైల్వే పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలి పారు. రైల్వేలైన్లను విద్యుదీకరించడానికి దక్షిణ మధ్య సరికొత్త రికార్డును సృష్టించిందని తెలిపారు. ఇందులో భాగంగానే 443 కిలోమీటర్ల మేర విద్యుత్



మంగళవారం రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్ గ్రౌండ్‌లో పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్నవినోద్‌కుమార్ యాదవ్

లైన్లను ఏర్పాటు చేశామన్నారు దీన్ని మరింత పెంచేందుకు కూడా చర్య లు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రయాణీకుల రద్దీ మేరకు అదనపు కోచ్‌ల ఏర్పాటు, ప్రత్యేక రైళ్లను కూడా ఎప్పటికప్పుడూ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీంతో పాటు రైల్వే భద్రతపై కూడా ప్రధానంగా దృష్టి సారించామన్నారు. వంద శాతం భద్రతకు సంబంధించి పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రయా ణీకులకు ఆధునిక సౌకర్యాలతో పాటు రైళ్లు, రైళ్లే స్టేషన్లలో పరిశు భ్రతకు పెద్దపీట వేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ లక్ష్మాన్ని సాధించేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుతున్నా మన్నారు. పర్యావరణ పరిరక్షతో పాటు విద్యుత్‌ను ఆదా చేసేందుకు కూడా దక్షిణ మధ్య రైల్వే కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వేలో చేప ట్టిన పలు సంక్షేమ కార్యక్రమాలను కూడా జీఎం ఈ సందర్భంగా ప్రస్తావించారు. దక్షిణ మధ్య రైల్వే కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖతో సంబంధాలు నేరపుకుంటూ ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు కల్పించేందుకు చర్య లు తీసుకుంటున్నట్లు చెప్పారు. రైల్వేలో పనిచేసే వారితో పాటు రిటైర్డ్ అయిన వారి పిల్లలకు ప్రత్యేకంగా ఇటీవల ఒక ఉద్యోగ మేళాను కూడా నిర్వహించామన్నారు. దక్షిణ మధ్య రైల్వే క్రీడల రంగంలో కూడా తగిన గుర్తింపు ను కలిగి ఉందన్నారు. కార్యక్రమంలో రైల్వే అధికారులు, ఉద్యోగులు, ఇతర సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్‌లో పడిపోయిన నీటి మట్టం

- దిక్కులు చూస్తున్న రైతులు - ఆగస్టు నెల పైనే ఆశలు



నల్లగొండ, ఆగస్టు 15, ప్రభాతవార్త ప్రతినిధి: ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రైతులు నాగార్జునసాగర్ నీటి కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో దిక్కులు చూస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సాగర్ ప్రాజెక్ట్ కింద దాదాపు మూడు లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. గత పదేళ్లలో సాగర్ జలాశయం నుంచి నీటివిడుదల తీరును పరిశీలిస్తే సకాలంలో విడుదలైన సందర్భాలు లేవు. ప్రతి ఏడు జూలై, ఆగస్టు నెలల్లో సాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేసేవారు. 3 సంవత్సరాలుగా ఈ పరిస్థితి మారిపోయింది. ఎగువ కృష్ణా ప్రాజెక్టులు నిండిన తర్వాతే దిగువకు విడుదల చేస్తున్నారు. కర్నాటకలోని ఆల్‌మట్టి, నారాయణపూర్ జలాశయాలు పూర్తిగా నిండిన తర్వాత దిగువన జూరాల, శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాలకు నీటిని విడుదల చేస్తున్నారు. గడిచిన రెండేళ్ళలో ఆగస్టు, అక్టోబర్‌లో నీటిని విడుదల చేసారు. 2015లో అక్టోబర్ 18న, 2016లో ఆగస్టు 26న నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం సాగర్‌లో 500అడుగుల నీరు ఉంది. గత కొన్నేళ్ళుగా వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సాగర్‌నీటిపై ఆశలువదులుకున్న కొందరు రైతులు బోర్లు, బావులు తవ్వుకుంటున్నారు. చిన్న రైతులకు ఇది సాధ్యపడటంలేదు. సాగర్ నీటికోసం వేచిచూడక తప్పడంలేదు.

సాగర్ ఎడమ కాల్వకు నీటి కేటాయింపులు ఇలా

ఎడమ కాల్వకు కేటాయింపు - 132 టిఎంసీలు
తెలంగాణకు - 99.75 టిఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌కు - 32.25 టిఎంసీలు
ఉమ్మడి నల్లగొండ జిల్లా నీటి కేటాయింపు - 45 టిఎంసీలు

జాతీయ భావం పెంపొందించడమే లక్ష్యం

చైనా రాజధాని బీజింగ్‌లో జరిగిన స్వాంతంత్ర్య వేడుకల్లో అఖిల భారత వైశ్యసమాఖ్య జాతీయ అధ్యక్షుడు డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ

హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త: ప్రతి ఒక్కరిలో జాతీయ భావం పెంపొందించడమే తమ లక్ష్యమని అంతర్జాతీయ అఖిల భారత ఆర్య వైశ్య మహాసమ్మేళనం అధ్యక్షుడు, మాజీ ఎంపి డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ పేర్కొన్నారు. చైనా రాజధాని బీజింగ్‌లో మంగళవారం అంతర్జాతీయ చీనా సమ్మేళనంలో భాగంగా ఆయన భారత స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో పాల్గొని పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ తన సుదీర్ఘ ఉపాన్యాసంలో దేశభక్తిని ప్రభోదించారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్యవైశ్య మహాసమ్మేళనం తరుపున పర్యటనలు చేస్తున్నట్లు ఆయన వివరించారు. కేవలం పర్యటను చేయడం తమ ఉద్దేశం కాదని, సమాజంలో చైతన్యం తీసుకురావడానికి విశేషంగా కృషిచేస్తున్నామన్నారు. తొలిసారిగా చైనాలో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించడం ఎంతో గర్వకారణమన్నారు. అంతర్జాతీయ చీనా సమ్మేళనంలో శ్రీకృష్ణ జన్మాష్టమి, స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. జాతీయ సమైఖ్యత, దౌత్యపరమైన అంశాలలో గిరీష్ సంఘీ కీలకంగా చర్చించారు. ఆర్య వైశ్య సమాజానికి కొత్త దశ ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. ఆర్య వైశ్య సమ్మేళనం వివిధ కార్యాక్రమాలతో దూసుకుపోతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన దేశ భక్తి సందేశాన్ని వినిపించారు. ఆర్య వైశ్య సమ్మేళనం చరిత్ర గత నాలుగు వేల సంవత్సరాల నుంచి ఉందన్నారు. పాలకులు ఎవరున్నా కూడా దేశ సంక్షేమంకోసం తమ శక్తి వంచన లేకుండా కృషిచేశారన్నారు. శ్రీరాముని కాలం నుంచి మహా రాణాప్రతాప్ కాలాన్ని గిరీష్ సంఘీ ఉదహరించారు. భారత్ దేశభక్తి సమాజంగా పిలువబడుతుందన్నారు. దేశ భక్తిని కనబరిచే వారికే సమావజంలో పలుకుబడి ఉంటుందన్నారు. వాస్తవానికి దక్షిణాఫ్రికాలోని జోహన్స్ బర్గ్‌లో నిర్వహించాల్సిన ఈ వేడుకలను వైశ్య సమ్మేళనం సమష్టి నిర్ణయంతో చైనాలో ఏర్పాటు చేసినట్లు గిరీష్ సంఘీ పేర్కొన్నారు. గతంలో కూడా పలు దేశాలలో వైశ్య సమ్మేళనం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు జరిపినట్లు ఆయన వెల్లడించారు. ఇందులో భాగంగా బ్యాంకాక్, దుబాయ్, మారిషస్, నేపాల్, శ్రీలంక, హాంకాంగ్, మలేసియావంటి దేశాలలో తాము ఈ వేడుకలు చేసినట్లు గిరీష్ సంఘీ వివరించారు. కాలానుగుణంగా దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న వైశ్యులను ఏకం చేస్తున్నట్లు ఆయన పేరొన్నారు. ఆర్య వైశ్యులు కళాత్మక జీవిస్తారని గిరీష్ సంఘీ కొనియాడారు. సమాజంలో ముడి సరుకులు ఇస్తే వాటితో వివిధ రూపాలను తయారుచేసే కళాకారులు తమలో ఎంతోమంది ఉన్నారన్నారు. నూలు, దారం వంటి విడి పదర్థాలు వైశ్యులకు ఇస్తే.. వాటితో వస్త్రాలను ఎంతో అందంగా సిద్ధం చేస్తారని వివరించారు. నాణ్యత ప్రమాణాలతో వైశ్యులు తమ ప్రతిభను కనబరుస్తారన్నారు. వైశ్యులు ఈ కళలో ఎంతో పరిణితితో వ్యవహరిస్తారని గిరీష్ సంఘీ పేర్కొన్నారు. నాలుగు వర్గాలుగా ఉన్న సమాజంలో వైశ్యులకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. సమాజంలోని బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, క్షూద్ర వర్ణాలుగా ఉన్న విషయాన్ని గిరీష్ సంఘీ గుర్తు చేశారు. దేశంలో ఆర్యవైశ్యులు ఎంతో బలంగా ఉన్నారని, మహారాష్ట్రలోని మరాఠా ర్యాలీ, గుజరాత్‌లోని పటేల్ ర్యాలీలను ఆయన ఉదహరించారు. తమ పర్యటన స్ఫూర్తిగా ఆర్య వైశ్య సమ్మేళనం ఐక్యతకు సహకరిస్తుందన్నారు. ప్రధాని మోడీ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రపంచ వ్యాప్తంగా పేరు వస్తుందని గిరీష్ సంఘీ పేర్కొన్నారు. మోడీ పాలనను పలువురి మన్ననలను పొందుతుందన్నారు. ఆర్యవైశ్య మహా సమ్మేళనంకోసం ప్రచారం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఆర్య వైశ్య మహా సమ్మేనం కో-ఆర్డినేటర్ బద్రి విశాల్ బన్సల్ చేస్తున్న గ్లోబల్ కాంపెయినింగ్‌ను గిరీష్ సంఘీ ప్రశంసించారు. దీంతో ఆర్యవైశ్య మహా సమ్మేళనం విశ్వవ్యాప్తమవుతుందన్నారు.

ఐక్యతకు కృషిచేయాలి

వైశ్యులు మరింత ఐక్యంగా ఉండాలని డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ ఆకాంక్షించారు. ఇందులో భాగంగా ఆర్య వైశ్య సమ్మేళన్‌కు తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు. మహిళలు కూడా ఆర్య వైశ్య సమాజాబివృద్ధిలో చురుకుగా పాల్గొనాలన్నారు. ఇక వివిధ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో తమ భాగస్వామ్యం కనబరచాలన్నారు. తమ పరిచయాలతో ఆర్య వైశ్య సమ్మేళనం బలోపేతానికి కృషిచేయాలన్నారు. విదేశీ గడ్డపై స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోవడం గర్వంగా ఉందన్నారు. ఈ నెల 12 నుంచి 18 వరకు ఆర్య వైశ్య సమ్మేళనం వివిధ కార్యక్రమాలను చైనాలోని బీజింగ్, షాంఘై వంటి పట్టణాల్లో ఏర్పాటు చేసిందన్నారు.

ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందు లక్ష్మీమాతా, భారత్ మాతా చిత్ర పటాలకు గిరీష్ సంఘీ, కో-ఆర్డినేటర్ బద్రీ విశాల్ బన్సల్ తదితరులు పూలమాలలు వేశారు. దేశ భక్తి గీతాలను ఆలపించి ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రవాస భారతీయులు, అల్కా సంఘీ, ఢిల్లీ నుంచి పవన్ సింఘాల్, ఉత్తర్‌ప్రదేశ్ నుంచి నట్వర్ గోయల్, ఒరిస్సా నుంచి డాక్టర్ అక్షయ్ కండేల్వార్, జార్ఖండ్ నుంచి బలిరాము సాహూ, రాజస్థాన్ నుంచి ముకేష్ విజయ్, తెలంగాణ నుంచి అనిల్ తయార్, బీహార్ నుంచి అజయ్ భగత్, మహిళా విభాగం నుంచి శారదా గుప్తా పాల్గన్నారు. ఈ సందర్భంగా బీజింగ్ గిరీష్‌సంఘీ, విశాల్ బద్రీ బన్సల్ తదితరులకు పెద్దఎత్తున స్వాగతం లభించింది.

హెచ్‌ఎండిఏ ఉద్యోగులందరూ సమన్వయంతో పనిచేయాలి

- అగ్రగ్రామిగా నిలబెట్టేందుకు ఉద్యోగులు కృషిచేయాలి - డిపిఎంఎస్ విధానంతో పారదర్శకత

- ఆర్థిక పరిపుష్టి సాధించేందుకు పరుగులు తీస్తోంది: హెచ్‌ఎండిఏ కమిషనర్ చిరంజీవులు

హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశయాలకు అనుగుణంగా హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థను అగ్రగ్రామిగా నిలబెట్టేందుకు ఉద్యోగులందరూ సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ టి.చిరంజీవులు పిలుపునిచ్చారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తార్నాకలోని హెచ్‌ఎండిఏ కేంద్ర కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ఆయన ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దడంలో హెచ్‌ఎండిఏ పాత్ర ఎంతో కీలకమని, ఇప్పటివరకు ఔటర్‌రింగ్ రోడ్డులాంటి ఎన్నో పతకాలను చేపట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పథకాలు హెచ్‌ఎండిఏద్వారా అమలుచేయాల్సి ఉందన్నారు. ప్రజా సేవలందించడంలో పారదర్శకతను సాధించేందుకు దేశంలో మొదటిసారిగా హెచ్‌ఎండిఏ డిపిఎంఎస్ పథకాన్ని అమలుచేసి అందరి మన్ననలను పొందిందని తెలిపారు. డిపిఎంఎస్ విధానంలో పలు సేవలను అందించి అవినీతి రహిత పారదర్శకతను సాధించడంలో మంచి ఫలితాలను సాధించామన్నారు. డిపిఎంఎస్ విధానాన్ని జిహెచ్‌ఎంసితోపాటు మిగతా మున్సిపాలిటీలలో కూడా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎప్పటికప్పుడు



మంగళవారం హెచ్‌ఎండిఏ కేంద్ర కార్యాలయంలో ఉద్యోగులనుద్దేశించి మాట్లాడుతున్న చిరంజీవులు

వస్తున్న ఆధునిక సాంకేతిక మార్పులకు అనుగుణంగా ఉద్యోగులందరూ తమను తాము నవీకరించుకుని సాంకేతికంగా మరింత ప్రావీణ్యత సాధించాలని కోరారు. పౌర సేవలందించండంలో గతంలో సగటున ఓ ఫైల్ క్లియరెన్స్‌కు 120 రోజులు పట్టిందని, ప్రస్తుతం ఆ సమయాన్ని తగ్గించంలో సఫలీకృతమయ్యాయని అన్నారు. ప్రస్తుతం ప్రజా సేవలకు సంబంధించిన ఓ ఫైల్ క్లియర్ చేయడానికి సగటున 12 రోజుల సమయం పడుతుందని తెలిపారు. గడిచిన మూడు సంవత్సరాల క్రితం హెచ్‌ఎండిఏలో సిబ్బంది జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితిని అధిగమించి ఆర్థిక పరిపుష్టి సాధించేందుకు పరుగులు తీస్తుందన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితిని అధిగమనించి ఆర్థిక పరిపుష్టి సాధించేందుకు పరుగులు తీస్తుందన్నారు. ఉద్యోగుల సహకారంతోటే దాన్ని సాధించగలుగుతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా హెచ్‌ఎండిఏలో డిపిఎంఎస్‌ను అమలు చేసేందుకు ఇన్నోవేటిక్ కేటగిరిలో పురస్కారానికి ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే ఈ పురస్కారం పొందడంలో హెచ్‌ఎండిఏ ఉద్యోగులు కృషి కూడా ఎంతో కీలకం అన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వమే మన భారతదేశం ఎంతో సమున్న నాగరికత కలిగిన దేశమన్నారు. ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్న దేశాలతో పోటీ పడుతున్నామని, ప్రపంచ దేశాల చూపులన్ని భారత్‌వైపే చూస్తున్నాయన్నారు. అయితే స్వాతంత్ర్య అభించినా మన పెద్దలు కలలు కన్న భారత్‌ను మనం ఇంకా సాధించుకోలేకపోయామన్నారు. సామాజిక, ఆర్థిక అసమానతలు తొలిగి అందరికి సమాన అవకాశాలు సాధించనప్పుడే మన గాంధీజీ కలలు నెరవేరినట్లు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అరుణకుమారి, మెంబర్ ఎస్టేట్ రాజేశం, సిఈఓ శరత్‌కుమార్‌తో పాటు పలువురు అధికారులు ఈ సందర్భంగా కమిషనర్‌ను శాలువతో సత్కరించారు.

నేరాలకు పాల్పడుతున్న నైజీరియన్లను స్వదేశానికి పంపేందుకు ఏర్పాట్లు

హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధుల్లో 30 మంది గుర్తింపు

హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త: విద్య, వ్యాపారం, పర్యాటక వీసాలపై వచ్చి అక్రమంగా వుంటూ నేరాలకు పాల్పడుతున్న నైజీరియన్లపై వేటువేయాలని పోలీసుశాఖ ఎట్టకేలకు నిర్ణయించింది. హైదరాబాద్‌తో పాటు శివార్లలోని సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధుల్లోవున్న మూడు వేల మందికి పైగా నైజీరియన్లలో చాలామంది అక్రమంగా ఉంటున్నట్లు తేలడం తెలిసిందే. ఇందులో కొందరు అనేక రకాల నేరాలకు పాల్పడుతూ ఆయా ప్రాంతాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తుండడం విదితమే. రాష్ట్రంలో ఇటీవల వెలుగుచూసిన మాదకద్రవ్యాల మాఫియా వెనుక పలువురు నైజీరియన్ల హస్తం వెలుగు చూడడం సంచలనం రేపింది. వీరంతా ముంబాయి, గోవా, ఢిల్లీ, బెంగుళూరుల నుంచి అనేక రకాల మాదకద్రవ్యాలను హైదరాబాద్‌కు స్మగ్లింగ్ చేస్తూ ఇక్కడి యువతకు వాటిని అలవాటు చేస్తూ వారి జీవితాలను నాశనం చేస్తుండడంపై సర్కారు తీవ్ర ఆగ్రహంగా ఉంది. మాదకద్రవ్యాల మాఫియాపై ఉక్కుపాదం మోపాలని సర్కారు అటు అబ్కారీశాఖ ఇటు పోలీసుశాఖను ఆదేశించడంతో ఈ గోల్‌మాల్ వ్యవహారంపై విచారిస్తున్న రెండు విభాగాల అధికారులకు పెద్ద సంఖ్యలో నైజీరియన్లు పట్టుబడుతున్నారు. ఇదే సమయంలో వీరికి సహకరిస్తున్న స్థానిక నేరగాళ్లుసైతం అరెస్టవుతున్నారు. ఇదే సమయంలో ఇదివరకెన్నడూ లేనంతగా పెద్ద మొత్తంలో మాదకద్రవ్యాలను పోలీసు, అబ్కారీశాఖ అధికారులు పట్టుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే జంట నగరాలు, శివారు ప్రాంతాలలో అక్రమంగా వుంటూ నేరాలకు పాల్పడుతున్న నైజీరియన్ల భరతం పట్టాలని పోలీసుశాఖ నిర్ణయించింది. గడచిన రెండు నెలల వ్యవధిలో మాదకద్రవ్యాల కేసులతోపాటు ఇతర నేరాలకు సంబంధించి పది మందికి పైగా నైజీరియన్లు దొరికిపోయారు. ఇదే సమయంలో అనేకమంది అక్రమంగా వుంటూ పట్టుబడ్డారు. ఇందులో కొందరిపై పలు కేసులున్నాయి. పదేపదే నేరాలకు పాల్పడుతున్న పలువురు నైజీరియ న్లపై హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పరిధుల్లో పిడి అమలుచేసి జైలుకుకూడా పంపారు. ఇందులో కొందరు పిడి కాల పరిమితి పూర్తి చేసుకోగా ఇంకొందరు జైల్లోనే ఉన్నారు. కాగా నేరాలకు పాల్పడుతున్న వారు, అక్రమంగా వుంటున్న వారిని దశలవారీగా సొంత దేశానికి పంపాలని పోలీసుశాఖ నిర్ణయించింది. మొదట అక్రమంగా ఉంటున్న వారిని గుర్తించి కోర్టుల్లో హాజరుపరిచి స్వల్ప శిక్షలు వేయించి ఆనక వారిని సొంత దేశానికి పంపాలని పోలీసుశాఖ నిర్ణయించింది. దీని తరువాత నేరాలకు పాల్పడుతూ దొరికిపోయిన వారికి బెయిలు దొరకకుండా చేసి, వారి కేసుల విచారణ వేగంగా జరిగి, శిక్షలు పడేలా చేసి, ఆ తరువాత వారినికూడా సొంత దేశానికి పంపాలని పోలీసుశాఖ భావిస్తోంది. మొత్తంమీద మొదటి దఫాగా 30 మంది నైజీరియన్లను వారి దేశానికి పంపేందుకు పోలీసుశాఖ ఏర్పాట్లు చేయసాగింది.

ఎవరితోనైనా స్నేహం చేయడం సులభమే. కానీ ఎక్కువ కాలం నిలుపుకోగలగడమే కష్టమైన విషయం.

-కార్డినల్ న్యూమాన్


జలదోపిడీని అడ్డుకోవాలి

సాంకేతికపరంగా ఎంతో అభివృద్ధిచెందాం. ప్రపంచమంతా ఒక గ్లోబల్‌విలేజ్‌గా మారిపోయిందని, ఎక్కడ ఏ మూల ఏమి జరిగినా క్షణాల్లో తెలుసుకోగల సాంకేతిక సామర్థ్యం సంపాదించుకున్నామని చెప్పుకుంటున్నాం. కానీ పొరుగురాష్ట్రాల్లో ఏం జరుగుతున్నదో తెలుసుకోలేకపోతున్నాం. దశాబ్దాల తరబడి తెలుగు రాష్ట్రాలకు నీటిపారుదల రంగంలో జరుగుతున్న అన్యాయం అంతాఇంతాకాదు. మన రాష్ట్రాలకు చేరుకుంటున్న నీటివనరులకు ఎగువనున్న మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు అడ్డుకట్టలు వేస్తున్నాయి. ఒప్పందాలకు విరుద్ధంగా ఎవరు ఎక్కడ ఏ రూపంలో అడ్డుకుంటున్నారో స్పష్టంగా తెలుసుకోలేని పరిస్థితి. పాలకుల నిర్లక్ష్యం అనాలో, చేతకానితనం అనాలో లేక వీటివెనుక రాజకీయ పరమార్థం ఏమైనా దాగిఉందని అనుకోవాలో బోధపడటం లేదు. చిన్నా, పెద్ద ఆనకట్టలు రహస్యంగా మూడోకంటికి తెలియకుండా జరిగేవికావు. నెలలు, సంవత్సరాలు తరబడి వందలాది, వేలాది కూలీలు శ్రమించి, నిర్మించే ఈ ప్రాజెక్టులు, ఆనకట్టల గురించి తెలియకపోవడం అంటే నమ్మ శక్యంకాదు. మొన్న కృష్ణానదిపై ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచి కృష్ణాడెల్టా రైతుల కడుపుకొట్టారు. నిన్న తెలంగాణ ప్రాంతప్రజల కలలపంట శ్రీరాంసాగర్ గర్భంలోని ప్రాజెక్టును నిర్మించి తెలంగాణ రైతులకు కోలుకోలేని అన్యాయం చేశారు. మరొకపక్క వంశధార, బహుదా, మహేంద్రతనయా నదులపై ఒడిశా ప్రభుత్వం ఉన్న ప్రాజెక్టుల ఎత్తు పెంచడమో లేక కొత్తవి నిర్మించ తలపెట్టడమో చేస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి. దీంతో ఉత్తరాంధ్రరైతులకు కోలుకోలేని దెబ్బ తగులుతుందని అంటున్నారు.

ఇక ఇప్పుడు కొత్తగా కర్ణాటక, మహారాష్ట్ర పాలకులు కృష్ణా,గోదావరి నదులకు నీరు తెచ్చే వాగులు, వంకలు, చిన్న చిన్న నదులపై ఆనకట్ట లు నిర్మించే కార్యక్రమం ఉధృతంగా జరుగుతున్నట్లు సమాచారం. కర్ణాటక నిరాటంకంగా తమ లక్ష్యం మేరకు చిన్న చిన్న ప్రాజెక్టులు చకచకగా నిర్మించుకుంటూపోతున్నారు. ఎలాంటి ఆర్భాటాలు, ఆడంబరాలకు పోకుండా నిశ్శబ్దంగా పూర్తి చేసుకుంటున్నారు. ఈ ఖరీఫ్‌సీజన్‌లో ఆల్మట్టిడ్యామ్ దాదాపు నిండినా ఎప్పటికప్పుడు నీళ్ల వాడుతుండడంతో కిందికి నీరు వచ్చే అవకాశాలు తగ్గుతున్నాయి. ఈ చిన్న చిన్న ఆనకట్టలవల్ల ఎక్కడనీరు అక్కడ నిలిచిపోవడంతో కృష్ణా నదిలోకి కూడా నీటిప్రవాహం అంతంత మాత్రంగానే ఉంది. మూడు నెలలు అయినా ఎగువప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నా ఇప్పటికీ అటు శ్రీశైలానికి కానీ, ఇటు నాగార్జునసాగర్‌కు కానీ నీరుచేరుకోలేదు. ఆనాడు ఆల్మట్టి ఎత్తుపెంచడంవల్ల రోజు కృష్ణాడెల్టా రైతులు భారీ మూల్యంచెల్లిస్తున్నారు. బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణంతో శ్రీరాంసాగర్‌కు నీటి ప్రవాహం గణనీయంగా తగ్గిపోయింది. దీనికితోడు గోదావరి ఉపనదులపై కూడా ఆనకట్టల నిర్మాణం ఊపందుకున్నట్లు తెలుస్తున్నది.

వాస్తవంగా బాబ్లీ ప్రాజెక్టు నిర్మాణమే గతంలో చేసుకున్న ఒప్పందానికి పూర్తిగా విరుద్ధం. శ్రీరాంసాగర్ జలాశయం వరకు నూట ఇరవైఆరు కిలోమీటర్ల పొడవునా తొంభై టిఎంసిలకుపైగా గోదావరి జలాలు నిల్వలుంటాయి. అందులో డెబ్బైఒక్క కిలోమీటర్ల దూరం తెలంగాణ పరిధిలో ఉండగా యాభైఐదు కిలోమీటర్ల దూరం మహారాష్ట్ర పరిధిలోకి వస్తుంది. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి నదీజలాల పంపకంపై ఎన్నో ట్రిబ్యునళ్లు, కమిటీలు నియమించారు. మరెంతో అధ్యయనం జరిగింది. వాటి సూచనల మేరకు రాష్ట్రాల మధ్య ఒప్పందాలు కుదిరాయి. వివాదాలు ఉత్పన్నమైనప్పుడు అత్యున్నత న్యాయస్థానం విస్పష్టమైన తీర్పులు కూడా ఇచ్చింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి కూడా స్పష్టమైన ఒప్పందం కుదిరింది. 1975 అక్టోబరు ఆరో తేదీన అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఒప్పందాలపై సంతకాలు చేశారు. గోదావరిపై పైథాన్ డామ్ వరకు ఉన్న నీటిని అలాగే పూర్ణానదిపై సిద్ధేశ్వరం డ్యామ్ వరకు ఉన్న నీటిని మంజీర ఉపనదిపై నిజాం సాగర్ వరకు ఉన్న నీటిలో 22 టిఎంసిలు మొత్తం అరవై టిఎంసిలు మించకుండా ఉపయోగించుకోవచ్చు. ఈ మేరకు మాజిల్‌గావ్, దూద్నా,మంజీరా, కృష్ణపురి, తదితర ప్రాంతాల్లో నిర్మించి అరవై టిఎంసిల సామర్థ్యంతో కూడిన ఆనకట్టలు నిర్మించి నీటిని వాడుకుంటున్నారు. దీనికితోడు నిబంధనలకు విరుద్ధంగా ప్రపంచంలో ఎక్కడాలేని విధంగాప్రాజెక్టు గర్భంలోనే మరొక ప్రాజెక్టు బాబ్లీని నిర్మించారు. ఇది ఆనాటి పాలకుల చేతకానితనమో, రాజకీయలాలూచీనో విమర్శలు అప్పుడు వెలువడ్డాయి. స్వాతంత్య్రం పూర్వం జలవివాదాల పరిష్కారం కేంద్రప్రభుత్వానికి ఉండేది. భారత ప్రభుత్వ చట్టం 1935 ప్రకారం నదీజలాల అంశం రాష్ట్ర జాబితాలోకి చేరింది. రాజ్యాంగంలోని 262(1) అధికరణ ప్రకారం సంక్రమించిన అధికారంతో అంతరాష్ట్ర జలవివాదాల చట్టం1956లో పార్లమెంటు రూపొందించింది. ఈ చట్ట ప్రకారమేరాష్ట్రాల మధ్య వివాదాల పరిష్కారానికి ట్రిబ్యునల్ వంటివి ఏర్పాటు చేసే వసతులు కల్పించారు. అయితే ఎగువ రాష్ట్రాలు ఒప్పందాలకు విరుద్ధంగా నిర్మిస్తున్న ప్రాజెక్టులు కానీ, ఆనకట్టలను కానీ రుజువులతో సహా ట్రిబ్యునల్ ముందుకు కానీ, సుప్రీంకోర్టు ముందుకు కానీ తీసుకుపోవడంలో గత పాలకులు ఘోరంగా విఫలమయ్యారని చెప్పొచ్చు. ఫలితంగానే అటు ఆల్మట్టి, ఇటు బాబ్లీ ప్రాజెక్టులనిర్మాణం జరిగిపోయింది. ఇప్పటికైనా నేతలు కళ్లు తెరవాలి. మీటింగులు, లేఖలతో సరిపెట్టుకోకుండా అక్రమఆనకట్టలపై నిఘావ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. అటు కేంద్రానికి, ఇటు న్యాయస్థానాల ముందు తిరుగులేని ఆధారాలతో రుజువుచేసి నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

"కలిసికట్టుగా ముందుకు సాగినప్పుడే దేనినైనా సాధించగలం."



■ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

"భారత విస్తరణ కాంక్షే ఇరుదేశాల మధ్య నిర్మాణాత్మక, ద్వైపాక్షిక చర్చలకు ప్రధాన అడ్డంకిగా మారింది."



■ పాకిస్తాన్ ప్రధాని షాహిద్ అబ్బాసీ

ప్రజావాక్కు



అడవులను రక్షించుకోవాలి

హరితహారం కార్యక్రమంకోసం ప్రజలనుంచి ఏరకం మొక్కలకు డిమాండ్ ఉందో తెలుసుకొని నర్సరీల్లో వాటికి ప్రాధాన్యం ఇచ్చి పెంచాలి. పట్టణ ప్రాంతాలతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా మొక్కల పెంపకం, పరిరక్షణ, నర్సరీల నిర్వహణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి. మొక్కలు పెంచాలనే అవగాహన ప్రజలకు వచ్చింది. దీనికితోడు వర్షాలు కూడా కురుస్తున్నాయి. దీనిని సదవకాశంగా తీసుకొని విస్తృతంగా మొక్కలు నాటి పెంచాలి. తెలంగాణలోని అన్నిజిల్లాల్లో దాదాపు అటవీ భూములున్నాయి. కానీ వాటిలో అడవే లేదు. పాత ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం లాంటి జిల్లాల్లో మాత్రమే ఇంకా అడవి మిగిలి ఉంది. మిగిలిన కొద్దిపాటి అడవిని రక్షించడానికి అటవీ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి.

● జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

ఉత్తమ విలువలకు తిలోదకాలు

విద్యలో ఉత్తమ విలువలకు క్రమంగా తిలోదకాలిస్తున్నారు. విద్యను కేవలం బతుకు తెరువుకు మార్గంగా మలుస్తున్నారు. జ్ఞానసముపార్జన కాకుండా ర్యాంకులు,పర్సంటేజీలకు, బట్టీపెట్టే విధానాలకు ప్రాముఖ్యత నిస్తున్నారు. విద్యార్థులను మరమనుషులుగా మార్చేసే ప్రస్తుత విద్యావిధానంలో మానవీయ విలువలు, సానుకూల ఆలోచనా ధృక్పథం, జీవితంలో సమస్యలు, సవాళ్లను దీటుగా ఎదుర్కొనేవ్యక్తిత్వం తీర్చిదిద్దేదిగా ఉండడం లేదు. విద్యార్థులకు మానవీయ విలువలు తెలియాలంటే ఆ కృషి ప్రాథమిక,మాధ్యమిక విద్యాస్థాయిలోనే జరగాలి. పిల్లల మనసుల్లో సంకుచిత భావాలు తలెత్తకుండాచూడాలి.

● ఎన్.వేణుగోపాల్, హైదరాబాద్

పోలీసుల నిఘా అవసరం

విశాఖ నగరంలో సుప్రసిద్ధ పర్యాటక కేంద్రమైన యారాడ బీచ్ పలు సౌకర్యాలు లేమి, సమస్యలతో సతమతమవుతూ పర్యాటకులకు తీవ్ర అసౌకర్యం కలుగచేస్తోంది. ఈ బీచ్ ప్రాంతంలో పర్యాటకులకు షెల్టర్లు, టాయిలెట్ సౌకర్యాలు లేవు. దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి రహదారి గుర్తులు, రెస్టారెంట్, మెడికల్ సౌకర్యాలు శూన్యం. బీచ్‌కు ముందు మూడు కిలోమీటర్ల దారి గతుకుల మయం కావడంతో నిత్యం పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇక్కడ పహారాలేని కారణంగా పట్టపగలే మద్యం సేవించి యువకులు విచ్చలవిడిగా తిరుగుతూ మహిళలపై వేధింపులకు తెగబడుతున్నారు. నిత్యం ఉధృతంగా ఉండే కెరటాలలో స్నానాలకు దిగుతూ అనేక మంది గల్లంతు అవుతున్నా మెరైన్ పోలీసులు పర్యవేక్షణ ఉండటం లేదు. సాయంత్రాలు రౌడీమూకలు పేట్రేగిపోతున్నా పట్టించుకునే నాథుడే లేడు. పర్యాటకులను పెద్ద సంఖ్యలో ఆకట్టుకునే సామర్థ్యం ఉన్న యారాడ బీచ్ ప్రాంతంలో సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి. ప్రభుత్వం సరైన నిర్ణయాలు తీసుకొని అమలుచేయాలి. పర్యాటకరంగం అభివృద్ధికికృషి చేయాలి.

● సి.ప్రతాప్, శ్రీకాకుళం

తెలుగువారికి గర్వకారణం

రాజ్యసభ సభ్యునిగా ఉంటూ అదే సభకు ఛైర్మన్‌గా ఎన్నికకాబడిన తొలి వ్యక్తి మన తెలుగువారు కావటం మనందరికి గర్వకారణం. విద్యార్థి దశనుండి ప్రజాజీవితంలో ముప్పవరపు వెంకయ్యనాడు ప్రజాహృదయాలలో విజేతగా నిలిచారు. ప్రతిపక్ష నేతలు అనేక సందర్భాలలో ఆయనను అభినందించటం ప్రజా సమస్యలపై ఆయన తీసుకున్న నిర్ణయం అందరికీ ఆమోదయోగ్యం కావడమే. కేంద్రంలో అధికారపగ్గాలు చేపట్టినపిదప దేశంలో తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిపథంలో పయనించడానికి కేంద్రం నుండి ఎన్నో నిధులు ఇప్పించిన ఘనత ఆయనది. ప్రతి రాజకీయ పార్టీలోనూ గ్రూపులుండటం సహజం. సొంత, మిత్ర, ప్రతిపక్ష పార్టీలు తమ స్వంతవ్యక్తిగా భావించే అరుదైన వ్యక్తిత్వం వెంకయ్యానాయుడది. ఆయన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సందర్భంగా ఆ పదవికి వన్నెతెచ్చి, ఉన్నత విలువలతో భారతదేశం పట్ల ప్రపంచ దేశాల్లో ఔన్నత్యం పెంచి మనదేశానికి మరింత కీర్తి ఆపాదించుకుంటుందనటంలో సందేహం లేదు.

● యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

దాడుల భారతం

గోసంరక్షకులు అమాయకులపై దాడులు చేస్తు హతమారుస్తున్నారు. దళితులపై దాడులు జరగడమన్నది ఈ మధ్యకాలంలో నిత్యకృత్యమైపోయింది. గతంలో ఎన్నడూ కనివిని ఎరుగని రీతిలో దేశంలో దాడుల పర్వం కొనసాగుతోంది. సామాన్యులే కాదు ప్రముఖులు కూడా దాడులకు గురవుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. కేంద్రంలో పని చేస్తున్న బిజెపి ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులపై ప్రత్యక్ష దాడులకు పూనుకుంటున్నది. వారి ఆస్తులపై సి.బి.ఐ చేత దాడులు చేయిస్తోంది. ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలను కూలగొడుతున్నది. వీరు సాగిస్తున్న ఈ దాడులకు అంతుపంతు ఉండటం లేదు. మరికొద్ది కాలంపోతే దేశానికి దాడుల భారతం అనే పేరు వచ్చేలా ఉంది.

● మిథునం, హైదరాబాద్

దిగజారుతున్న సినిమాల ప్రతిష్ట

చక్కని సంగీతం, సాహిత్యం కథాబలం అత్యున్నత విలువలకు దర్పణంగా నిలిచిన తెలుగు సినిమాలు రానురాను రాశిపరంగా దిగజారిపోతున్నాయి. భారీ కలెక్షన్లపై దృష్టితో చిత్రనిర్మాణ విలువలకు ఇస్తున్న ప్రాధాన్యత కథ, కథనం నైతిక విలువలకు ఇవ్వని కారణంగా తెలుగు సినిమా ప్రతిష్ట రానురాను దిగజారిపోతోంది. అశ్లీలత,హింస, ద్వందార్థాలు, అనైతికత పెచ్చు పెరిగి సకుటుంబ సపరివారసమేతంగా సినిమాలుచూసేపరిస్థితి కనుమరుగవుతోంది.

● కె.రమణచారి, నల్గొండ

క్రీడారంగం వ్యాపార రంగం

క్రీడలు సమాజంలో జాతీయత స్ఫూర్తిని పెంపొందించాలి. అందుకు విరుద్ధంగా క్రీడారంగం వ్యాపార వస్తువుగా మారిపోయింది. లాభార్జనే ధ్యేయం కావడంతో క్రికెటర్లు రాత్రికి రాత్రే కోటీశ్వరులు అయిపోతున్నారు. మన దేశంలో ఎన్నో క్రీడలు కలవు. వాటన్నింటిని పక్కన పెట్టి కేవలం క్రికెట్‌నే ప్రోత్సహిస్తున్నారు. కనుక ప్రభుత్వం ఇతర క్రీడలను కూడా ప్రోత్సహించాలి.

● ఎ.రాజగోపాల్, నల్గొండ

ఎడిట్ పేజీకి... ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

కల్తీ మహమ్మారికి లక్షల మంది ఆహుతి

కనుకుల యాదగిరి రెడ్డి

కల్తీ, నాసిరకం ఆహార పదార్థాల తయారీని నియంత్రించడానికి అనేక చట్టాలున్నా అవన్నీ చట్టుబండలవుతున్నాయి. కల్తీ ఆహార పదార్థాల కేసులు ప్రపంచంలో ఏటా 150 కోట్లకుపైగానే నమోదవుతున్నాయి. ఈ పదార్థాలను ఆరగించడం వల్ల ఏటా దాదాపు 30లక్షల మంది మరణిస్తున్నారని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. కల్తీ నిరోధక (పిఎఫ్‌ఎ) చట్టం కింద కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లో ఆహార పరీక్ష ప్రయోగశా లలను నెలకొల్పింది. ఆహార పరిశ్రమలు నియమనిబంధనలను ఎంతవరకు పాటిస్తున్నాయో ఆహార తనిఖీ అధికారాలు పర్యవేక్షించాల్సిన అవసరం ఉంది. కానీ తనిఖీ వ్యవస్థ సరిగ్గా పనిచేయడం లేదు. వివిధ విభాగాల మధ్య సమన్వయం లోపించింది. ఎప్పటికప్పుడు వివరాలు సేకరించి చర్యలు తీసుకునే యంత్రాంగం లేదు. దీనికితోడు వినియోగదారులు కూడా చొరవ తీసుకోవడం లేదు. ఇవన్నీ ఆహార కల్తీదారులకు కలిసి వస్తున్నాయి. నిర్భయంగా తమ పని తాము సాగిస్తున్నారు. దీనికితోడు కల్తీ దారులను కఠినంగా శిక్షించే అవకాశం లేదు. ఈనేపథ్యంలో వీధుల్లో తినుబండారాలను అడ్డుకునేందుకు ఎలాంటి నియంత్రణ చర్యలులేవు. ఈ తినుబండారాలు ఆరోగ్య పరంగా రక్షణ కలిగించేవిగా ఉండవు. వీధుల్లో ఆహార పదార్థాలు విక్రయించేవారు ఆరోగ్య ప్రమాణాలు పాటించేలా చూడటానికి ఉద్దేశించిన స్మృతి (భారతీయ ప్రమాణాల సంస్థ)1984 ప్రకారం వారంతా అన్ని రకాల వ్యాధులకు సంబంధించి టీకాలు తప్పనిసరిగా వేసుకోవాలి. అలా వేసుకున్నట్టు ధ్రువీకరించే పత్రాలు వారి దగ్గర ఉండాలి. కానీ ఈ నియమాలు ఎవరూ పాటించడం లేదు. ఆహార కల్తీ నేరానికి ప్రస్తుతం ఆరు నెలలు జైలు శిక్ష విధిస్తారు. ఈ శిక్ష చాలదని యావజ్జీవ కారాగార శిక్షగా మార్చాలని లా కమిషన ప్రతిపాదించింది. అలాగే జరిమానా వెయ్యి రూపాయల నుంచి పది లక్షలకు పెంచాలని ప్రతిపాదించింది. మరోవైపు ప్రభుత్వం కల్తీ కేసులను వేగంగా విచారించడానికి ప్రత్యేక న్యాయస్థానాలను ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తోంది. ఉత్తరప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఆహారకల్తీ నేరగాళ్లకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తున్నారు. జరిమానాలు కూడా ఎక్కువగానే విధిస్తున్నారు. అయితే యంత్రాంగం అసమర్థత వల్ల అనుకున్న ఫలితాలు రాబట్టలేకపోతున్నారు. ఈ కల్తీలదందా ఒక్కో ముఖ్యనగరంలో వందలకోట్ల రూపాయల వరకు విస్తరించింది. రక్తాన్ని సెలైన్‌తో కల్తీ చేస్తున్నారు. జంతుకళేబరాల పేగుల నుంచి, పంది కొవ్వు నుంచి నూనె తయారు చేస్తున్నారు. తెలంగాణ వికారాబాద్ జిల్లా ధారూర్ మండలం డోర్నాల్ శివారులో కల్తీనూనె తయారీ గుట్టు ఇటీవలనే బయటపడింది. డోర్నాల్ శివారులో సీడ్ ఇండస్ట్రీ పేరిట కోళ్లదాణాను ఉత్పత్తి చేస్తున్న మారియా సీడ్ కంపెనీ పెద్ద ట్యాంకులో నిల్వ ఉన్న వెయ్యిలీటర్ల ఎముకల నూనె, 210 బస్తాల ఎముకల దాణా మిశ్రమం, 150 లీటర్ల డాల్డా, 38 దూదిసంచులు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇటువంటి తయారీ పరిశ్రమలు కొన్నిచోట్ల చాటుమాటుగా సాగుతున్నాయి.

గుంటూరులో కల్తీకారం, హైదరాబాద్‌లో నకిలీ కొబ్బరినూనె, ఈ కల్తీలన్నిటిని లక్ష్యం వినియోగదారుల జేబులకు చిల్లులు వేయడం, ప్రజారోగ్యానికి ముప్పు తేవడం. వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ మంత్రిత్వశాఖ వినియోగదారుల సంక్షేమానికి బాధ్యత వహిస్తోంది. వినియోగదారుల పరిరక్షణ చట్టం వారి హక్కులను కాపాడటానికి ఉద్దేశించింది. వివిధ ఉత్పత్తులపై ప్రయోగపరీక్షలు నిర్వహిస్తున్న వినియోగదారుల విద్య-పరిశోధన కేంద్రం (సిఈఆర్‌సి) ఏ ఉత్పత్తి కొనాలి, ఏది కొనకుండా ఉండాలన్న దానిపై ప్రజలలో అవగాహన కల్పించడమే దానిలక్ష్యం. ఇన్ని కట్టుబాట్లు జరుగుతున్నా క్షేత్రస్థాయిలో ఫలితాలు రావడం లేదు. కల్తీ ఆహార తయారీదారులు, విక్రయదారులపై సింగపూర్ అనుసరిస్తున్న వ్యూహం ఆదర్శనీయం. ప్రమాణాలు పాటిస్తున్న ఆహార విక్రేతలను ప్రోత్సహించడం, నిబంధనలు అతిక్రమించిన వారిని కఠినంగా శిక్షించడం సింగపూర్ విధానం. క్షేత్రస్థాయి ఆహార తనిఖీ, నియంత్రణ అధికారులకు అపార అధికారాలు కట్టబెట్టింది. అన్ని ఆహార విక్రయ కేంద్రాల్లో ఆహార ప్రమాణాల సూచీని ప్రదర్శించాలని ఆదేశించింది. ఆహార సమాచారం భద్రత చట్టాలను ఉల్లంఘించే తయారీదారులు రెస్టారెంట్లు, సూపర్ బజార్లపై భారీగా జరిమానాలు విధిస్తుంటారు. ఐదు కోట్ల పౌండ్ల అంతకు మించి వార్షికాదాయం గల బడా సంస్థలు నిబంధనలు అతిక్రమిస్తే 30 లక్షల పౌండ్ల వరకు జరిమానా విధిస్తున్నారు. అమెరికాలో ఆహార ప్రమాణాలకు ఎఫ్‌డిఎ (ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్) బాధ్యత వహిస్తోంది. 2015 నవంబరులో ఈ మేరకు ఆహార భద్రత ఆధునికీకరణ చట్టం (ఎఫ్‌ఎస్ఎంఎ) రూపొందించింది. ఇక్కడ ఆహార భద్రత ప్రమాణాలను ద్వితీయ పక్షం ధ్రువీకరించవలసి ఉంటుంది. సురక్షిత ఆహార చట్టంలో భాగంగా బంగ్లాదేశ్‌లో కల్తీదారులకు మరణశిక్ష విధిస్తున్నారు. చైనాలో ఆహారధాన్యాల ప్రమాణాలు ఉల్లంఘిస్తే కఠిన శిక్షలు విధిస్తారు. బ్రిటన్‌లో ఆహార కల్తీ రుజువైతే భారీగా జరిమానా విధిస్తారు. ఈ దేశాల మాదిరిగా మనదేశంలో కల్తీని నివారించడానికి తగిన ప్రయత్నం జరగడం లేదు. మాదకద్రవ్యాలు మత్తుపదార్థాలతో ఒకవైపు యువత చిత్తవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో మరోవైపు కల్తీ మహమ్మారి విచ్చలవిడిగా సాగడం దేశానికి క్షేమంకాదు. ❐

పదవులకే వన్నె తెచ్చిన కీర్తి 'భాస్కరుడు'

కదిరికోట ఆదెన్న



నేడు కోట్ల విజయ భాస్కరరెడ్డి జయంతి

పెద్దాయన.. పెద్దాయన ఈ పేరు అనగానే వినగానే కర్నూలు జిల్లాలోనే కాదు యావత్తు ఆంధ్రప్రదేశ్‌లో గుర్తుకు వచ్చేది స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర రెడ్డి. తన అర్ధ శతాబ్ది రాజకీయ జీవితంలో ఎన్నో ఆటుపోట్లను, అడ్డంకులను ఎదుర్కొని పదవులకే వన్నె తెచ్చారు. స్వాతంత్రోద్యమంలో లాఠీ దెబ్బలు తిని నెత్తురు చిందించిన స్వాతంత్య్ర సమరయోధుడు 'కోట్ల'. సీమ అపర భగీరథుడిగా మచ్చలేని మహా మనిషిగా పేరు గడించి నేటికీ అందరికి ఆదర్శప్రాయుడైన కోట్ల రెండుసార్లు కర్నూలు జిలా పరిషత్ ఛైర్మన్‌గా, నాలుగుసార్లు శాసన సభ్యునిగా,ఒకసారి శాసనమండలి సభ్యులుగా,ఆరుసార్లు పార్లమెంట్ సభ్యులుగా (లోక్‌సభ) రెండుసార్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా, నాలుగుసార్లు కేంద్ర మంత్రిగా ఇలా ఎన్నో పదవులను అలంకరించి తన ధ్యాస, శ్వాస అంతా రైతు సంక్షేమం కోసం ఆరాటపడ్డారు. కర్నూలు జిల్లాలోని కోడుమూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో కల 'లద్దగిరి'గ్రామంలో రైతు కుటుంబమైన కోట్ల పెద్దనాగిరెడ్డి, పెద్ద వెంకటమ్మఅనే పుణ్యదంపతులకు 1920 ఆగస్టు 16న కోట్ల విజయభాస్కరరెడ్డి జన్మించారు.

కర్నూలులోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలోను, కోల్స్ ఉన్నత పాఠశాలలోను చదువుకున్నారు. మదనపల్లెలోని 'భీసెంట్ థియోసోఫికల్ కళాశాల' నుండి డిగ్రీ పట్టాలందుకున్నారు. 1945-47లో మద్రాసున్యాయకళాశాల నుంచిన్యాయశాస్త్రంలో పట్టభద్రులయ్యారు. 1950లో గద్వాల రాజుల కుటుంబీకురాలైన శ్యామల దేవితో వివాహమైంది. వీరికిఇద్దరు కుమారులు. కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి, కోట్ల రమేష్ రెడ్డి కాగా ముగ్గురు కుమార్తెలు వాసంతి, ఇందుమతి, వరలక్ష్మి. వీరిలో కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి యుపిఎ ప్రభుత్వంలో కేంద్ర రైల్వేశాఖ సహాయ మంత్రిగా ప్రాతినిధ్యం వహించారు. కోట్ల విజయభాస్కరరెడ్డి మదనపల్లెలో చదువుకుంటున్న రోజులలో విద్యార్థి దశలోనే గాంధీజీ పిలుపునందుకొని స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని తన దేశభక్తిని చాటుకున్నారు. కస్తూరిభా గాంధీ మరణించినప్పుడు మదనపల్లెలో సంతాపసభ నిర్వహించినందుకు 1943 మార్చి 23న మహదేవ దేశాయ్ మరణించినప్పుడు, నిరాహార దీక్ష చేస్తున్న గాంధీజీఆరోగ్యం క్షీణించినప్పుడు నిరసన కార్యక్రమాలు చేపట్టి గాంధేయ వాదిగా కోట్ల పేరు గడించారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో మద్రాసు విద్యార్థికాంగ్రెస్ సంస్థను స్థాపించారు. 1940-43లో చిత్తూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పనిచేసిన కోట్ల 1942లో బ్రిటిష్ వారి పాలనకు వ్యతిరేకంగా విద్యార్థి సదస్సులను నిర్వహిస్తూ జనచైతన్య కార్యక్రమాలు చేపడుతూ గాంధీజీ మెప్పుపొందారు. 1953లో రాజకీయరంగ ప్రవేశం చేసిన కోట్ల 1955లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మిగనూరు కోడుమూరు ఉమ్మడి అసెంబ్లీ నియోజకవర్గం నుండిబరిలో నిలిచి అప్పటి మంత్రివర్యులు నాయకంటి శంకర్ రెడ్డిపై అత్యధిక మెజార్టీతో గెలు పొందారు. 1959లోను 1964లోను కర్నూలు జిల్లా ప్రజాపరిషత్ ఛైర్మన్లుగా ఎంపికైన కోట్ల విద్యార్థిదశ నుంచి క్రీడల పట్ల ఆసక్తిఉండటంతో క్రీడాభివృద్ధికిఎంతోకృషిచేశారు. 1968-70కాలంలో ఆంధ్రప్రదేశ్ క్రీడా మండలి అధ్యక్షునిగామార్కెటింగ్ సమాఖ్యఅధ్యక్షుడిగా ఎన్నో నూతన పథకాలను ప్రారంభించారు. 1967లో ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యుడిగా ఎన్నికై కాసు బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో సహకారం, భారీ నీటిపారుదల, ఆర్థికశాఖలకు మంత్రిగా ప్రాతినిధ్యంవహించారు. 1977 పార్లమెంట్ ఎన్నికల్లో లోక్‌సభకు కర్నూలు నుండి పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొంది కేంద్ర రాజకీయాల్లో అడుగు పెట్టి కేంద్ర బిందువయ్యారు. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు పీసీ సీ అధ్యక్షునిగా నియమితులయ్యారు. 1977-82 మధ్యకాలంలో లోక్‌సభ అంచనాల కమిటీ సభ్యుడిగా కొనసాగుతూ 1982లో మొదటిసారిగా కోట్ల విజయభాస్కరరెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పదవి చేపట్టారు. ఇదే సమయంలో 1.90పైసలకే కిలోబియ్యం పథకం ప్రవేశపెట్టారు. 1983లో సినీ గ్లామర్‌తో రాష్ట్రంలో ఎన్టీఆర్ ప్రభంజనం కొనసాగి టీడీపీ అధికారంలోకి రావడంతో ఎమ్మిగనూరు నియోజకవర్గ శాసనసభ్యునిగా గెలుపొందిన కోట్లనైతిక బాధ్యత వహించి రాజీనామా చేయడంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో మాజీ మంత్రి బీవీ మోహన్‌రెడ్డికి రాజకీయ రంగప్రవేశానికి అవకాశం లభించింది. 1982-84 వరకు కేంద్రరవాణా ఓడరేవు లు,పరిశ్రమలు కంపెనీల వ్యవహారాల శాఖామాత్యులుగా కొనసాగా రు. 1982 తర్వాత మళ్లీ 1992 అక్టోబర్ 9న రెండవసారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పదవిచేపట్టి 'సారా'ను నిషేధించారు. ఎన్టీఆర్ ప్రభుత్వం సంపూర్ణ మద్యనిషేధం అమలుకు స్ఫూర్తిగా నిలిచారు. తర్వాత లోక్‌సభకు ఎంపీగా ఎన్నికయ్యారు. 1991లో ప్రధాన మంత్రి పీసీ నరసింహారావు నేతృత్వంలోని మంత్రివర్గంలో కోట్ల న్యాయ, కంపెనీ వ్యవహారాల శాఖలను నిర్వహించారు. 1962 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి 1984, 1999 లోక్‌సభ ఎన్నికల్లో కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గం నుండి పరాజయం పాలైనా కోట్ల కృంగిపోలేదు. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్‌పార్టీకి వ్యతిరేక పవనాలు వీచే సమయంలో ముఖ్యమంత్రి పీఠంకోట్లకు ఇవ్వడంతో గెలుపును సాధించిపెట్టలేకపోయారు. దీంతో 1983, 1994లో ముఖ్యమంత్రి కోట్ల తదనంతరం ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఎన్నికవుతూవచ్చారు. 1940-43లో చిత్తూరుజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించారు. 1964లో మొదటిసారిగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యుడిగా ఎన్నికై 30ఏళ్లు కొనసాగారు. 1962-64లో పీసీసీ ప్రధాన కార్యదర్శిగా 1980లో పీసీసీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఏఐసీసీ క్రమశిక్షణా సంఘానికి ఛైర్మన్‌గా వ్యవహరించి సోనియా గాంధీని దేశ శ్రేయస్సు కోసం ఇందిరా రాజీవ్‌ల వారసత్వాన్ని స్వీకరించేలా కోట్ల చేసిన కృషిఎంతో అమోఘమైనది. దళిత వర్గాల ప్రజాప్రతినిధులను ప్రాముఖ్యత కలిగిన హోదాల్లో నియమించి సమతా వాదిగా పేరు గడించారు. ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గం నుంచి గెలుపొందిన కోనేరు రంగారావును తనమంత్రివర్గంలో ఉప ముఖ్యమంత్రిగా నియమించి ప్రధాన శాఖలను అప్పగించారు. కోడుమూరు ఎస్సీ రిజర్వ్ నుండి ఎమ్మెల్యేగా ఎన్నికైన మదన్‌గోపాల్‌ను ఏకంగా రాష్ట్రంలో కీలకమైన ఆంధ్రప్రదేశ్‌పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు ఛైర్మన్‌గా నియమించారు. తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులుగా అప్పటి ఆలూరు ఎమ్మెల్యే లోకనాథ్‌ను నియమించి దళితులకు పెద్దపీట వేశారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 1994లో దళితులకు సమాదరణగా ఎస్సీ ఎబీసీడీ వర్గీకరణను బలపరిచారు. శ్రీశైలం కుడికాలువ, సుంకేశుల రెగ్యులేటర్, తెలుగుగంగ నిర్మాణ శాశ్వతపనులు చేపట్టారు. గుంటూరు-గుంతకల్లు, ద్రోణాచలం, సికింద్రాబాద్, రైల్వే బ్రాడ్‌గేజ్ నిర్మాణాలు చేపట్టారు. రాష్ట్రంలో అతిపెద్ద ఆస్పత్రిగా ప్రసిద్ధిగాంచిన కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి కోట్ల కేటాయించిన 10 కోట్లరూపాయల నిధులే ప్రధాన కారణం. డ్వాక్రా వంటి మహిళా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మహిళలకే రేషన్ షాపులు కేటాయించారు. ముస్లిం మైనార్టీల విద్యాభివృద్ధి కోసం బీఈడి కళాశాలలు, ఉర్దూ భవన్‌లు ఏర్పాటు చేయించారు. రైతులకు భూమిపై హక్కు కల్పించి బ్యాంకుల ద్వారా రుణాలు పొందేందుకు పట్టాదారు యాజమాన్యం పాసు పుస్తకాలు ప్రవేశపెట్టి అమలు పరిచారు. 1.90పైసలకే కిలో బియ్యం ప్రవేశపెట్టి పేదల పక్షపాతిగా నిలిచారు. సారాను నిషేధించి మహిళల ఆత్మగౌరవానికి అండగా నిలిచారు. రాత్రి బడి పేరుతో అక్షర సంక్రాంతి కార్యక్రమం చేపట్టి వయోజన విద్యను ప్రోత్సహించారు. కర్నూలు జిల్లాను ఢిల్లీస్థాయిలో రాజకీయ చిత్రపటంలో రూపుదిద్ది జిల్లా ప్రజల కీర్తి ప్రతిష్టలు మరింత ఇనుమడింపచేశారు. దేశానికి, రాష్ట్రానికి విశిష్ట సేవలందించిన కోట్ల విజయభాస్కరరెడ్డి తన 81యేట 2001 సెప్టెంబర్ 27న దివంగతులయ్యారు. నేడు 98వ జయంతిని కర్నూలు నగరంలో కిసాన్ ఘాట్ వద్ద వేలాది మంది అభిమానులు నిర్వహించడం ఆయన చెరగని కీర్తికి నిదర్శనం. ❐

(రచయిత: కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి)

మానవాళి మనుగడకే స్ఫూర్తి -ప్రశ్న

సిహెచ్.వి. ప్రభాకర్ రావు

మస్తిష్కానికి పని కల్పించేవి ప్రశ్న, ఆలోచనల, పరిశీలన. మనిషి ఆలోచనలకూ పదును పెట్టేది ప్రశ్న. ప్రశ్నలో నుండే ప్రారంభం అయ్యే ఆలోచనలతో మనిషి మస్తిష్కం పదునెక్కుతుంది. ఆలోచన-ప్రశ్న రెండు పరస్పర ఆధారితాలు. ప్రశ్నించుకోకుంటే ఆలోచించలేం. మన గురించి మనం తెలుసుకోవాలంటే ప్రశ్నించుకోవాలి. ఎదుటివారి గురించి తెలుసుకోవాలంటే వారి గురించి ఆలోచించాలి. ప్రకృతిని అర్థం చేసుకోవాలంటే ప్రకృతిని పరిశీలించేటప్పుడు ఎన్నో ప్రశ్నలు ఉద్భవిస్తాయి. వాటన్నిటికి ఒకేసారి, ఒకే తీరున సమాధానాలు దొరకవు. ప్రశ్న నుండే పరిశీలనా శక్తి పెరుగుతుంది. పరిశీలనతో అవగాహన శక్తి కలిగి ప్రశ్నకు సమాధానం వెతుక్కోగలం.

ప్రశ్నలేనిదే మనిషి మనిషిగా ఎదగలేడు. ప్రశ్న ఒక కొరకరాని కొయ్య. ప్రశ్న వేసేవాన్ని చూస్తే ఎదుటివానికి చిర్రెత్తుతుంది. కాని ప్రశ్నించడం ఆగిపోదు. ప్రశ్న ఒక బ్రహ్మాస్త్రం. ఒక బాంబ్ కంటే ఎక్కువ శక్తివంతమైనది. ప్రశ్న ఎంతచిన్నదైనా, దాని పర్యవసానం ఎలా ఉంటుందో దాని సమాధానం ఏమిటో చెప్పటం కష్టం. ప్రశ్న వేసిన వానికంటే జవాబు చెప్పేవాడే జాగ్రత్తగా ఉండాలి. ప్రశ్న ఉనికిని అందరు వ్యతిరేకిస్తారు. ప్రశ్నను కోరుకోకుండా ఉండాలనేదే అందరి ఆకాంక్ష. ప్రశ్న లేకుండా ఉండడం అంటే కూపస్తమండూకంలా ఉండడమే. అయినా చాలామంది ప్రశ్న ఉండకూడదని కోరుకుంటారు. అందులో అధికారంలో ఉన్నవారు మరీను. ప్రశ్నించే గుణం, ప్రశ్నించేతత్త్వం మనిషి రక్తంలోనే ఉంటుంది. అసలు ప్రశ్న అంటూలేకుంటే మానవ నాగరికత, సాంకేతిక అభివృద్ధిఅనేవే లేకుండేవేమో. జ్ఞానానికి ప్రశ్నే మూలం. జగత్తు ఉనికికి. మానవాళి ప్రగతికి, ప్రకృతి, జీవాల సయోధ్యకు సమతౌల్యాన్ని కాపాడడంలో మనిషి తనను తానూ ప్రశ్నించుకోవడమే కారణం. మనిషికి, నాగరికతకు అభివృద్ధికి, సాంకేతిక విప్లవానికి, చివరికి మనిషి చావు పుట్టుకలకు ప్రశ్నకారణం. కాని వీటన్నిటికి సమాధానం దొరకకపోవచ్చు అయినా ప్రశ్నిస్తూనే ఉంటాం. ప్రశ్న ఎంతో మందికి నచ్చదు. ప్రశ్నించడం అంటే తెలుసుకోవడం అనే అర్థం నుండి ఎదిరించడం అనే అర్థానికి మారిపోయింది. ప్రశ్నకు ముఖ్య శత్రువు రాజ్యం. రాజ్యాధినేతలు, అధికారులు డబ్బున్నవారు, లేనివారు, భాగ్యవంతులు,నిరుపేదలు,కార్మికులు, పారిశ్రామికవేత్తలు, మేధావులు, రచయితలూ,కవులు,కళాకారులు,గాయకులు,పిల్లలు, పెద్దలు, ఒకరేమిటి అందరూ ప్రశ్నకు బద్ధ శత్రువులే. ప్రశ్న అంటేనే వీరికి భయం. ప్రశ్నించేతత్వాన్ని నశింప చేయాలనే అందరు అహర్నిశలు, శతాబ్దాలుగా శ్రమిస్తున్నారు. అయినా ప్రశ్న సజీవంగానే ఉంటుంది. ప్రశ్నించే గొంతుక ఒకటే కావచ్చు. కాని దాని నుండి వెలువడే శబ్ద ప్రభావం అణుబాంబు కన్న ఎక్కువనే భయం వారిని పిరికివారిగా చేస్తుంది. ఎదుటివారి మనసును అర్థం చేసుకోలేనప్పుడు వారి ప్రశ్నకు సమాధానం చెప్పలేనప్పుడు, లేదాఎదుటి వారిని సంతృప్తిపరచగలసమాధానం మనవద్దలేనప్పుడు,మనలో ఎదుటివారిని గౌరవించగల సంస్కారం లేనప్పుడు ప్రశ్న మనపై వేసిన పాశుపతాస్త్రమే అవుతుంది. ప్రశ్న తమ ప్రధాన శత్రువనుకొనే కుసంస్కారం మన జ్ఞానం, నాగరికతలు పెరిగి రాజ్యాధికారమే పరమావధిగా మారిన రోజుననే మొదలైందేమో, వాదాలు ఏవైనా, వివాదాలు లేకుండా ప్రశ్నను వ్యతిరేకిస్తారు. ప్రజాస్వామ్యం అయినా, సామ్రాజ్యవాదం అయినా, రాచరికంఅయినా, పెట్టుబడిదారి విధానం అయినా, సామ్యవాదం అయినా మరేవాదం అయినా, వివాదం లేకుండా ప్రశ్నను వ్యతిరేకిస్తారు. ప్రకృతినుండి ప్రకృతి గురించి, ప్రకృతికొరకు, ప్రకృతిని అర్థం చేసుకోవడానికి మనను మనం ప్రశ్నించుకోవడం యుగయుగాలుగా జరుగుతుంది. నేనెవరు అనే ప్రశ్నతోనే మనిషి జ్ఞాన తృష్ణ మొదలవుతుంది. జ్ఞానానికి మొదటి అడుగే ప్రశ్న. ప్రశ్న లేనిదే జ్ఞానం లేదు. మరి ప్రశ్న అంటే ఎందుకంత భయం. మరి భయం కాకుంటే ఎందుకంత వ్యతిరేకత. ప్రశ్న లక్షణం ఏమిటి? ప్రశ్న ఎలా ఉంటుంది? ప్రశ్నకు ప్రశ్నకు తేడా ఉంటుందా? ఇలా ఎన్నో సందేహాలు రావచ్చు. ప్రశ్న ఒకటే అయినా, అడిగేవారి మానసిక స్థితి, జ్ఞాన స్థితి, స్థాయి అడగడంలో ఉన్న పరిపూర్ణత, శ్లేషత, భాషలో ఉండే సరళత, పరుషస్వభావం, గాఢత, సమయం, సందర్భం, ఉచ్ఛారణ, ఇలా ఎన్నోఅంశాలపై ఆధారపడి ప్రశ్న స్వభావాన్ని గుర్తిస్తాం. ప్రశ్న లేకుంటే మానవాళి మనుగడనే లేదనే విషయం తెలిసి, ప్రశ్నను బంధించాలనుకోవడంలో ఔచిత్యంలేదు. అయినా ప్రశ్నకు ఎప్పుడు ఎదురుదెబ్బలే. అయినా ప్రకృతంత ప్రశాంతంగా, సముద్రమంత గంభీరంగా నదిలా గలగలా ఎల్లవేళలా ప్రవహిస్తూనే ఉంటుందన్న ప్రశ్న ఎవరెన్ని అడ్డంకులు సృష్టించాలని ప్రయత్నించినా అన్ని అడ్డంకులను అధిగమిస్తూ తన గమ్యానికి వెళ్లే నదిలా ముందుకు కదలడమే దాని లక్షణం. ప్రకృతిలోని విత్తనం - ప్రశ్న రెండు కవలలులా ఎల్లవేళలా కలిసిమెలిసి ప్రయాణిస్తాయి. ఈ రెంటిలో సామాన్యులే ఎక్కువ. ఈ రెండు అన్ని వాతావరణ పరిస్థితులకు తలవొగ్గి, కొంతకాలం మరుగునపడతాయోమో కాని శాశ్వతంగా నశించిపోవు. అనువుకాని పరిస్థితులు ఎదురయితే ప్రకృతి లో దాగి ఉండి, తిరిగి తమకు అనువైన కాలంలో మళ్లీ తలెత్తు కొని,లేచి, మరింత గంభీరంగా నిలుచుంటాయి. ప్రశ్నను కాల రాయాలని ప్రయత్నించిన మహామహులే కాలగతిలో కలిసిపోయారు. ప్రశ్నను తనకు అనుకూలంగా మలుచుకొని, సౌమ్యంగా, మధురంగా బదులిచ్చిన వారు చరిత్రలో నిలిచిపోతారు. ప్రశ్నను ప్రశ్నతో కాకుండా సమయానుగుణంగా, ఓర్పుతో, సహనంతో ఎదుర్కొనగలిగినవాడే చరిత్రలో విజేతగా మిగిలిపోతాడు. మేధావులైనా, రచయితలైనా ఇతర సాహిత్యకారులైనా ప్రశ్నను ప్రశ్నకొరకు కాకుండా సామాజిక బాధ్యతతో ప్రశ్నించగలిగిన రోజు ఆ వ్యక్తులకే గాక ప్రశ్నలకు గౌరవం దక్కుతుంది. సమాజానికి లాభంజరుగుతుంది. మన సామాజికబాధ్యతను సామాజిక స్పృహను మన ప్రశ్న ప్రతి బింబించాలి. సామాజిక స్పృహ, బాధ్యత లేని ప్రశ్నలనే చొప్పదంటు ప్రశ్నలంటారు. అలాంటి ప్రశ్నలను సంధించే వారిని సమాజం ఎప్పుడూ గౌరవంగా చూడదు. వ్యవస్థ శాశ్వతం. ప్రశ్న శాశ్వతం. ప్రశ్నించే వారే మారుతున్నారు. మారుతుంటారు. మార్పుసహజం. సహజమైన మార్పుకు అనుగుణంగా సామాజిక బాధ్యతతో ప్రశ్నించే సాహిత్యమే సామాజిక మార్పులకు, నాగరికత వెల్లివిరియడానికి తోడ్పడుతుంది. శాస్త్రీయంగా కొత్త అన్వేషణలకు, ఆవిష్కారాలకు మూలమైన ప్రశ్న మానవాళి మనుగడకు కొత్తదార్లు వేస్తుంది. మనను మనం ప్రశ్నించుకోకుంటే మనకీ నాగరికత లేదు. అభివృద్ధి లేదు. ప్రశ్న ప్రశ్నార్థకంకాకుండా, కొత్త ఆలోచనలకు రూపం ఇవ్వాలి. ఒక ప్రశ్న మరో వంద ప్రశ్నలకు ఆధారం కావాలి. ఆ ప్రశ్న మరో వేలాది ఆవిష్కరణలకు మార్గదర్శకం వహించాలి. పసితనంలో ఎలా,ఎందుకు,ఎప్పుడు, ఎవరు, ఏమిటి,అంటూ వేసుకొన్న ప్రశ్నలే మన జ్ఞానాభివృద్ధికి పునాదులు. మనను మనం ఇలా ప్రశ్నించుకోలేకపోతే మనకు జ్ఞానం అంటూ లేనట్లే. ఉన్నా ఆ ఉన్న జ్ఞానం కూడా నిరర్థకమే. అందుకే వ్యవస్థ ఏదైనా, మనవాదం,వివాదం ఏదైనా,ప్రశ్నించేతత్వం నేర్పాలి. ప్రశ్నకు సమాధానం ఇచ్చే ఓర్పు,నేర్పు, సంయమనం నేర్పే విద్యకావాలి. మన వేదాలలో ఉపనిషత్తులలో మన ఘనమైన వారసత్వ సంపదైన సాహిత్యంలో ప్రశ్నకే ప్రాముఖ్యత నిచ్చారు. మనతోపాటే ఎదిగిన గ్రీక్ సాహిత్యంలో, వేదాంతంలో ప్రశ్ననే ప్రధానం. ప్రశ్న వేసుకొని సమాధానాలు వెదికారు. గురుశిష్య సంబంధాలన్నీ ప్రశ్న-జవాబులపైనే ఆధారపడి ఉన్నాయి. ఉండాలి. ప్రశ్నే మేధస్సుకుమూలం, గమ్యం. ప్రశ్నను కాదంటే నాగరికతే లేదు. సాహిత్యమే లేదు. వారసత్వమే లేదని చెప్పవచ్చు. మానవాళి మనుగడే ప్రశ్నార్థకం. అదే సమయంలో ప్రశ్న స్వభావాన్ని,అవసరాన్ని సమయానుకూలంగా మలుచుకోవాలి. అవి వేకమైన ప్రశ్న భావితరాలలో మనవ్యక్తిత్వాన్ని ప్రశ్నిస్తుంది. సమాజానికి ఉపయోగపడని కళలైనా, కళా కారులైనా,సాహితీవేత్తలైనా, మేధావులైనా, నాయకులైనా, మరెవరైనా, నిరర్థకమే. వారిప్రశ్నలు,కృషిఅంతా బురదలోపోసిన పన్నీరు. ❐

(రచయిత: సీనియర్ జర్నలిస్టు)



మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తిరుపతిలో జరిగిన వేడుకల్లో పలువురు అధికారులకు పతకాలు బహూకరిస్తున్న సిఎం చంద్రబాబు

ఏడాదికి 12 పిఎస్ఎల్వి రాకెట్ ప్రయోగాలు

- షార్‌లో సామర్థ్యం పెంపు - ఈ ఏడాది నాలుగు రాకెట్ ప్రయోగాలు
- 31న పిఎస్ఎల్వి సి-39 ప్రయోగం: షార్ డైరెక్టర్ కున్హికృష్ణన్

శ్రీహరికోట (తడ), ఆగస్టు 15, ప్రభాతవార్త: శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి ఏడాదికి ఏకంగా 12 పిఎస్ఎల్వి రాకెట్లు ప్రయోగించడానికి షార్‌లో సామర్థ్యం పెంచుతున్నామని షార్ డైరెక్టర్ పి కున్హికృష్ణన్ పేర్కొన్నారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంగళవారం ఆయన పాల్గొని ప్రసంగించారు. శ్రీహరికోటలోని స్పేస్ సెంట్రల్ స్కూలు ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేసి ప్రసంగించారు. అనంతరం స్థానిక అతిథిగృహంలో మీడియాతో మాట్లాడారు. ఈ నెల 31న పిఎస్ఎల్వి సి-39 రాకెట్‌ను ప్రయోగించనున్నట్లు షార్ డైరెక్టర్ వెల్లడించారు. ఈ రాకెట్ ద్వారా ఐఆర్ఎన్ఎస్ఎస్ 1-హెచ్ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తామన్నారు. నావిగేషన్ వ్యవస్థ కోసం ఈ ఉపగ్రహాన్ని రూపొందించారు. ఈ ఏడాది పిఎస్ఎల్వి సి-40, పిఎస్ఎల్వి సి-41 రాకెట్లతో పాటు మరో జిఎస్ఎల్వి రాకెట్‌ను కూడా ప్రయోగిస్తామని కున్హికృష్ణన్ పేర్కొన్నారు. శ్రీహరికోటలో వెహికల్ అసెంబుల్ బిల్డింగ్ మరింత అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఒకేసారి రెండు, మూడు రాకెట్ల తయారీ కూడా చేపట్టే విధంగా సాంకేతిక సామర్థ్యాన్ని పెంచుతున్నామన్నారు. ఆరు నెలల్లో ఈ సామర్థ్యం అందుబాటులోకి వస్తుందని చెప్పారు. ఇక్కడ ఘన ఇంధన తయారీ కేంద్రాలు కూడా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఏడాదిలో 12కు తగ్గకుండా కేవలం పిఎస్ఎల్వి రాకెట్లను తయారు చేసి ప్రయోగించే సామర్థ్యం త్వరలోనే షార్ అంతరిక్ష కేంద్రానికి దక్కుతుందన్నారు. పిఎస్ఎల్విలతో పాటు జిఎస్ఎల్వి రాకెట్లు కూడా ఉంటాయని ఆయన చెప్పారు.



మంగళవారం శ్రీహరికోటలో మాట్లాడుతున్న షార్ డైరెక్టర్ కున్హికృష్ణన్

వచ్చే ఏడాది మొదట్లో చంద్రయాన్-2 ప్రయోగం

2018 మార్చిలోగా చంద్రయాన్-2 ఉపగ్రహ ప్రయోగం శ్రీహరికోట నుంచి జరుపుతామని షార్ డైరెక్టర్ కున్హికృష్ణన్ వెల్లడించారు.
ఈ ప్రయోగానికి సంబంధించి షార్‌లో ఏర్పాట్లు జరుగుతున్నట్లు చెప్పారు. ఇటీవల జరిగిన పిఎస్ఎల్వి మార్క్-3 రాకెట్ ప్రయోగ విజయం దేశానికి వరంగా ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఇస్రోకి అంతర్జాతీయంగా ఎంతో పేరుప్రతిష్టలు వచ్చాయని, ఇటువంటి రాకెట్ల ద్వారా బరువైన ఉపగ్రహాలను మన అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయోగించుకునే అవకాశం కలిగిందన్నారు. కున్హికృష్ణన్‌తో పాటు పబ్లిసిటి మరియు పబ్లికేషన్ అధికారులు గోపీకృష్ణ, విశ్వనాథశర్మ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

- ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలి
- ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ లింగరాజు పాణిగ్రహి

విజయవాడ, ఆగస్టు 15, ప్రభాతవార్త: వెలగపూడిలోని సచివాలయం ప్రాంగణంలో మంగళవారం ఉదయం 71వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం 1వ బ్లాక్ ముందు 9గంటలకు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి లింగరాజు పాణిగ్రహి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగులందరూ అంకితభావంతో పనిచేస్తూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని అన్నారు. సచివాలయంలో రెండవసారి జాతీయ జెండాను ఆవిష్కరించే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఒక్కో ఏడాది రాష్ట్రంలోని ఒక్కో ప్రాంతంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గతంలో కర్నూలు, అనంతపురం, విశాఖపట్నంలలో నిర్వహించారని, ఈ ఏడాది తిరుపతిలో జరుపుకున్నట్లు తెలిపారు.



సచివాలయం ప్రాంగణంలో మంగళవారం జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి లింగరాజు పాణిగ్రహి

4 లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీ

స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రసాద్



మంగళవారం అమరావతిలో జాతీయ జెండాకు అభివాదం చేస్తున్న స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఎల్వీఎస్ఆర్కే ప్రసాద్

విజయవాడ, ఆగస్టు 15, ప్రభాతవార్త: రాష్ట్రంలో 4 లక్షల మెట్రిక్ టన్నుల గోదాములను నిర్మించడానికి నాబార్డుకు ఏపి ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చిందని.. దాదాపు 70 వేల మెట్రిక్‌టన్నుల గోదాములకు టెండర్లను పిలిచి పనులు ప్రారంభించామని, మిగతా గోదాములను కూడా త్వరగా పూర్తి చేస్తున్నామని ఏడాదిలోపు మొత్తం 4 లక్షల మెట్రిక్ టన్నుల గోదాములను పూర్తి చేస్తామని ఎపి స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఎల్వీఎస్ఆర్కే ప్రసాద్ తెలిపారు. హైదారాబాద్ నుంచి విజయవాడకు గిడ్డంగుల సంస్థ కేంద్ర కార్యాలయాన్ని తరలించిన తర్వాత మొదటిసారి 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని అమరావతిలోని కేంద్ర కార్యాలయంలో జరుపుకోవడం చాలా సంతోషదయకమన్నారు. రాష్ట్రంలో జలసిరి అనే పథకం ద్వారా 13 జిల్లాలతో 28 నీటి పారుదల ప్రాజెక్టులను ప్రభుత్వం చేపట్టిందని ఏపి సిఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో చేపట్టారని ప్రసాద్ చెప్పారు. ఎప్పుడైతే నీటి పారుదల ప్రాజెక్టులు రాష్ట్రంలో పెంచితే దానికి అనుగుణంగా రైతులకు గిడ్డంగుల అవసరం ఎక్కువగా ఉందన్నారు. దీనికి అనుకుగుణంగా ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే కార్పొరేషన్ సొంత గోదాములు 6 లక్షల మెట్రిక్‌టన్నుల గోదాములుంటాయని ఇప్పటికే 7.50 లక్షల మెట్రిక్‌టన్నుల ఇన్వేస్టర్ గోదాములు ఉన్నాయని మరో 2.50 లక్షల మెట్రిక్‌టన్నుల గోదాములు తీసుకొని మొత్తంగా 10 లక్షల ఇన్వేస్టర్ గోదాములు తీసుకుంటామని దీంతో 20 లక్షల మెట్రిక్‌టన్నుల సామర్థ్యం ఉండేవిధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని, అలాగే టర్మరిక్, మిర్చి కోల్డ్‌స్టోరేజ్‌ల నిర్మాణాలను ఏడాదిలో పూర్తిచేస్తామని ఛైర్మన్ ఎల్వీఎస్ఆర్కే ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఎండి. కెవి. రమణ, జిఎంలు పాండురంగారెడ్డి, రఘురామిరెడ్డి, సాంబశివరావు, విజయభాస్కర్, రషీద్, ఏపి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొని ప్రసంగించారు.

బసవతారకం ఆసుపత్రిలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



మంగళవారం హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ హాస్పటల్, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న బాలక్రిష్ణ

హైదరాబాద్ (పంజాగుట్ట), ఆగస్టు 15, ప్రభాతవార్త: దేశ స్వాతంత్ర్యంకోసం తమదైనశైలిలో పోరాడిన మహనీయులందరినీ ప్రతిఒక్కరూ స్మరించుకోవాలని సినీనటుడు, ఎమ్మెల్యే, బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ హాస్పటల్, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ట్రస్టు బోర్డ్ ఛైర్మన్ నందమూరి బాలక్రిష్ణ అన్నారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆయన బంజారాహిల్స్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ హాస్పటల్, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రగతికి ఎందరో మహానుభావులు కృషిచేశారని వారిని మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా నాటి మహనీయులు దేశంలోని వివిధ ప్రాంతాలన్నింటినీ కలిపి భారత దేశాన్నంతటిని ఏకతాటిపైకి తీసుకురావడంలో సఫలీకృతులయ్యారన్నారు. స్వాతంత్ర్య సమరంలో సుభాష్ చంద్రబోస్, సత్యాగ్రహ మార్గం చూపిన గాంధీజీ, ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచిన టంగుటూరి ప్రకాశం, తెలుగుజాతికి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన పొట్టి శ్రీరాములువంటి వారిని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించినా.. గ్రామీణ ప్రాంతాల్లో స్వేచ్ఛ లభించని పరిస్థితులను రూపుమాపాలనే లక్ష్యంతో స్వర్గీయ నందమూరి తారక రామారావు పటేల్, పట్వారీ వ్యవస్థను నిర్మూలించి గ్రామీణ ప్రాంతాల్లోని నెలకొని ఉన్న దయనీయ స్థితిగతులను మార్చారని వివరించారు. బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ హాస్పటల్, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌ను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచేలా కృషిచేసిన వైద్యులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. తక్కువ ఖర్చుతో అంతర్జాతీయస్థాయి చికిత్సను కేన్సర్ రోగులకు అందించాలన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయానికి అనుగుణంగానే సంస్థ పనిచేస్తున్నదని తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధికి రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి సహకారం అందిస్తున్నాయని, ఆయా ప్రభుత్వాలకు, ప్రభుత్వాధినేతలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన వారికి స్వీట్లు, చాక్లెట్లు, చికిత్స పొందుతున్న పేషంట్లకు పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్‌బోర్డు సభ్యులు నామా నాగేశ్వరరావు, జెఎస్ఆర్ ప్రసాద్, డాక్టర్ గడ్డం దశరాథరామిరెడ్డి, సంస్థ సిఇఒ డాక్టర్ ఆర్‌వి ప్రభాకర్‌రావు, సిఒఒ బి.కృష్ణమూర్తి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సిహెచ్.సత్యనారాయణ, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ టిఎస్ రావ్, హాస్పటల్ వైద్యులు, నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమరావతిలో రూ.1000 కోట్లతో ఇండో-యుకె ఆస్పత్రి



ఇండో యుకె ఆస్పత్రి

నేడు సిఎం చంద్రబాబు శంకుస్థాపన

విజయవాడ, ఆగస్టు 15, ప్రభాతవార్త: రాజధానిలో ప్రపంచస్థాయి టెక్నాలజీతో నిర్మించబోతున్న లండన్ కింగ్స్ కాలేజ్ హాస్పిటల్ ఇండో యుకె ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ మెడిసిటీ బుధవారం ఉదయం 10.30గంటలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేయనున్నారు. మంగళగిరి మండలంలోని ఎర్రబాలెంలో రూ.1000కోట్లతో ఈ ఆస్పత్రిని నిర్మంచనున్నారు. విజయవాడ వెన్యు కన్వెన్షన్‌లో ప్రారంభోత్సవ కార్యరకమం జరగనుంది. ఈ కార్యక్రమానికి కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ మత్రిరి జేపీ నడ్డా, సహాయ మంత్రి అనూప్రియా పటేల్, యూకే పార్లమెంట్ సభ్యులు ఆండ్రూ మిశ్చల్, లండన్ కింగ్స్ కాలేజీ హాస్పిటల్ ఛైర్మన్ లార్డ్ రాబర్ట్ కెర్సలాకే, ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాదరావు, రాష్ట్ర మంత్రులు యనమల రామకృష్ణుడు, చింతకాయల అయ్యన్నపాత్రుడు, పి.నారాయణ, కామినేని శ్రీనివాస్, దేవినేని ఉమామహేశ్వరరావు, కొల్లు రవీంద్ర, గంటా శ్రీనివాసరావు, ప్రత్తిపాటి పుల్లారావు, నక్కా ఆనందబాబు తదితరులతోపాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రభుత్వ ఉన్నతస్థాయి అధికారులు తదితరులు పాల్గొంటారు.

18, 19 తేదీల్లో ఎయు ప్రత్యేక కోర్సులకు కౌన్సెలింగ్

విశాఖపట్నం (ఎయు క్యాంపస్), ఆగస్టు 15, ప్రభాతవార్త: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రత్యేక ఫీజు కేటగిరీ, వివిధ డిప్లమో కోర్సుల్లో ప్రవేశాలకు తుది దశ అడ్మిషన్ల కౌన్సెలింగ్‌ను 18, 19వ తేదీలలో నిర్వహిస్తున్నట్టు వర్సిటీ అడ్మిషన్ల కేంద్రం డైరక్టర్ ఆచార్య కె.రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ కౌన్సెలింగ్‌ను ఎంబిఏ ఫుల్‌టైం వివిధ పీజీ డిప్లమో, డిప్లమో, ఫౌండేషన్ కోర్సులకు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. 18వ తేదీన ఎంబిఏ ఫుల్‌టైం (ప్రత్యేక ఫీజు కేటగిరీ), పలు విభాగాలలో పీజీ డిప్లమో కోర్సులకు కౌన్సెలింగ్ ను నిర్వహిస్తున్నామన్నారు. 19వ తేదీన రెండేళ్ల సాయంకాలం డిప్లమో కోర్సులకు, ఏడాది డిప్లమో కోర్సులకు, ఆరు నెలల డిప్లమో కోర్సులకు, పూనేకు చెందిన ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా సహకారంతో నిర్వహిస్తున్న 20 రోజుల కాలవ్యవధి గల ఫౌండేషన్ కోర్సులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. మరిన్ని వివరాలకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఆంధ్రాయూనివర్సిటీ.ఇడియు.ఇన్/ డిఓఎ, డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎయుడిఓఎ.ఇన్ లను పరిశీలించాల్సిందిగా ఆయన సూచించారు. ఈ అడ్మిషన్ల కౌన్సెలింగ్‌ను విశాఖపట్నంలోని పెదవాల్తేరు విజయనగర్ పాలెస్‌లో గల ఏయూ అడ్మిషన్ల కేంద్రంలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

శ్రీకృష్ణుని జీవితచరిత్ర మధురాతిమధురం

తిరుమలలో వైభవంగా కాళీయమర్ధన శ్రీకృష్ణుడికి అభిషేకం

తిరుమల, ఆగస్టు 15, ప్రభాతవార్త: ద్వాపరయుగంలో శ్రీకృష్ణపరమాత్మగా..కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామిగా ఇలా అనేక అవతారాల్లో భక్తులను కటాక్షిస్తూ ముక్తిని ప్రసాదిస్తున్న శ్రీకృష్ణుని జీవితచరిత్ర మధురాతిమధురమని తిరుమల శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇవో కోదండరామారావు తెలిపారు. మంచికి, మానవత్వానికి, స్వధర్మాచరణకు, కర్తవ్యనిర్వహణకు నిమగ్నమైన శ్రీకృష్ణపరమాత్మ ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతోవర్ధిల్లాలని ఆకాంక్షించినట్లు రమన చెప్పారు. గోకులాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని టిటిడి ఉద్యావనవిభాగం ఆధ్వర్యంలో తిరుమలలోని గోగర్భం ఉద్యానవనంలో వున్న కాళీయమర్ధనుడైన శ్రీకృష్ణుడి విగ్రహానికి మంగళవారం ఉదయం పాలు, పంచామృతం, పెరుగు, తెనే, నెయ్యి, చందనం, సుగంధద్రవ్యాలతో విశేష అభిషేకాదులు, పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీకృష్ణునికి తెల్లనినూతన వస్త్రాలు ధరింపజేసి వెన్నను నైవేద్యంగా సమర్పించారు. ఉద్యానవనంవిభాగం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం జరిగింది. స్థానిక భక్తులు ఉట్లోత్సవం వైభవంగా నిర్వహించి ఉట్లు కొట్టారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకుపాత్రులై ఆశీస్సులు పొందాలని డిప్యూటీ ఇవో కోదండరామారావు కోరారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఉద్యానవనవిభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయరంగానికి దీటుగా ఉద్యానరంగానికి ప్రాధాన్యత

- ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు



నర్సరీ ఎక్స్‌పోలో వివిధ జాతుల పూలమొక్కలను పరిశీలిస్తున్న మంత్రి యనమల రామకృష్ణుడు

విజయవాడ, ఆగస్టు 15, ప్రభాతవార్త: వ్యవసాయరంగానికి ధీటుగా ఉద్యానరంగానికి ప్రాధన్యత కల్పించడంతో రైతులకు ఆదాయం పెరగడంతో పాటు నాణ్యమైన ఉత్పత్తులు అందుబాటులోకి వస్తాయని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. నగరంలోని సిద్ధార్ధ హోటల్ మేనేజమెంట్ కాలేజీ ప్రాంగణంలో తొలిసారిగా రాష్ట్ర ఉద్యానశాఖ ఏర్పాటు చేసిన సేంద్రీయ, నర్సరీ ఎక్స్‌పో 2017ను మంగళవారం ఆర్థిక మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంతో పోల్చుకుంటే ఉద్యానరంగంలో ఇబ్బందులు తక్కువగా ఉంటుందని తెలిపారు. ఉద్యాన పంటలు పండించే రైతులకు ఖర్చు తక్కువ ఆదాయం ఎక్కువ వచ్చే అవకాశం ఉందన్నారు. ఆ దిశగా రైతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉద్యానశాఖపై ఉందన్నారు. వ్యవసాయరంగంలో ఇబ్బందులు ఎక్కువగా ఉంటాయని, దీనికి కారణం ప్రకృతిపై ఆధారపడటమేనన్నారు. అదే ఉద్యానరంగంలో పంటలు పండించడానికి, లాభాలు ఆర్జించడానికి రిస్క్ శాతం తక్కువగా ఉంటుందన్నారు. ప్రభుత్వం కూడా ఉద్యానరంగానికి చేయూతను ఇస్తుందని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నర్సరీ ఎక్స్‌పోలు నిర్వహించినా ఇంత పెద్ద స్థాయిలో విదేశాలలో నిర్వహించే ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్స్‌కు ధీటుగా నర్సరీ ఎక్స్‌పో ఏర్పాటు చేసిన అధికారులను అభినందించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మనం కూడా మారాలని, అప్పుడే ఏ పరిశ్రమకైనా మనుగడ ఉంటుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హార్టికల్చర్ అభివృద్ధికి రూ.1476కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. జాతీయ ఆదాయానికి 18నుంచి 19శాతం వరకు ఉద్యానశాఖ తోడ్పాటును అందిస్తుందని, 24శాతం వ్యవసాయ రంగం నుంచి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవనశాఖ కమిషనర్ చిరంజీవి చౌదరి, డిప్యూటీ డైరెక్టర్ జి హనుమంతురావు, సిఐఐ ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జ్యోతికుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

భక్తుల సేవలో టిటిడి ఉద్యోగులు మరింత పునరంకితం

జెఇవో శ్రీనివాసరాజు

తిరుమల, ఆగస్టు 15, ప్రభాతవార్త: కలియుగవైకుంఠం తిరుమలకు శ్రీవారి దర్శనార్థం విచ్చేస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరగడంతోబాటు టిటిడి కూడా విస్తృతంగా సేవలువిస్తరిస్తోందని తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు తెలిపారు. భక్తుల సంఖ్యకు తగ్గట్లు సిబ్బంది కూడా అపురూపంగా, నిజాయితీ, నిస్వార్థ సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఇదేరీతిలో భవిష్యత్తులో కూడా భక్తులకు సేవలందించడానికి పునరంకితమవుతామని అన్నారు. 71వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా మంగళవారం తిరుమలలోని గోకులం అతిథిగృహం ఆవరణలో స్వాతంత్రదినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా అందంగా ముస్తాబుచేసిన త్రివర్ణపతాకాన్ని జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో పలురకాలుగా చేసిన సేవల స్ఫూర్తితో టిటిడి ఎలాంటి కార్యక్రమాలనైనా...ఎక్కడ నిర్వహించినా సానుకూలదృక్పథంతో విజయవంతం చేస్తుందనే నమ్మకం కలిగించామన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన పోరాటయోధుల, సమరవీరుల, మహాత్ముల సేవలను పునరావలోకనం చేసుకుని విధులను నిర్వహించాలని జెఇవో శ్రీనివాసరాజు ఉద్బోధించారు. తిరుమలలో విధులు నిర్వహిస్తున్న వివిద విభాగాల సిబ్బంది కూడా అంకితభావంతో భక్తులకు సేవలందిస్తున్నారని అన్నారు. మరింత అంకితభాంతో సేవలు అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీఇవోలు హరీంధ్రనాద్, ఝాన్సీరాణి, ఎస్ఇ 2 రామచంద్రారెడ్డి ,విఎస్వో రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా
అసెంబ్లీలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద స్పీకర్ మధుసూధనాచారి తదితరులు









స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా సిఎం కెసిఆర్ నుంచి అవార్డులు అందుకుంటున్న సివిల్ సప్లై కమిషనర్ సివి ఆనంద్, అంజనీకుమార్, సుద్దాల అశోక్ తేజలు, అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పిస్తున్న కెసిఆర్

రాష్ట్రంలో నియంతృత్వ పాలన సాగుతోంది: కేంద్ర మంత్రి దత్తాత్రేయ

సెప్టెంబర్ 17న సంబరాలు

జరపకపోవడం బాధాకరం: రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు డా. లక్ష్మణ్



మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ చేస్తున్న కేంద్ర మంత్రి దత్తాత్రేయ, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు డా. లక్ష్మణ్, నాగం కిషన్‌రెడ్డి తదితరులు

హైదరాబాద్, ఆగష్టు 15 ప్రభాతవార్త: దేశానికి ఆగస్టు 15న స్వాతంత్ర్యం వస్తే..తెలంగాణకు సెప్టెంబర్ 17న వచ్చిందని..అయితే దురదృష్టవశాత్తు సెప్టెంబర్ 17న సంబరాలు జరుపుకునే అవకాశం లేకుండా చేశారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డా.కె. లక్ష్మణ్ పేర్కొన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో కేంద్ర కార్మికశాఖ మంత్రి బండారు దత్తాత్రేయ, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళాధర్‌రావు, సీనియర నాయకుడు నాగం జనార్ధర్‌రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ గత ప్రభుత్వాల తప్పిదాల వలన దేశంలో ఇప్పటికీ పేదరికం పోలేదని..తెలంగాణలో మజ్లిస్ హస్తాల్లో తెలంగాణ సర్కారు కూరుకుపోయిందని, దళితులపై దాడులు పెరిగాయని కుటుంబ పాలనలో తెలంగాణను బందీ చేశారని ఘాటుగా ఆరోపణలు చేశారు. తెలంగాణ విమోచన దినానికి అందరు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణలో సాగు, తాగునీటి కష్టాలు తీరలేదని, మద్యం మాత్రం ఏరులై పారుతోందని లక్ష్మణ్ విమర్శించారు. కేంద్రమంత్రి దత్తాత్రేయ మాట్లాడుతూ అవినీతి నిర్మూలన లక్ష్యంగా..ప్రధానమంత్రి నరేంద్రమోడీన పాలన కొనసాగుతోందన్నారు. తెలంగాణ నియంతృత్వ పాలన సాగుతోందని..దీనిని ప్రజాస్వామ్యయుతంగా ఎదుర్కొవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. కాగా ఈసందర్భంగా బిజెపి నాయకులు నవభారత సంకల్ప ప్రతిజ్ఞ చేశారు.

నదుల అనుసంధానంలో మేఘా రికార్డు

అనతికాలంలో మూడు ప్రాజెక్టులు

హైదరాబాద్, ఆగష్టు 15, ప్రభాతవార్త: హైదరాబాద్ కేంద్రంగా ఇన్‌ఫ్రా రంగంలో దేశ విదేశాల్లో పనులు చేపడుతూ అభివృద్ధి పథంలో సాగుతున్న ఎంఈఐఎల్(మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్) అనతికాంలోనే నదుల అనుసంధానంకు సంబంధించి మూడు ప్రాజెక్టులు పూర్తి చేసి తన రికార్డును తానే అదిగమించింది. మధ్యప్రదేశ్‌లోని నర్మదా-క్షిపర-సింహస్థ ప్రాజెక్టును తొలిసారిగా 2014లో పూర్తి చేయగా, పట్టిసీమ ప్రాజెక్టును అతితక్కువ కాలంలో పూర్తి చేసి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్ సాధించింది. తాజాగా గోదావరి-ఏలేరు నదుల అనుసంధానాన్ని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళ వారం లాంఛనంగా ప్రారంభించారు. తూర్పుగోదావరి జిల్ల సీతానగరం మండలంలోని పురుషోత్తపట్నం వద్ద మొదటి దశ పనులను ఎపి సిఎం రెండు మోటార్లను స్విచ్చాన్ చేసి ప్రారంభించి జాతికి అంకితం చేశారు. భారతదేశంలో ఇంతవరకు ఏ ఇన్‌ఫ్రా కంపెనీ సాధించిన ఘతనగా సంస్థ చేజిక్కించుకుంది. పురుషోత్తపట్నం ప్రాజెక్టు ఈ ఏడాది అక్టోబరు 29లోగా పూర్తి చేయాల్సి ఉండగా సింహాభాగం పూర్తయింది. మొదటి దశ 67శాతం పూర్తికావల్సి ఉండగా 45శాతం,రెండవ దశ 33శాతంకు గాను 23శాతం పూర్తయ్యాయి. ఈ ప్రాజెక్టుతో 2.15లక్షల ఎకరాలకు సాగునీరందించనున ఆను. ఈ ప్రాజెక్టు ప్రారంభోత్సవంలో మేఘా చైర్మన్ పిపిరెడ్డి, డైరెక్టర్ సిహెచ్ సుబ్బయ్య, సిజిఎం రంగరాజన్ తదితరులు పాల్గొన్నారు.

గరుడ బస్సులో మంటలు

డ్రైవర్ అప్రమత్తతతో తప్పిన ప్రమాదం

నిజామాబాద్, ఆగష్టు 15 ప్రభాతవార్త: నిజామాబాద్‌జిల్లా జక్రాన్‌పల్లి మండలం కేంద్రం వద్ద గరుడ ప్లస్ ఏసి బస్సుకు మంగళవారం సాయంత్రం కొద్దిలో ప్రమాదం తప్పింది. బస్సు వెనుక వైపు నుంచి మంటలు వస్తుండటాన్ని గమనించిన డ్రైవర్ అప్రమత్తమై వెంటనే నిలిపివేశారు. బస్సు రన్నింగ్‌లో ఉండగానే టైరుకు మంటలు అంటుకున్నాయి. దీంతో వెనుక టైరు పూర్తిగా కాలిపోయింది. ప్రయాణీకులు నీళ్లు చల్లి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ బస్సు 40 మంది ప్రయాణీకులతో ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ వైపు వెళుతోంది. ప్రమాదం తప్పడంతో ప్రయాణీకులు ఊపిరి పీల్చుకున్నారు. రాత్రి వేళలో ప్రమాదం జరిగితే పరిస్థితి ఏంటని ప్రయాణీకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

నిరంకుశ కెసిఆర్ ప్రభుత్వాన్ని మెడలు వంచి

పేదవాడికి న్యాయం జరిగే వరకు టిడిపి పోరాటం: టిడిపి అధ్యక్షుడు ఎల్.రమణ

హైదరాబాద్, ఆగష్టు 15 ప్రభాతవార్త: నిరంకుశ కెసిఆర్ ప్రభుత్వాన్ని మెడలువంచి పేదవాడికి న్యాయం జరిగే వరకు తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తుందని టిడిపి టిఎస్ అధ్యక్షులు ఎల్.రమణ ప్రకటించారు. 1983 నాటి పరిస్థితులే ఇప్పుడు తెలంగాణలో ఉన్నాయనీ, పనికి రానివారు పాలకులు కావడం వల్లే ఖమ్మంలో రైతులకు బేడీలు వేసిన సంఘటన మరువకముందే కేటిఆర్ నియోజకవర్గం సిరిసిల్ల నేరెళ్లలో జరిగిందని ఆయన పేర్కొన్నారు. మంగళవారం ఎన్టీఆర్‌భవన్‌లో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్రమంత్రి వైఎస్. చౌదరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పార్టీ అధ్యక్షుడు ఎల్.రమణ టిడిపి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రమణ మాట్లాడుతూ 70 ఏళ్ల స్వాతంత్ర్య దేశంలో వివిధ పార్టీలు పాలించినా పేదరిక నిర్మూలన అనుకున్నంతగా జరగడం లేదన్నారు. రాష్ట్రంలో అప్పులు పెరుగుతున్నా సంక్షేమం జరగడం లేదన్నారు. హైదరాబాద్‌లో మత ఘర్షణలను ఎన్టీఆర్, చంద్రబాబునాయుడులు ఉక్కుపాదంతో అణిచివేయడం వల్ల శాంతి పరిస్థితులు ఏర్పడి హైదరాబాద్ అభివృద్ధి జరిగిందన్నారు. నేడు ప్రపంచపటంలో హైదరాబాద్ ఉందంటే అది చంద్రబాబు నిరంతర కృషి ఫలితమేనని, అమెరికా అధ్యక్షులు ట్రంప్‌కుమార్తె హైదరాబాద్ వస్తున్నారంటే దానికి చంద్రబాబు, టిడిపి చేసిన అభివృద్దే కారణమని రమణ స్పష్టం చేశారు. కేంద్రమంతి వై.ఎస్.చౌదరి మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో టిడిపి బడుగు, బలహీనవర్గాల కోసం అనేక కార్యక్రమాలు అమలు చేసిందన్నారు. చంద్రబాబు పార్టీని సొంతబిడ్డలా చూసుకుంటూ అనేక సవాళ్లన ఎదుర్కొని నేడు ఏపి సిఎంగా ఉన్నారన్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ గత పాలకులకంటే నేటి ప్రభుత్వం పేదలను హింసిస్తుందన్నారు. కేసిఆర్ విముక్త తెలంగాణను తీసుకరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంకా ఈసమావేశంలో పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు మోత్కుపల్లి నర్సింహులు, రావుల చంద్రశేఖర్‌రెడ్డి, జాతీయ అధికార ప్రతినిధి అరవింద్‌కుమార్‌గౌడ్, తెలుగు మహిళా అధ్యక్షురాలు బండ్రు శోభారాణి మాట్లాడగా..నాయకులు నామా నాగేశ్వరరావు, అమర్‌నాథ్‌బాబు, దయాకర్‌రెడ్డి, బుచ్చిలింగం, తదితరులు పాల్గొన్నారు.

పోలీసు విభాగాల్లో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

హైదరాబాద్, ఆగష్టు 15, ప్రభాతవార్త: హైదరాబాద్‌లోని అన్ని పోలీసు విభాగాల్లో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా జరిగాయి. డిజిపి కార్యాలయంతో పాటు హైదరాబాద్ పోలీసు కమిషనర్ కార్యాలయం సహా అన్ని చోట్ల స్వాతంత్ర వేడుకలను అక్కడి అధికారులు ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. డిజిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పోలీసు సంక్షేమ విభాగం ఐజి డా.సౌమ్యా మిశ్రా జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో డిజిపి కార్యాలయ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. బంజారాహిల్స్‌లోగల ఎసిబి హెడ్ క్వార్టర్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఎసిబి చీఫ్ డా. జె.పూర్ణచంద్రరావు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో ఎసిబి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం అదే ప్రాంతంలోని పాఠశాలల విద్యార్థులకు ఎసిబి అధికారులు పుస్తకాలను అందించారు. బషీర్‌బాగ్‌లోని నగర పోలీసు కమిషనర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎడిఓ పార్థివరెడ్డి జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు. కాగా చంచల్‌గూడ జైళ్ల శాఖ కార్యాలయంలో జరిగిన మరో కార్యక్రమంలో జైళ్ల శాఖ డిజి వి.కె.సింగ్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ల కార్యాలయాల్లో కూడా పంద్రాగస్టు వేడుకలు ఘనంగా జరిగాయి. అబ్కారీ శాఖ కార్యాలయంలో జండా ఎగుర వేసిన చంద్రవదన్ కాగా నాంపల్లిలోని అబ్కారీ శాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎక్సైజ్ కమిషనర్ చంద్రవదన్ జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్‌తో పాటు పలువురు అబ్కారీ అధికారులు పాల్గొన్నారు.

నేటికీ అమలు కాని ప్రాథమిక హక్కులు: చాడ



మంగళవారం హైదరాబాద్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న చాడ, తదితరులు

హైదరాబాద్, ఆగష్టు 15, ప్రభాతవార్త: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సీపీఐ రాష్ట్రకార్యాలయం ముఖ్దూం భవన్‌లో రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్యం సిద్ధించి 70 ఏళ్లు పూర్తి చేసుకున్నా ఇప్పటి వరకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులైన తిండి, ఇల్లు, గుడ్డ అమలు కావడం లేదన్నారు. విద్య, వైద్య సదుపాయాలకు నోచుకోకపోవడం సిగ్గుచేటన్నారు. దేశంలో అనేక కుంభకోణాలకు నిలయంగా మారడంతో పాటు కార్పొరేటీకరణ. భూ, డ్రగ్స్, ఇసుక మాఫియాలు పుట్టుకరావడం ఈ వ్యవస్థకు నిదర్శనమన్నారు. నూటికి 60 శాతం మంది ప్రజలకు ప్రధాన వృత్తి గా ఉన్న వ్యవసాయం సంక్షోభంలోకి కూరుకుపోయిందన్నారు. రైతుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతున్నా... పాలకులకు చీమకుట్టినట్లు కూడా లేదని దుయ్యబట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. లౌకిక వ్యవస్థ నేడు ప్రమాదపుటంచుల్లో ఉన్నదన్నారు. ఇలాంటి తరుణంలో ప్రజలను చైతన్యం పరిచేందుకు ప్రతి పౌరుడు నడుం బిగించాలన్నారు. అందుకు కమ్యూనిస్టు శ్రేణులు ప్రజలతో మమేకం కావాలన్నారు. స్వాతంత్ర్య ఫలాలు ప్రజలకు అందే వరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో నాయకులు ఈర్ల నరసింహా, మల్లెపల్లి ఆదిరెడ్డి, పశ్య పద్మ, ఎన్.బాలమ ల్లేష్, లక్ష్మి నారాయణ, పల్లె నరసింహా, ఉప్పలయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

జైళ్లశాఖలో ఘనంగా స్వాతంత్ర్య సంబరాలు



మంగళవారం హైదరాబాద్‌లో జైలర్ శ్రీమాన్‌రెడ్డికి ప్రశంసాపత్రం అందజేస్తున్న డిజి వికెసింగ్

హైదరాబాద్ (సైదాబాద్), ఆగష్టు 15, ప్రభాతవార్త: జైళ్లశాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. చంచల్‌గూడలోని సికా మైదానంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జైళ్ల శాఖ డిజి వికె.సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఆయన సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా డిజి మాట్లాడుతూ జైళ్ల శాఖలో 1000 ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణా జైళ్ల శాఖను అవినీతి రహితంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. కాగా జైలులోని ఖైదీలు కూడా పెరేడ్‌లో పాల్గొన్నారు. విధి నిర్వాహణలో ప్రతిభను కనబర్చిన జైలర్ శ్రీమాన్‌రెడ్డి, మహిళా జైలు ఛీఫ్ హెడ్ వార్డర్ ప్రమీలా భాయిలకు పెరేడ్ అనంతరం డిజి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐజి ఎ.నర్సింహ, జైలు సూరింటెండెంట్లు బి.సైదయ్య, బషీరాబేగం తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 7, రికార్డు స్థాయిలో 9397మెగావాట్లు

స్వాతంత్ర వేడుకల్లో టిఎస్‌ఎస్‌పిడిసిఎల్ సిఎండి రఘుమారెడ్డి

హైదరాబాద్, ఆగష్టు 15 ప్రభాతవార్త: దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ప్రధాన కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిఎస్‌ఎస్‌పిడిసిఎల్ సిఎండి రఘుమారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. డైరెక్టర్లు టి.శ్రీనివాస్, జె.శ్రీనివాస్‌రెడ్డి, కమాలుద్దీన్ తదితరులు పాల్గొని మహనీయుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రఘుమారెడ్డి మాట్లాడుతూ మొట్టమొదటి సారిగా రాష్ట్రంలో ఆగస్టు 7న రికార్డు స్థాయిలో 9397మెగావాట్ల గరిష్ట డిమాండ్‌కు చేరుకున్నదని అయినా ఎలాంటి అవాంతరాలు లేకుండా విద్యుత్ సరఫరా అందించగలిగామని తెలిపారు. రూ.336కోట్ల వ్యయంతో దీన్‌దయాల్ గ్రామీణ విద్యుదీకరణ యోజనలో భాగంగా 2,85,240 కుటుంబాలకు రూ.125తో సర్వీసును మంజూరు చేసే కార్యక్రమాన్ని చేపట్టామని, అక్టోబరు 2018వరకు దానిని పూర్తి చేస్తామని అన్నారు. వ్యవసాయానికి 24గంటల విద్యుత్, మిషన్ భగీరథ ప్రాజెక్టులను విజయవంతం చేయడంలో విద్యుత్ సంస్థల పాత్ర ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా టెక్నికల్ డైరెక్టర్లు టి.శ్రీనివాస్, జె.శ్రీనివాస్‌రెడ్డిలను ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో టిఎస్‌ఎస్‌పిడిసిఎల్ సిజిఎంలు, సూపరింటెండెంట్ ఇంజనీర్లు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దేశాన్ని ఆర్థికశక్తిగా చేసిన ఘనత కాంగ్రెస్‌దే

హక్కులు కాలరాస్తున్న సర్కార్: పిసిసి చీఫ్ ఉత్తమ్



మంగళవారం గాంధీభవన్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న పిసిసి చీఫ్ ఉత్తమ్, పొన్నాల, షబ్బీర్ అలీ, అంజన్‌కుమార్, దానం నాగేందర్, తదితరులు

హైదరాబాద్, ఆగష్టు 15 ప్రభాతవార్త: 70ఏళ్ల స్వాతంత్ర చరిత్రలో కాంగ్రెస్ పాలకులు దేశాన్ని ప్రపంచంలో బలమైన శక్తిగా నిలబెట్టిందని, అయితే నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల హక్కులను కాలరాస్తున్నా యని పిసిసి అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం గాంధీభవన్‌లో 71వ స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. బ్రిటీష్ పాలన కింద బానిస జీవనం గడుపుతున్న దేశ ప్రజలకు స్వాతంత్ర్య ఫలాలను అందించేందుకు కాంగ్రెస్ నేతలు తమ ప్రాణాలను అర్పించారని, జైలు జీవితాలను అనుభవించారని గుర్తు చేశారు. 70ఏళ్ల చరిత్రలో కాంగ్రెస్ పార్టీ దేశాన్ని అభివృద్ధి చేయడంలో విశేష కృషి చేసిందని కొనియాడారు. హరిత విప్లవం దావరా తినడానికి తిండిలేని దుర్భర దారిద్రం నుంచి ప్రపంచ దేశాలకు ఆహార ధాన్యాలను ఎగుమతి చేసే స్థాయికి తీసుకువచ్చిందన్నారు. గుండు సూది తయారు చేయలేని పరిస్థితి నుంచి పారిశ్రామిక ప్రగతి ద్వారా చంద్రయాన్ దిశగా పురోగతి సాధించడంతోపాటు అతిపెద్ద ఆర్థికశక్తిగా ఎదగడానికి కాంగ్రెస్ పాలకుల సంస్కరణలే కారణమని వివరించారు. నేడు దేశంలో రాష్ట్రంలో, దేశంలో నిర్భందం అణచివేత కొనసాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగ బద్దంగా దళితులు, మైనార్టీలు, బలహీనవర్గాల ప్రజలకు ఉన్న హక్కులను పాలకులు కాలరాస్తున్నారని విమర్శించారు. ప్రజలు ఏం తినాలో, ఏబట్టలు వేసుకోవాల, ఎవరిని పూజించాలో పాలకులే నిర్ణయిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో పాలకులు పోలీసులతో నిర్భంద కాండ కొనసాగిస్తున్నారని ఆరోపించారు, పేద వర్గాల నుంచి బలవంతంగా భూములు లాక్కొంటున్నారని, ఇసుక మాఫియాను నివారించమంటే చితకబాది కేసులు పెడుతున్నారని విమిర్శంచారు. స్వాతంత్ర్య పోరాటాల స్పూర్తిగా పాలకులపై పోరాటాలను కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎల్పీనేత జానారెడ్డి, మండలి విపక్షనేత షబ్బీర్‌అలీ, ఎంపి నంది ఎల్లయ్య, మాజీ పిసిసి అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, పార్టీ విప్, ఎమ్మెల్యే ఎస్ఎ సంపత్‌కుమార్, ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, మాజీ మంత్రి దానం నాగేందర్, టిపిసిసి కోశాధికారి గూడురు నారాయణరెడ్డి, మాజీ ఎంపి అంజన్‌కుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విహెచ్‌ను పరామర్శించిన జానా, షబ్బీర్‌అలీ, మందకృష్ణ



మంగళవారం విహెచ్‌ను పరామర్శిస్తున్న జానా, షబ్బీర్ అలీ

హైదరాబాద్, ఆగష్టు 15 ప్రభాతవార్త: ఎఐసిసి కార్యదర్శి, మాజీ ఎంపి వి.హనుమంతరావును తెలంగాణ శాసనసభ ప్రతిపక్షనేత కె.జానారెడ్డి మంగళవారం పరామర్శించారు. హనుమంతరావు గత నాలుగు రోజులుగా తీవ్రమైన జ్వరంతో బాదపడుతున్నారు. జానారెడ్డి, మండలి విపక్షనేత షబ్బీర్ అలీ విహెచ్ నివాసానికి వెళ్లి ఆయన బాగోగులు తెలుసుకున్నారు. విహెచ్ వెంటనే కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎంఆర్‌పిఎస్ నేత మందకృష్ణమాదిగ తదితరులు విహెచ్‌ను పరామర్శించారు.

క్రమంగా లాభాల బాటలో పయనిస్తున్న ఆర్టీసి

హైదరాబాద్, ఆగష్టు 15, ప్రభాతవార్త: టిఎస్‌ఆర్టీసీ క్రమంగా లాభాల బాటలో పయనిస్తుందని ఆసంస్థ చైర్మన్ సోమారపు సత్యనారాయణ తెలిపారు. ప్రజాసేవే పరమావధిగా సేవలందిస్తున్న సంస్థ ఆర్థిక పరిపుష్టికి అందరూ తోడ్పాటునందించాలని ఆయన కోరారు. టిఎస్‌ఆర్టీసీకి ఇప్పటికే దేశంలో మంచి గుర్తింపు ఉందని, ఈసంస్థలో తాను చైర్మన్‌గా, ఎండిగా జివి. రమణారావు ఉన్నందుకు గర్వంగా ఉంద న్నారు. మంగళవారం బస్‌భవన్‌లో ఘనంగా జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడకలో చైర్మన్ జాతీయజెండాను ఎగురవేసి అనంతరం అధ్యక్షులతోపాటు ఎండి గౌరవందనం స్వీకరించారు. ఈసందర్భంగా సోమారపు మాట్లాడుతూ ఆక్యుపెన్సీ రేషియో పెంచడంతోపాటు ఎప్పటికప్పుడు బస్సుల పనితీరు పరిశీలిస్తున్న ప్రజారవాణా సౌకర్యాలను మెరుగుపరిచేందుకు నూతన టెక్నాలజీని ఉపయోగించడం జరుగుతుందన్నారు. సిఎం కేసిఆర్ సాయంతో 1400 బస్సులకుగాను 804 స్పెషల్‌బస్సులు, 110 మినీబస్సులు కొనుగోలు చేసిన ఈవిషయానిక్న గుర్తు చేశారు. బస్సుల బాడీ యూనిట్ మూసివేస్తున్నటు వదంతులు వస్తున్న సమయంలో ఆయూనిట్‌ను పునరుద్దరణ చేసి ఇప్పటికే సగటున నెలకు 23 బస్సులు బాడీలను తయారుచేస్తూ నెలకు 50 బస్సులు తయారు చేసే సామర్థ్యాన్ని పెంచేదిశగా ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు. దాదాపు రూ.400 కోట్లు పల్లెవెలుగు బస్సుల ద్వారా జీహెచ్‌ఎంసి బస్సుల ద్వారా రూ.400 కోఉట్ల నష్టం వస్తున్నా ప్రజా అవసరాలకు అనుగుణంగా పల్లెవెలుగు బస్సులను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. టిఎస్‌ఆర్టీసీ ఎండి రమణారావు మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలితంగా సాధించుకున్న మన స్వాతంత్ర్య భారతదేశంలో ప్రతి భారతీయ పౌరుడు జాతి పురోభివృద్దికి తోడ్పాటు నందించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఇడిలు, ఉన్నతాధికారులు, యూనియన్ ప్రతినిధులు నాయకులు, ఉద్యోగులు సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

22నుంచి కాళేశ్వరంపై ప్రజాభిప్రాయ సేకరణ

హైదరాబాద్ ఆగష్టు 15, ప్రభాతవార్త: కాళేశ్వరం ప్రాజెక్టువల్ల పడే పర్యావరణంపై పడే ప్రభావంపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈ నెల 22నుంచి ప్రభావిత గ్రామాల్లో ప్రజాభిప్రాయ సేకరణ జరపనుంది. పర్యావరణ అనుమతులు పొందాలంటే పర్యావరణ ప్రభావ ముదింపు(ఇఎంఎ), పర్యావరణ ప్రభావ నిర్వహణ ప్రణాళిక(ఇఎంపి) తప్పనిసరిగా చేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణ చేసి ఆవివరాలను కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖలకు అందచేయాలి. దీని కోసం ఈ నెల 22 నుంచి 26వరకు కాళేశ్వరం ప్రభావిత ప్రాంతాల్లో ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతున్నారు. మొత్తం 15జిల్లాల్లో కాళేశ్వరం ముంపు ప్రాంతాలున్నాయి. భూసేకరణ అవసరమైన ప్రాంతాల్లో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనున్నారు. 23న పెద్దపల్లి, కామారెడ్డి, సంగారెడ్డి, నల్గొండ, 24న నిర్మల్, జగిత్యాల, మెదక్, 25న భూపాలపల్లి, మంచిర్యాల, సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల్లో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనున్నారు.

నాజూకు మీ సొంతమవ్వాలంటే..!

ఏ మాత్రం శారీరక శ్రమ చేయకుండా, భోజన నియమాలు పాటించకుండా లావెక్కి, బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారూ, ఎలా తగ్గాలా అని మదనపడుతున్న వారూ మనచుట్టూ ఎంతో మంది కనబడుతున్నారు. కూర్చుని బాధపడితే లావు తగ్గరు కదా. సరైన పోషణ, క్రమం తప్పని వ్యాయామం ఈ రెండు అలవర్చుకుంటే నాజూకైన శరీరం మీ సొంతమవడం ఖాయం. అదెలాగో తెలుసుకుందాం.

వారసత్వపు లావు

శరీరాకృతిలో జన్యువులు కీలకపాత్ర పోషిస్తాయి. మీ అమ్మో, అమ్మమ్మో, మేనత్తో లావుగా ఉందంటే ఆ వారసత్వం మీకు సంక్రమించే అవకాశం లేకపోలేదు. అంత మాత్రాన నిరాశ చెందాల్సిన పనిలేదు. ఎంత జన్యువులు మీ ఆకారాన్ని నిర్దేశించినా, మీరు తినే ఆహారం అందుకు దోహదపడేదైతేనే లావు అవుతారు. ఇంకా సూటిగా చెప్పాలంటే జన్యువులు కాదు, మీ ఆహారమే మీ బరువును నిర్దేశిస్తుంది. మీ స్నేహితులు, అంతెందుకు మీ చెల్లెలో, తమ్ముడో కూడా ఎంత భోజనం లాగించినా సన్నగానే ఉండొచ్చు. వారికి అలాంటి జన్యువులు అందాయనుకోవాలి. వాళ్లను చూసి ఈర్ష్య పడితే లాభం లేదు. మంచి ఆహార నియమాలు, క్రమం తప్పని వ్యాయామం పాటిస్తే ఏ జన్యువులూ మీరు సన్నబడకుండా ఆపలేవు.

ఓ పూట తిండి మానేస్తే బరువు తగ్గుతానా?

పెద్దగా ప్రయోజనం ఉండదు. మన మెదడు మహా తెలివైంది. భోజనం చెయ్యకపోతే, కేలరీలు నెమ్మదిగా ఖర్చు చెయ్యాలంటూ శరీరానికి వెంటనే సంకేతం పంపుతుంది. ఫలితంగా జీవక్రియ మందగించి కేలరీలు ఖర్చయ్యే రేటు తగ్గుతుంది. పైగా ఒక పూట భోజనం మానేసినప్పుడు సహజంగానే రెండోపూట నాలుగు ముద్దలు ఎక్కువ తింటారు. మొత్తంమీద లెక్క సరిపోతుంది. అంటే మానేసిన కష్టమే తప్ప లాభం పెద్దగా ఉండదన్నమాట. లావు తగ్గాలనుకునేవాళ్లు గుర్తించాల్సింది ఏమిటంటే ఒంట్లోకి చేరే కేలరీలను తగ్గించుకోవాలి. అంతేగాని పూర్తిగా ఆపేయకూడదు. అలాగే భోజనానికీ, భోజనానికీ మధ్య విరామం ఐదు గంటలకు మించకుండా చూసుకోవాలి. లేదంటే జీవక్రియ మందగిస్తుంది. మంచి డైట్ లక్షణం ఏమిటంటే, ఎక్కువమొత్తాన్ని ఒకేసారి తినడం కంటే, తక్కువ మొత్తాన్ని ఎక్కువసార్లు భుజించడం.

భోజనంతో పళ్లు తింటే ఫలితం ఉంటుందా

ఇది కొంత వాస్తవమే. రక్తంలోని ఇన్సులిన్ స్థాయిని ద్రాక్ష తగ్గిస్తుంది. దాంతో ఆకలి వేయదు. మనకు తెలియకుండానే సాధారణం కంటే తక్కువగా భుజిస్తాం. రోజువారీ ఆహారంతో పాటు ద్రాక్ష తీసుకుంటే, మూడు నెలల్లో సగటున కిలోన్నర, అత్యధికంగా నాలుగు కిలోల బరువు తగ్గే అవకాశముందని బ్రిటన్‌లో జరిగిన పరిశోధనలు చెబుతున్నాయి.

బరువు తగ్గే మరికొన్ని చిట్కాలు

◆ మంచినీళ్లను బాగా చల్లగా తాగే అలవాటు చేసుకోండి. రోజుకు రెండు లీటర్లు తాగినా 80- 100 కేలరీలు ఖర్చవుతాయి. ఎందుకంటే నీళ్ల వల్ల చల్లబడిన శరీరం తన ఉష్ణోగ్రతను సాధారణస్థితికి తెచ్చుకోవడానికి ఎక్కువ కేలరీలు విడుదల చేయాల్సి ఉంటుంది. అలాగే మమూలు టీ స్థానంలో గ్రీన్ టీ అలవాటు చేసుకుంటే అందులోని సూపర్ న్యూట్రియెంట్స్ కేలరీలను కరిగిస్తాయి. రోజుకు ఐదు కప్పులు తాగారంటే 80 కేలరీలు మైనస్ అయినట్టే. ఏమాత్రం పాల ఉత్పత్తులు తీసుకోని వారి కంటే తక్కువ కొవ్వుండే పాలు, వాటి ఉత్పత్తులు అధికంగా తీసుకునేవారికి కేలరీలు ఎక్కువ ఖర్చవుతాయి. వారి కేలరీల ఇన్‌టేక్ ఒకే మొత్తంలో ఉన్నప్పటికీ. ఇంకో పద్ధతి ఏమిటంటే సలాడ్స్‌తో భోజనం ప్రారంభించడం. అదీ ఎవరో తరుముతున్నారన్నట్టుగా కాకుండా నెమ్మదిగా భుజించడం. ఆహారం అందింది అని మెదడులో రిజిస్టర్ కావడానికి పట్టే మ్యాజిక్ టైమ్ 20 నిమిషాలు. సలాడ్ తినడం ప్రారంభించి సాధారణ భోజనంలోకి వెళ్తే ఆ సమయం కాగానే ఇక చాలు అని సంకేతం అందడం మొదలవుతుంది. దీంతో కావాల్సినదానికంటే తక్కువ తింటాం. అయితే లావు తగ్గడానికి ఇవే మార్గాలు కాదు.

వ్యాయామం తప్పనిసరి



ఒక్కరోజు కూడా వ్యాయామానికి వెళ్లకుండా కేవలం మంచి ఆహారం భుజిస్తూ లావు తగ్గే అవకాశాలున్నాయి. అయితే పోషణ, వ్యాయామం, రెంటినీ సమన్వయం చేసుకోవడం మంచిది. ఎందుకంటే కసరత్తు జీవక్రియను వేగవంతం చేసి ఒంట్లో పోగుపడిన కేలరీలను ఖర్చు చేయిస్తుంది.

పైగా వ్యాయామంతో ఏర్పడిన కండ జీవక్రియ పరంగా చురుకుగా ఉంటుంది. దానికి ఇంధనం కావాలి కాబట్టి నిరంతరం కేలరీలను కరిగిస్తూ ఉంటుంది. అందుకే వ్యాయామానికి అంత ప్రాధాన్యం ఉందని చెప్పేది. వాకింగ్, జాగింగ్, సైక్లింగ్, స్విమ్మింగ్, ట్రెడ్‌మిల్ ఇలాంటివన్నీ మంచి సాధనాలే. ❐

పోషకాల సలాడ్స్

రుచి



కొంతమందికి అన్నం అంటే ఎక్కువ ఆసక్తి ఉండదు. వాళ్లకు తక్కువగా తినాలనిపిస్తుంది. కాని ఆకలిగానే ఉంటుంది. అలాగని ఏ పండ్లరసాలో, మజ్జిగో తీసుకున్నా ఆకలి తీరని పరిస్థితి. మరేమిటి పరిష్కారం అంటారా? కొన్ని రకాల కూరగాయలకు, మరికొన్ని రకాల పదార్థాలు కలిసి నోరూరించే సలాడ్లు అప్పటికప్పుడు చేసుకుని తింటే ఆకలి తీరుతుంది. కేలరీల సమస్య ఉండదు. ఆరోగ్యానికి ఎంతో మంచిది కూడా...

శనగలతో...

కావలసినవి

- వంకాయ-ఒకటి
- ఉడికించిన శనగలు-రెండు టేబుల్‌స్పూన్లు
- సన్నగా తరిగిన ఉల్లిపాయ-ఒక టేబుల్‌స్పూన్ చొప్పున
- టమాట ముక్కలు-టేబుల్ స్పూన్‌చొప్పున
- ఆలివ్ నూనె-టేబుల్‌స్పూన్
- పచ్చిమిర్చి-ఒకటి
- కొత్తిమీర తరుగు-ఒక టేబుల్‌స్పూన్
- ఉప్పు-తగినంత
- నిమ్మరసం-ఒక టేబుల్‌స్పూన్
- కారం-చెంచా
- పచ్చిమిర్చి సాస్-కొద్దిగా

తయారుచేసే విధానం

వంకాయను ముందుగా పొయ్యిమీద పెట్టి కాల్చాలి. ఆ తరువాత పొట్టు తీసేసి ముక్కల్లా చేసుకోవాలి. ఓ గిన్నెలో ఆలివ్‌నూనె, నిమ్మరసం, ఉప్పు, సగం చొప్పున ఉల్లిపాయ, టమాట ముక్కలు, కొత్తిమీర తరుగు తీసుకోవాలి. వీటిలో ఉడికించిన శనగలు, పచ్చిమిర్చి సాస్, వంకాయ ముక్కలు వేసి బాగా కలపాలి. పైన సన్నగా తరిగిన పచ్చిమిర్చి ముక్కలు, కారం, మిగిలిన ఉల్లిపాయ, టమాట ముక్కలు వేస్తే సరిపోతుంది.

కాలీఫ్లవర్‌తో...

కావలసినవి

- కాలీఫ్లవర్ పువ్వులు-అరకప్పు
- ఉప్పు-తగినంత
- మిరియాలపొడి- చెంచా
- ఆలివ్‌నూనె-ఒక టేబుల్‌స్పూన్
- చిల్లీసాస్-అరచెంచా
- ఎండబెట్టిన పుదీనా ఆకులపొడి-పావు చెంచా

తయారుచేసే విధానం

కాలీఫ్లవర్ ముక్కలు మునిగేలా నీళ్లు పోసి పొయ్యిమీద పెట్టి ఐదు నిమిషాలు కాగానే దింపేయాలి.

నీళ్లు వంపేసి, కాలీఫ్లవర్ ముక్కల్ని ఓ గిన్నెలోకి తీసుకుని ఉప్పు, మిరియాలపొడి, చిల్లీసాస్, ఎండబెట్టిన పుదీనా ఆకుల పొడివేసి బాగా కలపాలి. ఈ ముక్కలన్నింటిపై పడేలా ఆలివ్‌నూనె వేయాలి. ఈ సలాడ్ చాలా రుచిగా ఉంటుంది.

గ్రీన్‌సలాడ్...

కావలసినవి

- కీరదోస ముక్కలు-అరకప్పు
- లెట్యూస్ లేదా క్యాబేజీ ఆకులు-రెండు
- టమాట, క్యాప్సికం, ఉల్లిపాయ ముక్కలు-పావుకప్పు చొప్పున
- ఆలివ్‌లు-ఐదారు
- తేనె-చెంచా
- పుదీనా ఆకులు-రెండు, మూడు
- నిమ్మరసం-చెంచా
- ఎండుమిర్చి గింజలు-అరచెంచా
- ఆలివ్ నూనె-ఒక టేబుల్‌స్పూన్
- పనీర్ ముక్కలు-ఐదు లేక ఆరు
- ఎండబెట్టిన పుదీనా ఆకులపొడి-చెంచా
- ఉప్పు-తగినంత
- మిరియాలపొడి-కొద్దిగా

తయారుచేసే విధానం

కూరగాయ ముక్కలన్నింటినీ వెడల్పాటి గిన్నెలో తీసుకోవాలి. ఆ తరువాత మరో గిన్నెలో ఆలివ్‌నూనె, పుదీనా ఆకులపొడి తేనె నిమ్మరసం ఎండుమిర్చి గింజలు ఉప్పు, మిరియాల పొడివేసుకుని బాగా కలిపితే సలాడ్ డ్రెసింగ్ తయారవుతుంది.

ఇప్పుడు కూరగాయ ముక్కలు, ఆలివ్‌లు, పుదీనా ఆకుల్ని తీసుకుని లెట్యూస్ లేదా క్యాబేజీ ఆకుమీద సర్ది, పనీర్ ముక్కలు కూడా వేసేయాలి. దీన్ని సలాడ్ డ్రెసింగ్‌తో కలిపి వడ్డించాలి.

కేరట్‌తో...

కావలసినవి

- కేరట్లు-రెండు, కొత్తిమీర-కట్ట
- ఆలివ్‌నూనె-రెండు చెంచాలు
- నిమ్మరసం-చెంచా
- ఉప్పు, మిరియాలపొడి-తగినంత
- వేయించిన పిస్తా పలుకులు-ఒక టేబుల్‌స్పూన్
- కమలాఫలం గుజ్జు-రెండు టేబుల్‌స్పూన్లు
- అరెగానో-అరచెంచా

తయారుచేసే విధానం

కేరట్లను సన్నగా, పొడుగ్గా తరగాలి. కొత్తిమీరను కూడా సన్నగా తరిగి పెట్టుకోవాలి. ఓ గిన్నెలో ఆలివ్‌నూనె, మిరియాలపొడి, నిమ్మ రసం, ఉప్పు, అరెగానో తీసుకుని బాగా కలపాలి. అందులో కేరట్ ముక్కలు కూడా వేయాలి.

ఈ సలాడ్‌ను పళ్లెంలోకి తీసుకుని పైన కమలాఫలం గుజ్జు కొత్తిమీర తరుగు, పిస్తా పలుకులూ అలంకరిస్తే సరిపోతుంది. నోరూరించే కేరట్ సలాడ్ సిద్ధం. ❐



కానుక

◆ దాల్చిన చెక్క, పసుపు, జాపత్రి, లవం గాలు వీటన్నిటినీ సమానంగా తీసుకుని బాగా నూరి పూటకు పావుస్పూను చొప్పున వీటి చూర్ణాన్ని తేనెతో కలిపి రోజూ రెండుపూటలా తింటే జలుబు నాలుగురోజుల్లో తగ్గిపోతుంది.

◆ పటికబెల్లపు పొడి, పసుపు రెండింటినీ సమానంగా తీసుకుని కలిపి నిప్పుల మీద వేసి అందులో నుండి వచ్చే పొగను పీలుస్తుంటే జలుబు రెండు, మూడు రోజుల్లో తగ్గిపోతుంది.

◆ దాల్చిన చెక్క, పసుపు, జాపత్రి, లవం గాలు వీటన్నిటినీ సమానంగా తీసుకుని బాగా నూరి పూటకు పావుస్పూను చొప్పున వీటి చూర్ణాన్ని తేనెతో కలిపి రోజూ రెండుపూటలా తింటే జలుబు నాలుగురోజుల్లో తగ్గిపోతుంది.

◆ పటికబెల్లపు పొడి, పసుపు రెండింటినీ సమానంగా తీసుకుని కలిపి నిప్పుల మీద వేసి అందులో నుండి వచ్చే పొగను పీలుస్తుంటే జలుబు మూడు రోజుల్లో తగ్గిపోతుంది. ❐

నిదానంగా జుట్టును ఆరబెట్టండి



నిగనిగలాడే ఒత్తయిన నల్లని కురులు మీ సొంతం కావాలనుకుంటున్నారా? ఈకింది చిట్కాలు పాటించండి.

✧ రోజులో వీలైనంతగా పరిశుభ్రమైన నీరు తాగాలి. అంటే రోజుకు కనీసం 12 నుండి 14గ్లాసులు తాగితే శిరోజాలకే కాదు అన్ని విధాలా ఆరోగ్యానికి మంచిది.

✧ కొవ్వు తక్కువుండే పాలు, పాల ఉత్పత్తులు, నట్స్, పచ్చని ఆకుకూరలు, కూరగాయలు మీరు రోజూ తీసుకునే ఆహారంలో ఉండేలా చూసుకోండి.

✧ తలస్నానానికి ముందు కొబ్బరినూనెను గోరువెచ్చగా వేడిచేసి శిరోజాలకు పట్టించాలి. ఇందువల్ల శిరోజాలకు చక్కని మెరుపు, నునుపు వస్తుంది.

✧ తలస్నానం వీలైనంత వేగంగానే ముగించి శిరోజాలను ఆరబెట్టుకోండి.

గంటల తరబడి జుట్టును తడిగానే ఉంచేయడం మంచిది కాదు.

✧ శిరోజాలకు రంగులు వేసే అలవాటుకు ఎంత దూరంగా ఉంటే అంతమంచిది. ఎందువల్లనంటే రంగులలోని రసాయనాల వలన 20శాతం జుట్టు కోల్పోతారు.

✧ హడావుడి సమయాల్లో జుట్టును ఆరబెట్టుకోవడానికి డ్రయ్యర్లను వాడటం పరిపాటి. ఇలా డ్రయ్యర్లతో జుట్టు ఆరబెట్టుకోవడం వల్ల జుట్టులో పగుళ్లు ఏర్పడటం, బలహీనపడి రాలిపోవడం జరుగుతుంది.

✧ పళ్లు దగ్గరగా ఉండి మొనదేలిన దువ్వెనలను ఉపయోగించకూడదు. దీనివల్ల జుట్టు చివర్ల చిట్లిపోవడమే కాకుండా, మొదళ్ల భాగంలో ఉండే సున్నితమైన భాగంలోని చర్మం దెబ్బతినే అవకాశం ఉంది. పళ్లు దూరంగా ఉండే దువ్వెనలను మాత్రమే వాడాలి. ❐

టైమ్ సెన్స్

అమ్మాయిలు ఏ పనికి ఎంతెంత టైం కేటాయిస్తారో ఆ పనులకు సగటున ఏడాదిలో ఎంతకాలం కరిగిపోతుందో తెలుసా...? వంటి అంశాలపై జరిగిన సర్వేలో వెల్లడయిన ఫలితాలిలా ఉన్నాయి. అమ్మాయిలు డైటింగ్ కోసం ఏడాదిలో దాదాపు ఐదువారాల సమయాన్ని కేటాయిస్తారట. ఏది తింటే బరువు పెరిగిపోతామో, దేన్లో కేలరీలు తక్కువున్నాయో లాంటి లెక్కలు వేసుకుంటూ డైటింగ్ చార్టు ఫాలో కావడానికి ఆ మాత్రం టైం తప్పనిసరని అంటున్నారట. ఇక అమ్మాయిల షాపింగ్ ఓ పట్టాన తేలదు. ఒకటికి పది వస్తువుల్ని చూస్తారు. నూటికి వెయ్యి లెక్కవేస్తారు. అందుకే రెగ్యులర్ షాపింగ్ చేసే అమ్మాయిలు ఏడాదికి 200గంటల 46నిమిషాలు మాల్‌లోనే మకాం వేస్తారట. అమ్మాయిల చేతుల్లో టెలిఫోన్ పడిందే అనుకోండి...ఇక కాలం తెలియదు. కబుర్లు ఏవైనా కావొచ్చు. ❐

గోమాత మహాత్మ్యం

ఆధ్యాత్మికం

ఏ శుభకార్యమైనా గోమాత సంబంధం లేక పూర్తి కాదు. ఉదాహరణకు "గృహప్రవేశం" చేసుకుంటే, ఆ కొత్త ఇంట్లో ముందుగా ఆవునే ప్రవేశపెడతారు. జీవులను తరింపజేసే దివ్యౌషధశాల గోమాత! గోవు పంచగవ్యప్రాసనం "కేన్సర్‌ని" నివారిస్తుందట!

"గోశాలలు, గోష్ఠములు" సకలవ్యాధి నిరోధక స్థానములని, గోమూత్రం, గోమయం, పిడకల పొగ, ప్లేగు వంటి భయంకర వ్యాధి క్రిములను నశింపజేస్తాయని పరిశోధనలు తెలియజేస్తున్నాయి. గోమాత "అంబారవం వల్ల కాలుష్యం నివారింపబడుతుందట. ఆమె వేదమాతృస్వరూపిణి; లోకపావని, సంతానం కోసం పరితపిస్తున్న దిలీపమహారాజుకి గోవును సేవిస్తే కోరిక తీరుతుందని సలహా ఇచ్చాడట. వశిష్ట మహర్షి గోవు, గోవిందునికి ప్రియమైనది కాబట్టి రోజూ నమస్కరిస్తే, శుభం కలుగుతుందని చెప్పాడట.

ఆవుపాలు, పెరుగు, వెన్న, నెయ్యి, అన్నీ శ్రేయోదాయకాలే! గోవులను సేవించే ప్రాంతాల్లో అతివృష్టి, అనావృష్టి ఉండవని పురాణాలు, శాస్త్రాలు తెలుపుతున్నాయి. ఆవునెయ్యి అగ్నిపై వేస్తే వచ్చే పొగ వాతావరణ కాలుష్యాన్ని నివారిస్తుందట. యజ్ఞ యాగాదులు నిర్వహిస్తే రేడియో ధార్మిక కిరణాల నుండి రక్షణ లభిస్తుంది. ఒక తులం ఆవునెయ్యితో యజ్ఞం చేస్తే ఒక టన్ను ఆక్సిజన్ లభిస్తుందట. ఆవుపాలలో అటమిక్ రేడియేషన్ నుండి రక్షణ పొందగల శక్తి లభిస్తుందని రష్యా శాస్త్రవేత్త శిరోవిద్ పేర్కొన్నారు. ఆవు వెన్నెముకలో సూర్యకేతునాడి ఉంటుందని, సూర్యుని ప్రకాశంతో చేతన పొందిన ఆ నాడి, ఒక పచ్చని పదార్థాన్ని విడుదల చేస్తుందని, దాన్నే గోరోజనం అంటారు. దాంట్లో విషాన్ని హరించే శక్తి ఉందని అంటారు. ఆ పదార్థం వల్లనే ఆవుపాలు పచ్చగా ఉంటాయి.

ఒకప్పుడు భారతదేశం కరువు కాటకాలతో అల్లాడిపోతూ ఉంటే రుషులు వేడుకోగా, దేవతలు సురభిని భూమిపైకి పంపారట! ఆమె సంతానమే గోవులని పురాణాల వల్ల తెలుస్తోంది. గోవుకి సాటియైనది ఏదీ లేదని వేదాలు ఘోషిస్తున్నాయి. సాక్షాత్తూ లక్ష్మీస్వరూపిణిగా భావిస్తారు. ధర్మ,అర్థ, కామ, మోక్షములు ఆవు పొదుగు నాలుగు స్థానాల్లోనూ ఉన్నట్లుగా సంత్ తులసీదాసు వర్ణించారు. సంత్ మహాదేవ్ ఢిల్లీ పాదుషా కోరగా, చనిపోయిన ఆవును బ్రతికించి అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తాడట. సిక్కుల గురువు గోవింద్ సింహ్ చండీదీవార్‌లో గోరక్షణకై దుర్గాభవాని దీవనలు పొందాడు. జైనులు కూడా గోవును చంపడం మహాపాప మని నమ్ముతారు. మహావీరుడు మనుజుల కన్నా రక్షణ మిన్న అన్నాడు. ఏసుక్రీస్తు గోవును చంపడం మనిషిని చంపడమే అన్నాడు.

స్వరాజ్యప్రాప్తికి గోరక్షణ ముఖ్యమైనది అంటూ గాంధీజీ చెప్పేవారట. శ్రీబాలగంగాధర తిలక్ గోవధను నిషేధించారు. గోవధను నిషేధించి తీరాలని శ్రీజయప్రకాష్ నారాయణ్ అన్నారు. హిందువులు ఆవుని, పారశీకులు ఆంబోతును ఆరాధిస్తారు. పారశీకులు ప్రాచీన నాణాలపైన, పిరమిడ్లపైన, ఎద్దుబొమ్మలు ఉంటాయి.

శ్రీకృష్ణుడు "ఇంద్రపూజను"మాన్పించి, గోపూజను చేయించగా, ఇంద్రుడికి కోపం వచ్చి, ఉరుములు మెరుపులతో కుండపోతగా వర్షం కురిపించాడట. కృష్ణుడు తన చిటికెన వ్రేలుపై గోవర్ధనగిరిని ఏడురోజుల పాటు ఎత్తిపట్టుకొని, గోవులను, దూడలను, గోపీజనాన్ని రక్షించాడట. "భా" అంటే "తేజస్సు". తేజస్సును ఆరాధించేవారే "భారతీయులు". నక్షత్ర, గ్రహ తారాదుల దివ్యకిరణ ప్రతిరూపాలే గోవులు. కాబట్టి గోపూజ చాలా శ్రేష్ఠమైనది.

- మణి

పులుపు తీర్చే నిమ్మఉప్పు

నిమ్మఉప్పు కృత్రిమంగా తయారైన రసాయన ద్రవ్యమైనా చాలా రకాల పండ్లలోను, కొన్ని పులుపు కూరగాయల్లోను ఇది సహజసిద్ధంగా ఉండే ఆమ్లాన్ని పోలి ఉన్న రసాయన వస్తువే. కనుక మనం రోజూ ఇంటింటా చేసుకునే కూరలు, పచ్చళ్లు, ఊరగాయలు, చారు, పులుసులు, ఇతర వంటకాలు వగైరాలలో సహజంగా ఉండవలసిన పులుపు తక్కువగా ఉన్నట్లయితే ఆ లోటును భర్తీ చేయడానికి నిమ్మ ఉప్పు నిరభ్యంతరంగా వాడొచ్చు. అయితే నిమ్మ ఉప్పు వాడటానికి ఒక ముఖ్యమైన నిబంధన ఉంది. ఎందులో నైనా సహజంగా ఉండవలసిన పులుపు బొత్తిగా లేకపోతే నిమ్మ ఉప్పును అందుకు పూర్తి ప్రత్యామ్నాయంగా వాడకూడదు. వాడితే ఆ పదార్థం తన స్వాభావికమైన రుచిని కోల్పోయి పూర్తిగా రసాయనపరమైన కృత్రిమ రుచిని సంతరించుకుంటుంది. మనసుకు అయిష్టత కలిగిస్తుంది.

నిమ్మఉప్పును వాడాలంటే వాడవలసిన వంటకం కొంతయినా సహజ సిద్ధమయిన పులుపును కలిగి ఉండాలి. అలాంటి వంటకాల్లో కొరవడిన ఆమ్లాన్ని భర్తీచేయటానికి మాత్రమే నిమ్మ ఉప్పును వాడాలి. అంటే సహజంగా ఉండవలసిన పులుపుకు బదులు పూర్తిగా నిమ్మ ఉప్పునే వాడకూడదు. ఉప్మాలో చాలామంది నిమ్మరసం వాడతారు. ఒక్కొక్కప్పుడు నిమ్మరసం ఏవో కారణాల వల్ల సరిపోకపోవచ్చు. అలాంటి సమయాల్లో నిస్సంకోచంగా నిమ్మఉప్పు తగుమాత్రంగా వాడవచ్చు. అందువల్ల రుచిలో మార్పు పెద్దగా కనిపించదు. అలాగే పులుసు, సాంబారు, రసం తయారుచేసుకుని వడ్డించు కున్నప్పుడు పులుపు సరిపోలేదనిపిస్తే, వంటకాల్లో రుచి లోపించినప్పుడు సరిదిద్దటానికి ఉప్పునెలా వాడతామో నిమ్మఉప్పును అదేవిధంగా వంటకంలో వాడి పులుపు లోపాన్ని సరిదిద్దుకోవచ్చు.

పులిహోరలో కూడా పులుపు తక్కువయిందనిపించినపుడు తగు మాత్రం నిమ్మఉప్పును కలిపి రుచి లోపం లేకుండా చేయవచ్చు. మళ్లీ చింతపండు నానబెట్టి గుజ్జు తీసి కలపవలసిన పనిలేదు.

నిమ్మరసం తీసిన తర్వాత మిగిలిన డొప్పలను సాధారణంగా మనం వాడకుండా వదిలేస్తుంటాం. నిమ్మకాయలో సగం బరువు కన్నా మించి రసం సామాన్యంగా రాదు. అంటే నిమ్మకాయలో ఇంచుమించు సగభాగం మనం నిరుపయోగంగా అవతల పారేస్తుంటామన్నమాట.

ఇటువంటి డొప్పల నుండి ఊరగాయను తయారుచేసుకోవచ్చు. ఇందుకు 3శాతం నిమ్మఉప్పు, 15నుంచి 20శాతం మామూలు ఉప్పు ద్రావణాన్ని ముందుగా తయారుచేసుకోవాలి. అంటే 30గ్రా నిమ్మఉప్పును 150-200గ్రా. మామూలు ఉప్పును మరగకాచిన నీళ్లలో బాగా కరిగించి ఒక లీటరు ద్రావణం తయారుచేసి అందులో నిమ్మకాయ డొప్పలను కొద్దిగా మునిగేంతవరకు వేయాలి.

ఇక దీన్ని మామూలు ఊరగాయలాగా అవసరమయిన ఇతర వస్తువులన్నీ కలిసేలా, రెండు నెలలు ఊరనిచ్చి తరువాత వాడుకోవాలి. ఇలా తయారైన ఊరగాయకు, మామూలుగా పెట్టిన నిమ్మకాయ ఊరగాయకు పెద్దగా తేడా ఉండదు. ఇలాగే అనునిత్యం మన ఇళ్లల్లో తయారుచేసుకునే వంటకాల్లో ఉప్పు, పంచదార, బెల్లాన్ని వాడి పులుపు, ఉప్పు, కారం, చేదు వగైరా రుచు లను ఎలా సరిదిద్దుకుంటామో అదేవిధంగా నిమ్మఉప్పును కూడా సూచించిన మెలకువలను పాటించి వాడుకుంటే మనదైనందిన ఆహారపానీయాల్లో పులుపు లోటుపాట్లను సరిదిద్దుకుని వాటి ద్వారా మరింత రుచిని, ఆశించిన ఫలితాన్ని పొందవచ్చు. ❐



వార్తాఫలం

మేషం: శారీరక బాధలకు అవకాశం. ఉద్యోగ వృత్తిలో మానసిక బాధలకు అవకాశం. శుభకార్య ప్రాప్తి, రోగబాధలకు అవకాశం. ధనలాభం పొందుతారు. పుణ్యక్షేత్రాల సందర్శనం చేసుకుంటారు. గృహ, వాహన యోగం పొందుతారు.

వృషభం: వివాహాది శుభప్రాప్తి, విందులు, వినోదాలకు అవకాశం. పనులలో విజయం సాధిస్తారు. అనుకోని అతిథుల నుండి శుభవార్తలు వింటారు. నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

మిథునం: విద్యాభంగం, వృత్తియందు రుణాలకు అవకాశం. ఉద్యోగులు ప్రమోషన్స్ పొందుతారు. కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. వస్తు, వస్త్రాలు కొనుగోలు.

కర్కాటకం: పుణ్యకార్య విలాసములు, సుఖసౌఖ్యములు. సంతానాది సుఖాలను అనుభవిస్తారు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. పనులలో విజయం సాధిస్తారు. నూతన విద్యలపై ఆసక్తి కలిగి ఉంటారు.

సింహం: ధార్మిక చింతన, విద్యయందు లాభాలను పొందుతారు. ఆరోగ్యం బాగుంటుంది. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. వివాదాలు పరిష్కారమై మానసిక ప్రశాంతత పొందుతారు. పూర్వపు మిత్రుల నుండి శుభవార్తలు వింటారు.

కన్య: శారీరక బాధ, వృత్తి బాధలు, రుణబాధలకు అవకాశం. సన్నిహితులతో ఏర్పడిన విరోధాలు తీరతాయి. సకాలంలో పనులు పూర్తి చేస్తారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

తుల: వృత్తి వ్యవహారాలయందు ధనలాభాలను పొందుతారు. యత్నకార్యసిద్ధి. సన్నిహితుల సహాయ సహకారాలు అందుతాయి. వివాదాలకు దూరంగా ఉండండి. బాధ్యతలు పెరుగుతాయి.

వృశ్చికం: సంతానాది సుఖములు, శత్రువుపై విజయాన్ని పొందుతారు. వ్యాపారంలో తగ్గుదలకు అవకాశం. ధన, వస్తు లాభాలు పొందుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

ధనుస్సు: ప్రమాదాలు కొన్ని పొందవచ్చును. వ్యతిరేకతలకు అవకాశం. సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. ధన లాభం పొందుతారు.

మకరం: ధన ప్రాప్తి, కార్యసాధన, మనోల్లాసములు. వివాదాలకు దూరంగా ఉండండి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నా అవసరాలకు డబ్బు అందుతుంది. చేపట్టిన పనులు పూర్తిచేస్తారు.

కుంభం: ఇంటియందు కొంగ్రొత్త సామాగ్రి కొనుట. డబ్బుకోసం అన్వేషణ చేస్తారు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. నూతన విద్యలపై ఆసక్తి చూపుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

మీనం: జీవితంలో ఒక అడుగు ముందుకు వేస్తారు. విద్యా, వివాహ విషయాలపై చర్చలు చేస్తారు. మిత్రుల నుండి శుభవార్తలు వింటారు. విలువైన వస్తువులు, వాహనాలు కొనుగోలు యత్నాలు చేస్తారు. క్రయ, విక్రయాలలో మెలకువ అవసరం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



'ఆనందో బ్రహ్మ' ప్రీరిలీజ్ వేడుక



70 ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తాప్సీ పన్ను, శ్రీనివాస్‌రెడ్డి, వెన్నెల కిషోర్ , తాగుబోతు రమేష్ , షకలక శంకర్ ప్రధాన తారాగణంగా నటిస్తున్న చిత్రం 'ఆనందో బ్రహ్మ'. మహి వి.రాఘవ్ దర్శకుడు.. విజయ్ చిల్లా,. శశి దేవిరెడ్డి నిర్మాతలు..ఈసినిమా ప్రీ రిలీజ్ వేడుక హైదరాబాద్‌లో జరిగింది.. ఈ కార్యక్రమానికి యంగ్ రెబల్‌స్టార్ ప్రభాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.. ప్రముఖ నిర్మాత శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు.. బిగ్‌సిడిని ప్రభాస్ విడుదల చేశారు.. వెన్నెల కిషోర్ మాట్లాడుతూ, ఈసినిమాలో చాలా డిఫరెంట్ రోల్ చేస్తున్నానని, రేపు సినిమా చూస్తే అర్థమవుతుందన్నారు. ప్రభాస్ మాట్లాడుతూ, ఫస్ట్‌టైమ్ ఇండియన్ సినిమాలో ఓ దెబ్బం మనుషులకు భయపడటం అనే కానె ్సప్ట్‌తో సినిమా రావటం చాలా కొత్తగా ఉందన్నారు. ఆసక్తికరంగా ఉందన్నారు.. తాప్సీ మోస్ట్ బ్యూటిఫుల్ దెయ్యంగా నటించనుందని, మహిగారి కాన్సెప్ట్ బాగుందన్నారు.. ఆగస్టు 18న విడుదల అవుతుందని, సినిమా గురించి మంచి టాక్ వింటున్నానని అన్నారు.. తాప్సీ మాట్లాడుతూ ఈసినిమాలో నలుగురు హీరోలతో కలిసి చేసిన సినిమా అన్నారు. సుధీర్‌బాబు మాట్లాడుతూ, ప్రేమ కథా చిత్రమ్ తర్వాత హారర్‌కామెడీ జోనర్ సినిమాలతో చాలా మంది సినిమాలు చేస్తామని వచ్చారని, ప్రేమకథా చిత్రమ్ పార్ట్2 తీద్దామని డిస్కషన్స్ కూడ జరిగాయని, అయితే ఈ చిత్రం రేంజ్ కామెడీ ఉంటే తప్ప ఆ జోనర్ మూవీ చేయకూడదని నిర్ణయించుకున్నాని అన్నారు.. విజయ్, శశి హారర్ కామెడీ సినిమ చేస్తున్నారని అనగానే కాస్త భయమేసిందని అన్నారు..



అనుష్క 'భాగమతి' షూటింగ్ పూర్తి

లేడీ సూపర్‌స్టార్ అనుష్క ప్రధాన పాత్రలో భాగమతి పేరుతో ఒక సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే.. చాన్నాళ్ల క్రితమే మొదలైన ఈ ప్రాజెక్టు ఎట్టకేలకు షూటింగ్ పూర్తిచేసకుంది.. నిర్మాణ సంస్థ యువీ క్రియేషన్స్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది.. అంతేకాగా చిత్రానికి సంబంధించిన ఇతర వివరాలను తెలియజేస్తామని పేర్కొంది.. పిల్ల జమిందార్ ఫేం అశోక్ డైరెక్టు చేస్తున్న ఈచిత్రం సస్పెన్స్ గా ఉండనుంది.. ఇందులో ప్రముఖ నటుడు ఆది పినిశెట్టి ప్రధాన ప్రతినాయకుడి పాత్రలో కన్పించనున్నారు.. బాహుబలి తర్వాత అనుష్క నుండి వస్తున్న సినిమా కావటంతో దీనిపై ప్రేక్షకుల్లో మంచి క్రేజ్ నెలకొంది.

కామెంట్స్‌పై ఫీలయ్యిందట!



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంకా చోప్రా ఇపుడుఇండియాలో లేదు. తన హాలీవుడ్ సినిమా షూటింగ్స్ కోసం అమెరికాలో ఉంది.. అందుకని ఆమె తన ఇండిపెండెన్స్‌డే విషెన్‌ను చెప్పింది.. హ్యాపీ ఇండిపెండెన్స్‌డే అని చెబుతూ. నా గుండె ఎప్పుడే ఇండియాలోనే ఉంటుంది.. అని తన భావాన్ని సోషల్ మీడియాలో పోస్ట్‌చేసింది.. త్రివర్ణపతాకంలో ఉండే రంగుల దుప్పటాను మెడలో వేసుకని జైహింద్ అంటూ ఫోజిచ్చింది..అయితే ఈరకంగా జెండాను మెడలో వేసుకోవటమా అంటూ కొందరు నెటిజన్లు కామెంట్లు కూడ పెట్టారు.. ఈమెకు వివాదాలు కొత్తకాదుగా అంటూ మరికొందరు వ్యాఖ్యలు చేశారు.. తన ఫొటోకి ఇలాంటి స్పందన వచ్చింది ఏంటమని అమ్మడు తెగ ఫీల్ అవుతోందట ..



ప్రభాస్ సరసన బాలీవుడ్ బ్యూటీ

యంగ్ రెబల్‌స్టార్ ..ప్రభాస్ హీరోగా నాలుగు భాషల్లో భారీ బడ్జెట్‌తోనిర్మిస్తున్న చిత్రం సాహో... . ఈచిత్రంలో హీరోయిన్ ఎవరనే సస్పెన్స్ వీడింది.. ప్రభాస్ సరసన బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధాకపూర్ హీరోయిన్‌గా నటించే లక్కీ ఛాన్స్ కొట్టేసింది.. హిందీలో ఆషికీ 2 చిత్రంతో అందరి మనసుల్లో సుస్థిరస్థానం సంపాదించుకుని.. పలుసూపర్‌హిట్ చిత్రాల్లో నటించిన శ్రద్ధాకపూర్ సాహో చిత్రంతో తెలుగు తెరకు పరిచయం కానుంది. రన్‌రాజా రన్ చిత్రంతో సూపర్‌హిట్ అందించిన సుజీత్ సాహోచిత్రానికి దర్శకుడు.. యువి క్రియేషన్స్ బ్యానర్‌లో వంశీ, ప్రమోద్ ఈ భారీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ హైటెక్ యాక్షన్ డ్రామా చిత్రాన్ని ఏక కాలంలో తెలుగు, హిందీ, తమిళ భాషల్లో రూపొందించబోతున్నారు.. ప్రముఖ నటీనటులు, సాంకేతిక నిపుణులు ఇందులో భాగం కానున్నారు.. మైమరపించే యాక్షన్ సన్నివేశాలను అంతర్జాతీయ సాంకేతిక నిపుణుల పర్యవేక్షణలో విదేశాల్లో చిత్రీకరిస్తున్నారు. బాలీవుడ్ టాప్ మ్యూజిక్ డైరెక్టర్లు త్రయం శంకర్- ఎహసాన్-లాయ్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు.. హిందీ లిరిక్స్‌ను అమితాబ్ భట్టాచార్య అందిస్తున్నారు.. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ మది. ఆర్ట్ డైరెక్టర్ సాబు సిరిల్ లాంటి టాప్ టెక్నీషియన్లు సాహో చిత్రానికి వర్క్ చేస్తుండటం విశేషం.. అభిమానుల అంచనాలను అందుకునేలా ప్రభాస్ స్టైలిష్‌గా ఓ కొత్త ఎనర్జీతో కన్పించబోతున్నారు.

'లండన్ బాబులు'



రక్షిత్, స్వాతి జంటగా రూపొందించిన చిత్రం 'లండన్ బాబులు'. చిన్నికృష్ణుడు దర్శకుడు. మారుతి నిర్మాత. ఎవిఎస్ స్టూడియో సమర్పణలో మారుతి టాకీస్ పతాకంపై రూపొందుతోంది.. ఈసినిమా పాట విడుదల కార్యక్రమంలో హైదరాబాద్‌లోజరిగింది. కె.సంగీతం అందించిన ఈసినిమాలోని తొలిపాటను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విడుదల చేశారు. దర్శకుడుహరీష్ శంకర్ పాటను విడుదల చేశారు.. తమ్మారెడ్డి భరధ్వాజ స్పెషల్ టీజర్‌ను విడుదల చేశారు.. ఈసందర్భంగా హరీష్ శంకర్ మాట్లాడుతూ, సినిమా జీవితాన్ని పెద్దగా చూపిస్తే, టివి చిన్నగా చూపెడుతుంది..కానీ జీవితాన్ని జీవితంగా చూపెట్టేది నాటకం మాత్రమే.. ఈ టీజర్ సాంగ్ చూస్తుంటే నాకు నాటకల్లో పనిచేసిన రోజులు గుర్తుకొస్తున్నాయని అన్నారు. .కొత్త కాన్సెప్ట్ సినిమా ఆడితేనే కొత్త నటీనలుటు , టెక్నీషియన్లు రావటానికి ఆసక్తిచూపిస్తారు.. ఈసినిమా పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. తమ్మారెడ్డి భరధ్వాజ మాటా్లడుతూ సినిమాలో క్యారెక్టర్లు, వాటి తీరుతెన్నులు కొత్తగా అన్పిస్తున్నాయి.. టీజర్ బాగుంది.. పాట కూడ బాగుందన్నారు. మారుతి మాట్లాడుతూ దర్శకుడు చిన్నికృష్ణ అండ్ టీం జెన్యూన్‌గా చేసిన మంచి ప్రయత్నమిదని, కె. మ్యూజిక్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ పెద్ద ఎసెట్ అవుతుందన్నారు.. వచ్చేనెల మొదటి వారంలో సినిమాను విడుదల చేయటానికి సన్నాహాలుచేస్తు న్నామని తెలిపారు. చిన్నికృష్ణ మాట్లాడుతూ సినిమాలకు దూరంగా వైజాగ్‌లో ఉన్న నన్ను పిలిచి మారుతిగారు తనకు ఈ అవకాశం ఇచ్చారని తెలిపారు.. మంచి వినోదాత్మక చిత్రమిదని, లండన్ వెళ్లానుకున్న ఓ యువకుడి కథే ఈచిత్రం అన్నారు.. కార్యక్రమంలో స్వాతి, ఎవిఎస్ ప్రకాష్, మల్లిక్ పాల్గొన్నారు.



న్యూఫొటో లుక్ -శ్రీముఖి

'అమ్మాయి ప్రేమలో పడితే'



అరిగెల ప్రొడక్షన్స్ బేనర్‌పై మనీందర్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిస్తూ హీరోగా నటిస్తున్న చ్రిరం అమ్మాయి ప్రేమలో పడితే..షాను హీరోయిన్‌గా నటిస్తోంది.. హర్షవర్ధన్, రమేష్ నిర్మాతలు.. ఈసినిమా మోషన్ పోస్టర్‌ను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విడుదల చేశారు.. హీరో దర్శకుడు మనీందర్ మాట్లాడుతూ, స్వచ్ఛమైన ప్రేమకథలకు తెలుగు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతుంటారని, అందుకు ఉదాహరణ రీసెంట్‌గా విడుదలైన ఫిదా లాంటి సచ్ఛమైన ప్రేమకథగా మా చిత్రం అమ్మాయి ప్రేమలో పడితే తెరకెక్కుతోందని అన్నారు.. అందరి హృదయాలను టచ్‌చేసే సన్నివేశాలతో సినిమాను రూపొందిస్తున్నామని తెలిపారు. సినిమా 50శాతం పూర్తయిందని తెలిపారు..

షాలిని ప్లాటినం డిస్క్



స్వర్ణప్రొడక్షన్స్ పతాకంపై ఆమోగ్ దేశపతి, అర్చన, శ్రేయవ్యాస్, హీరోహీరోయిన్లుగా పార్సిల్ ఫేం షెరాజ్ దర్శకత్వంలో సాయి వెంకట్ సమర్పణలో పి.వి సత్యనారాయణ నిర్మించి చిత్రం షాలిని.. ఈచిత్రం పాటలకు విశేష స్పందన రావటంతో చిత్రం ప్లాటినం డిస్క్ వేడుకను హైదరాబాద్‌లో నిర్వహించారు.. తెలంగాణ ఫిల్మ్‌ఛాంబర్ ఆఫ్‌కామర్స్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణగౌడ్, తెలంగాణ మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు కవిత, నిర్మాత లయన్ సాయి వెంకట్ ,ప్రొడ్యూసర్ మోహన్‌గౌడ్ , సెన్సార్ బోర్డు సభ్యుడు అల్లూరిరామకృష్ణ తదితరులు హాజరయ్యారు.. ప్లాటినం డిస్క్ షీల్డ్‌లను ప్రతాని రామకృష్ణగౌడ్ , కవిత చేతులమీదుగా యూనిట్ సభ్యులకు అందజేశారు..

70ఏళ్ల భారతావనిలో స్టాక్‌మార్కెట్ల సంస్కరణలు

నాటి నుంచి నేటివరకూ ఎన్నో మార్పులుచేర్పులు

న్యూఢిల్లీ, ఆగస్టు 15: 70ఏళ్ల స్వాతంత్ర్యభారతావనిలో స్టాక్ మార్కెట్లపరంగా కూడా గణనీయమైన, వేగవంతమైన మార్పులు చోటుచేసుకున్నాయి. 70 ఏళ్లక్రితం బ్రిటిష్ పాలనలో ఉన్న దేశం తదనంతరం స్టాక్ మార్కెట్లపరంగా కొన్ని మార్పులు, సంస్కరణలు తెచ్చింది. బిఎస్ఇలో మొట్టమొదటిసారిగా సెన్సెక్స్‌ను ఏర్పాటుచేసారు. 1986లో మొట్టమొదటిసారి ఈ సెన్సెక్స్‌ను రూపొందించారు. 30 కీలక స్టాక్స్‌ను ఈ సూచీలో ఉంచి వాటిఆధారంగా ఫలితాలను అంచనావేసారు. కీలకరంగాల్లో కొనసాగుతున్న కంపెనీల ఆర్థికపరిపుష్టి భవిష్యత్ తీరుల ఆధారంగా సెన్సెక్స్‌కు రూపకల్పన జరిగింది. ఎస్అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్‌కు ప్రామాణిక సంవత్సరంగా 1978-79ని తీసుకున్నారు. అప్పటినుంచి సెప్టెంబరు 203 ఒకటవ తేదీ నుంచి 30షేర్ బారోమీటర్ ఫ్రీఫ్లోట్ మార్కెట్ విలువల విధానం ఆధారంగా సెన్సెక్స్‌ను గణించారు. ఎంఎస్‌సిఐ, ఎఫ్‌టిఎస్ఇ, స్టాక్స్, డౌజోన్స్ వంటివి ఫ్రీఫ్లోట్ విధానాన్నే అనుసరించాయి. నేడు స్టాక్ మార్కెట్లలో సెన్సెక్స్ అత్యంత కీలకంగా నిలిచింది. భారత్ కార్పొరేట్ ప్రగతికి కీలకంగా భావిస్తున్న అనేక బారోమీటర్లలో ఒకటిగానిలిచింది. సెన్సెక్స్‌లో టాప్ పది కంపెనీల భారం పెరిగింది. సెన్సెక్స్‌లో ఐటిసి 9.57శాతం, రిలయన్స్ 9.05శాతం, ఐసిఐసిఐబ్యాంకు 7.95శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 7.78శాతం, ఇన్ఫోసిస్ 7.71శాతం, ఎల్అండ్‌టి 6.86శాతం, ఐసిఐసిఐబ్యాంకు 7.95శాతం, టిసిఎస్ 4.48శాతం, ఎస్‌బిఐ 3.8శాతం, టాటామోటార్స్ 3.59శాతంగా ఉన్నాయి. బిఎస్ఇ సెన్సెక్స్ తరహాలోనే నేషనల్ స్టాక్‌ఎక్ఛేంజిని 1992లో ప్రారంభించారు. సెబి ఈ సంస్థను 1993 ఏప్రిల్‌లో స్టాక్‌ఎక్ఛేంజిగా గుర్తించింది. 1994నుంచి కార్యకలాపాలు ప్రారంభించింది. టోకురంగ డెట్‌మార్కెట్‌ను సైతం ప్రారంభిస్తోంది. తదనంతరం నగదు మార్కెట్ సెగ్మెంట్‌ను సైతంప్రోత్సహిస్తుంది. 1996లో లావాదేవీలులేని సెక్యూరిటీలపై ట్రేడింగ్, పరిష్కరించడం వంటి కీలక మార్పులు చేపట్టింది. ఎన్ఎస్ఇ పాలనాపరమైన పరిష్కారనిధిని ప్రారంభించింది. నిఫ్టీ 50సూచి ఆధ్వర్యంలో ఈసూచీ పనిచేస్తుంది. నిఫ్టీ 50సూచీలో ఫ్యూచర్ ఇండెక్స్ కూడా ఉంది. సింగపూర్ ఎక్ఛేంజి ఇంటర్నెట్‌ట్రేడింగ్‌ను ప్రారంభించింది. ప్రస్తుతం బిఎస్ఇ తన పోటీసంస్థఎన్ఎస్ఇని భారీ మార్జిన్లతో అధిగమించింది. ఈక్విటీ,నగదు రెండింటా కూడా బిఎస్ఇ మంచి వృద్ధిని సాధించింది. బిఎస్ఇ 14శాతం మార్కెట్ వాటాతో ఈక్విటీ, నగదుట్రేడింగ్‌లలో ఉంటే ఎన్ఎస్ఇ స్వల్పకాలంలోనే 80శాతం మార్కెట్‌ను శాసించగలిగింది. 1990 ప్రాంతంలో హర్షద్ మెహతా కుంభకోణం వెలుగుచూసింది. భారత్ స్టాక్ మార్కెట్ల ద్వారా భారీఅవకతవకలకు పాల్పడినమెహతా రూ.4999 కోట్ల కుంభకోణంలో చిక్కుకున్నారు. రుణాలుగా పొందిన సొమ్ముతో స్టాక్ మార్కెట్లలో భారీ స్టాక్‌ను కొనుగోలుచేసి ధరల పెరుగుదలకు మద్దతుపలికారు. ఆంక్షలతో కూడిన రూటులో వచ్చిన ఈ సొముంమతోనే స్టాక్స్ కొనుగోలుచేసి ఒక్కసారిగా ధరలు పెంచారు. ఈకుంభకోణం ద్వారా భారత్‌లో కేపిటల్ మార్కెట్లకు సెబి కొత్తనియమనిబంధనలు పరిచయం చేసింది. భారత్ స్టాక్ మార్కెట్లలోఉన్నలోపాలు బట్టయబలయ్యాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఐపిఒ కూడా గ్రామీణ ప్రజలకు చేరువయ్యేలా చేసింది. 1977లో రిలయన్స్ ఇండస్ట్రీస్ ఐపిఒకు వచ్చింది. అప్పట్లో రిలయన్స్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీస్‌గా పిలిచేవారు. ప్రజలకు ఈక్విటీషేర్లు విక్రయించడంద్వారా ఐపిఒ మార్గంలో నిధులు సమీకరించింది. ఇక స్టాక్‌మార్కెట్లలోడెరివేటివ్స్ సెగ్మెంట్‌ను 2000 సంవత్సరం జూన్ తొమ్మిదవ తేదీన బిఎస్ఇలో పారంభించారు. అదే ఏడాదిజూన్ 12వ తేదీ ఎన్ఎస్ఇ డెరివేటివ్స్ విభాగం ప్రారంభించింది. ఉత్పత్తి గిరాకీఆధారంగా బిఎస్ఇ కూడా ఇండెక్స్ ఆప్షన్లలోట్రేడింగ్‌ను ప్రారంభించింది. 2001జూన్ ఒకటవ తేదీ సెన్సెక్స్‌లో ప్రారంభించింది. 2001జూలై 9వ తేదీ స్టాక్ ఆప్షన్లను పరిచయం చేశారు. 2002 నవంబరు తొమ్మిదవ తేదీన సింగిల్ స్టాక్ ఫ్యూచర్స్ విడుదలచేసారు. ఎన్ఎస్ఇ ఫ్యూచర్స్‌లో వ్యక్తిగత సెక్యూరిటీలను 2001 నవంబరుతొమ్మిదవ తేదీనుంచే ప్రవేశపెట్టారు. అలాగే నిఫ్టీ ఐటి, నిఫ్టీ బ్యాంకు, నిఫ్టీ మిడ్‌క్యాప 50, నిఫ్టీ ఇన్‌ఫ్రా, నిఫ్టీ పిఎస్ఇ, నిఫ్టీ సిపిఎస్ఇ సూచీల్లో మొదటిసారిగా ఫ్యూచర్స్ అండ్‌ఆప్షన్స్ కాంట్రాక్టులనుప్రవేశపెట్టింది. పెద్దఇన్వెస్టర్లు బల్క్‌స్థాయిలో స్టాక్స్ కొనుగోళ్లకు అవకాశం కల్పిఇంచింది. ఇక మ్యూచువల్‌ఫండ్ రంగం భారత్‌లో 1963లోనే ప్రారంభించారు. యూనిట్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియాను ప్రారంభించిన తర్వాతమరింత ముమ్మరంఅయింది. కేంద్రప్రభుత్వం, రిజర్వుబ్యాంకుల చొరవతోయుటిఐ ఆవిర్భవించింది. ఆ తర్వాత 1987లో ఎస్‌బిఐ మ్యూచువల్‌ఫండ్ రంగంలోనికి వచ్చింది. యుటిఐయేతర మ్యూచువల్‌ఫండ్‌సంస్థగా ఎస్‌బిఐ ఫండ్ నిలిచింది. 1993లో ప్రైవేటురంగ నిధులు మార్కెట్లకు వచ్చాయి. భారతీయ మ్యూచువల్‌ఫండ్‌రంగంలో కొత్తశకానికి తెరతీసాయి. ఫండ్ పెట్టుబడులకు భారతీయఇన్వెస్టర్లను సైతం చేరువచేయగలిగింది. అలాగే 1992లో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లను భారత్ ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడులకు ఆహ్వానించారు. అప్పటి నుంచి భారతీయస్టాక్ మార్కెట్లకు విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు క్యూకట్టారు. భారతీయఈక్విటీల్లో 25శాతానికి పైగా విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడులున్న సంస్థలే కావడం విశేషం.



గుట్టువీడిన రూ.1.75లక్షల కోట్లు

18 లక్షల మందిపై నిఘా సంస్థల గురి

న్యూఢిల్లీ, ఆగస్టు 15: దేశంలో పెద్దనోట్ల రద్దు తర్వాత 1.75 లక్షలకోట్ల నగదు డిపాజిట్లపై పరిశీలన జరుగుతోందని, అంటే పెద్దనోట్ల రద్దుకు ముందువరకూ మొత్తం 1.75 లక్షల కోట్లు జమచేసిన ఖాతాదారులు పన్నులు ఎగవేస్తున్నట్లు రూఢి అయింది. పెద్దనోట్ల రద్దుకాలంలోనే 1.75 లక్షలకోట్లు జమ అయ్యాయి. ఇంచుమించు 18లక్షల మందికిపైగా వ్యక్తులు లెక్కలుతేలని ఆదాయవనరులు ఉన్నట్లు ప్రభుత్వ పరిశీలనలో తేలిందని ప్రధాని నరేంద్రమోడీ వెల్లడించారు. 71వ స్వాతంత్ర్యదినోత్స వేడుకలకు ఎర్రకోట బురుజు నుంచి ప్రసంగించిన ప్రధాని పెద్దనోట్ల రద్దు రూ.500, రూ.1000 నోట్లను గడచిన ఏడాది నవంబరులో రద్దుచేసామని, దీనివల్ల రూ.3 లక్షలకోట్ల రూపాయలు ఆకస్మికంగా బ్యాంకింగ్ వ్యవస్థలోకి వచ్చాయన్నారు. ఈ లెక్కలు ప్రభుత్వపరిశీలనలో వచ్చినవి కావని, బయటి ఏజెన్సీలు రూపొందించనవేనన్నారు. మొత్తం పెద్దనోట్ల రద్దు తర్వాత బ్యాంకుల్లో డిపాజిట్ అయినసొమ్ములో 1.75 లక్షలకోట్లు పరిశీలనలో ఉందన్నారు. రెండులక్షలకోట్లకుపైగా నల్లధనం బ్యాంకులకు వచ్చిందని, ఇపుడు ప్రజలు తామే సొంతంగా సొమ్మును డిపాజిట్ చేసుకోగలుగుతున్నారని ప్రశంసించారు. ఏళ్లతరబడి నల్లధన స్వాములను బైటికి తీసుకురాలేని ప్రభుత్వాలు పాలన సాగించాయని, స్వాతంత్ర్యం సిద్ధించిన 70వఏటా పెద్దనోట్లరద్దుతో నల్లధనం కట్టడిచేయగలిగామని ఎన్‌డిఎ ప్రభుత్వ ఘనతల్లో ఇదొకటని ప్రధాని మోడీ పేర్కొన్నారు. దీనివల్ల కొత్త పన్నుచెల్లింపుదారులు వచ్చి మొత్తం రిటర్నులు ఇచ్చేవారి సంఖ్యరెట్టింపు అయిందని, 56లక్షల మందికి చేరిందన్నారు. గత ఏడాది కేవలం 22 లక్షలమంది మాత్రమే పన్నులుచెల్లిస్తున్నారన్నారు. 2014ఎన్నికలకు వచ్చేముందే నల్లధనాన్ని కట్టడిచేస్తామని ప్రకటించామని, అక్రమపద్ధతుల్లో వచ్చిననగదును ఎట్టిపరిస్థితుల్లోను కొనసాగనిచ్చేదిలేదని ఆయన స్పష్టంచేసారు. కనీసం 18 లక్షలమందివద్ద లెక్కలు తేలని ధనం ఉన్నట్లు గుర్తించామని వారంతా ఇపుడు తమ సంపద వివరాలను ప్రకటించారన్నారు.ఎలాఇంత పెద్దమొత్తం సంపాదించిందీ వారు జవాబుదారీ కావాల్సి ఉంటుందన్నారు. 18 లక్షల మందిలో 4.5లక్షల మంది తమ తప్పులను సరిచేసుకుంటున్నార న్నారు. మరోలక్షమందికిపైగా ఇప్పటివరకూ అసలు ఆదాయపు పన్ను చెల్లించలేదని తేలింది. ఈపన్నులు చెల్లించనివారి ఖాతాల గుట్టురట్టు చేసామని, గడచిన మూడేళ్లలో రూ.1.25 లక్షలకోట్లు నల్లధనం పట్టుకున్నట్లు వివరించారు. ఎగవేతదారులు తమంతట తాము స్వయంగా



ముందుకువచ్చి ప్రకటించారన్నారు. పెద్దనోట్ల రద్దుద్వారా నల్లధనం కట్టడిలో భారీ విజయం సాధించగలిగామన్నారు. గుట్టుచప్పుడు కాకుండా దాచుకున్నసొమ్ము నేడుప్రధాన ఆర్థికస్రవంతిలోనికి వచ్చిందన్నారు. కొన్ని డొల్ల కంపెనీల సాయంతో సంపన్నులు తమ నల్లధనాన్ని చెలామణి చేసుకుంటున్నారన్నారు. ఇప్పటికీ మూడులక్షల కంపెనీలకుపైగా డొల్లకంపెనీలు చెలామణిలో ఉన్నాయని గుర్తించామన్నారు. ఈడొల్లకంపెనీలు ఎలాంటి లావాదేవీలు నిర్వహించకుండా కేవలం నల్లధనం వైట్‌గా చేసుకునేందుకు మాత్రమే ఉపకరిస్తాయని అన్నారు. 400కుపైగా డొల్లకంపెనీలు ఒకేచిరునామాతో నడుస్తున్నాయని ఆశ్చర్యం వ్యక్తంచేశారు. అధికారులు, పన్ను ఎగవేతదారుల కుమ్మక్కువల్లనే ఇది కొనసాగుతోందని, ఎంతోకాలం కొనసాగదని ఆయన పేర్కొన్నారు. నల్లధనం, అవినీతికి వ్యతిరేకంగా తాము తీసుకుంటున్న చర్యలవల్లనే సత్ఫలితాలు సాధించగలిగామన్నారు. సామాన్యమానవునికి బ్యాంకింగ్ వ్యవస్థ చేరువయిందని, బ్యాంకులు తక్కువ వడ్డీరేట్లకే రుణాలు ఇస్తున్నాయన్నారు. డిజిటల్ చెల్లింపుల వ్యవస్థకు మారడం ద్వారా నగదు రహిత ఆర్థిక వ్యవస్థ ఏర్పాటుకు దోహదంచేస్తోందని, డిజిటల్ చెల్లింపులు గత ఏడాదితో పోలిస్తే 34శాతం పెరిగాయన్నారు. జిఎస్‌టి అమలు వల్ల కేంద్ర, రాష్ట్రాలపరిధిలో ఉన్న సుమారు 12రకాల పన్నులన్నింటినీ ఒకే పన్ను గొడుగుకిందకు తెచ్చామన్నారు. వీటిలో కొన్ని రద్దుకాగా మరికొన్నింటిని కలిపి ఒకే జిఎస్‌టిగా అమలుకు తెచ్చామన్నారు. సహకార సమాఖ్య వ్యవస్థకు జిఎస్‌టి స్ఫూర్తినిచ్చిందన్నారు. జిఎస్‌టికి దేశం మొత్తం మద్దతునిచ్చిందన్నారు. జిఎస్‌టి అమలు తర్వాత చెక్‌పోస్టులను తొలగించామని, దీనివల్ల ఉత్పత్తులరవాణా 30శాతం పెరిగిందన్నారు. సులువైన, వేగవంతమైన పాలనకు సుపరిపాలన వ్యవస్థలు కీలకమన్నారు. దేశ సంపదను దోచుకున్నవారు ఇపుడు ప్రజలకు జవాబుదారీ కావాలని అవినీతి, నల్లధనానికి వ్యతిరేకంగా తమ పోరాటం కొనసాగుతుందన్నారు. డిమాండ్, సాంకేతికరంగం రెండు కలిసి ఉపాధి స్వరూపస్వభావాలనే మార్చివేసాయని భావితరం యువత ఉపాధి కోసం కాకుండా ఉపాధి సృష్టించేవారుగా తయారుకావాలని పిలుపునిచ్చారు. రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా స్వేచ్ఛగా నిద్రపోయే భారత్‌గా దేశాన్ని తీర్చిదిద్దడమే తమ లక్ష్యం అని మోడీ వివరించారు. 2022 నాటికి రైతుల ఉత్పత్తులకు రెట్టింపు రాబడులు వచ్చేవిధంగా కృషిచేస్తున్నామన్నారు.

రూ.1600 కోట్ల భీమ్‌యాప్ లావాదేవీలు

న్యూఢిల్లీ, ఆగస్టు 15: భారత్ ఇంటర్‌ఫేస్‌ఫర్‌మని(భీమ్‌యాప్) డౌన్‌లోడ్లు లావాదేవీలు సుమారు రూ.1600 కోట్లకు పెరిగినట్లు తేలింది. ఐటి మంత్రి రవిశంకర్‌ప్రసాద్ తన ట్విట్టర్‌లో ఈ వివరాలు వెల్లడించారు. భీమ్ యాప్ ద్వారా తక్షణమే బ్యాంకులావాదేవీలు రెండు బ్యాంకు ఖాతాలమధ్య నిర్వహించుకునే సదుపాయంఉంది. యుపిఐని జాతీయ చెల్లింపుల సంస్థ రూపొందించింది. విభిన్న బ్యాంకు ఖాతాలకుసైతం లావాదేవీలు, నగదు బదిలీలు చేసుకునే అవకాశం ఉంది. 24గంటలపాటు పనిచేసుకునే సదుపాయం ఈ యాప్ కల్పిస్తోంది. బ్యాంకులు,ఎటిఎంలవద్దకు వెళ్లనవసరంలేకుండానే భీమ్ పనిచేస్తోంది, బ్యాంకు ఖాతానెంబరు, ఆఖాతాలో రిజిస్టరుచేసిన మొబైల్ నంబరు సాయంతోనే లావాదేవీలు నిర్వహించుకునే సదుపాయం ఉంది. అలాగేపాయింట్‌ఆఫ్ సేల్ యంత్రాలు కూడా పెరిగాయన్నారు. మొత్తం పాయింట్‌ఆఫ్‌సేల్ మెషిన్లు జూన్ నెలాఖరునాటికి 28 లక్షలకుపెరిగాయన్నారు. గత ఏడాది 15లక్షలు మాత్రమే ఉన్న పిఓఎస్‌లు గణనీయంగా పెరిగాయి. యుపిఐ లావాదేవీలు పెరగడంతో భారత్‌లో డిజిటల్ ఆర్థిక వ్యవస్థ పెరుగుతున్నదని స్పష్టం అవుతున్నదన్నారు. భీమ్‌యాప్ ఎలా పనిచేస్తున్నదీ వివరాలను కూడా ఎన్‌పిసిఐ వెల్లడించింది. నగదు బదిలీ, డిపాజిట్లకోసం యాప్‌ను నాలుగు డిజిట్‌ల పాస్‌కోడ్, యుపిఐ పిన్ లేదా యుపిఐ వ్యక్తిగత గుర్తింపునంబరును జోడించాల్సి ఉంటుంది. భీమ్‌యాప్‌ను మొదటిసారి రిజిష్టరుచేసుకున్నపుడే ఈకోడ్ వస్తుంది. అన్ని



బ్యాంకు లావాదేవీలకు భీమ్‌యాప్‌లో ఈకోడ్ అత్యంత అవసరం. పాస్‌కోడ్‌ను నమోదు చేయడంద్వారా ట్రాన్స్‌ఫర్‌మనీ సెక్షన్‌లో పంపించు అన్న ఆప్షన్‌వద్ద మూడు ఆప్షన్లు వస్తాయి. యాప్‌లో కస్టమరు మరొక భీమ్ వినియోగదారునికి ఫోన్‌నంబరుసాయంతో పంపించుకోవచ్చు. నగదు పొందే వ్యక్తి మొబైల్ నంబరు, పేమెంట్ అడ్రస్ లేదా ఆధార్‌నెంబరును జోడించాలి. ఆ తర్వాత ఎంతమొత్తం పంపించాలో నివేదించాలి. ఆ తర్వాతయుపిఐ పిన్‌ను జోడించిన తర్వాత నగదును బదిలీచేయవచ్చు. అలాగేక్యూఆర్ కోడ్‌ను స్కాన్‌చేయడం ద్వారా స్కాన్ అండ్ పేఆప్షన్ ద్వారా నగదును పంపించవచ్చు. భీమ్‌యాప్‌లో రిక్వెస్ట్‌మనీని ఎంపికచేసుకుని ఆవలివ్యక్తుల ఫోన్ నంబరు, ఆధార్‌నంబరు పేమెంట్ అడ్రస్‌ను జమచేయాలి. ఈ పద్ధతిలో నగదు ఆవలివ్యక్తికి జమ అయ్యేంతవరకూ ఈ లావాదేవీ పెండింగ్‌లోనే ఉంటుంది. నగదు బదిలీ అయినట్లు నోటిఫికేషన్‌రాగానే ఈ లావాదేవీ ముగుస్తుంది. భీమ్‌యాప్‌లేని కస్టమర్లుకు సైతం ఐఎఫ్ఎస్‌సి నంబరును బ్యాంకు ఖాతానంబరు, మొబైల్‌నంబరును జోడించడం ద్వారా పంపించే అవకాశం ఉంది.

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)	(Rs. Per Kg)	
ఫామ్‌గేట్	(Farmgate)	77
డ్రెస్డ్	(Dressed)	91
విత్ స్కిన్	(with skin)	127
స్కిన్‌లెస్	(Skinless)	150

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (16 - 8 - 2017)		NECC RATES
వందకు, రూ.లలో		Rs.per 100 eggs
హైదరాబాద్	351	Hyderabad
(రిటైల్ ధర రూ.4.10		(Retail Price Rs.4.10)
విజయవాడ	357	Vijayawada
గోదావరి	357	Godavari
విశాఖపట్నం	360	Visakha
వరంగల్	353	Warangal
చిత్తూరు	390	Chittoor
చెన్నై	397	Chennai
ముంబయి	396	Mumbai
న్యూఢిల్లీ	370	New Delhi
కోల్‌కతా	390	Kolkata
బెంగళూరు	375	Bangalore
నమక్కల్	384	Namakkal

బులియన్ ధరలు

	15 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29690	29010
22 క్యారెట్లు (10గ్రా)99.5	27810	27130
వెండి .999 (కేజీ)	42428	41072
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29700	28980
22 క్యారెట్లు (10గ్రా)99.5	27820	27100
వెండి .999 (కేజీ)	42412	41061
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	29710	29000
22 క్యారెట్లు	27830	27120
వెండి బార్ (కేజీ)	42446	41085
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	29740	29030
22 క్యారెట్లు (10గ్రా)	27860	27150
వెండి (కేజీ)	42462	41083
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29710	29000
22 క్యారెట్లు (10గ్రా)99.5	27830	27120
వెండి .999 (కేజీ)	42428	41072
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	29710	29000
22 క్యారెట్లు	27830	27120
వెండి బార్ (కేజీ)	42428	41072

జిడిపి వృద్ధిరేటు 7.4%

న్యూఢిల్లీ, ఆగస్టు 15: ఆర్థికవృద్ధిపరంగా భారత్ మరింతశక్తివంతం అవుతుందని, ప్రైవేటు పెట్టుబడులు భారీ ఎత్తున రావడం వల్ల వాస్తవ జిడిపి వృద్ధి కూడా 2017, 2018 నాటికి 7.4శాతంగా ఉంటుందని జర్మనీ బ్యాంకు డచ్‌బ్యాంక్ వెల్లడించింది. రానున్న కాలంలో భారత్ 7.5 నుంచి 8శాతాతం వృద్ధికి వస్తుందన్నది అంచనా వేయలేమని కష్టమేనని ప్రకటించింది.ప్రపంచ ఆర్థికవ్యవస్థ 2008లో నెలకొన్న ఆర్థిక మాంద్యం తర్వాత కొంతసాధారణస్థితికి వచ్చింది. ద్రవ్యోల్బణం తగ్గిన ప్రభావంతో మరికొంత వృద్ధి నమోదయింది. తాజా సాధారణ స్థితితో ఆర్థికవ్యవస్థ వాస్తవ పద్ధతిలో చూస్తే ఆర్థికవృద్ధికి సవాళ్లు ఎదురవుతున్నట్లు వివరించారు. ఆర్థిక మాంద్యానికి ముందు 9-10శాతం వృద్ధి ఉంటుందని అదే వృద్ధి ఇపుడు 7.5శాతానిక ఇమించకపోవచ్చని అంచనావేసారు. ప్రైవేటు రంగ వినిమయశక్తి పెరిగి, ప్రైవేటు పెట్టుబడులు పెరిగిన తర్వాత ఆర్థికవృద్ధి పునరుద్ధరణ జరుగుతుందని బ్యాంకు ఆర్థికవేత్తలు వెల్లడించారు. భారత్ జిడిపి ఈ పరిస్థితుల్లో 2017కు 7.4శాతంగా ఉంటుందని, వెల్లడించారు. 200 బేసిస్ పాయింట్ల మెరుగుదల కనిపిస్తుంది. 2012-13నాటి పరిస్థితులనుంచి బైటపడుతుంది. భారత్ స్థూల ఆర్థికవ్యవస్థ విపరీత ఒత్తిడితో ఉన్నందున కొంత సవాల్‌గానే ఉంటుందని డచ్‌బ్యాంకు వివరించింది. ప్రపంచంలో శరవేగంగా వృద్ధిచెందుతున్న దేశాల్లో భారత్ ఒకటని డచ్‌ బ్యాంకు వివరించింది. అయితే ఈ ర్యాంకింగ్‌ను గత ఏడాది మార్చివేసింది. జిడిపి 6.1శాతంగా నమోదయింది. వాస్తవంగా అంచనావేసిన వృద్ధి 7.1శాతంగా ఉంటుందని వెల్లడించిన సంగతి తెలిసిందే.



మారుతి ఎండి వేతనం రూ.4.2కోట్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 15: మారుతిసుజుకి ఇండియా ఎండి సిఇఒ కెనిచి ఆయుకవా మొత్తం వేతనం 2016-17 ఆర్థికసంవత్సరంలో 4.2కోట్లుగా ఉంది. గతేడాది కంటే 6.32శాతం పెరిగినట్లు కంపెనీ వెల్లడించింది. కంపెనీ వార్షికనివేదికలో ఆయుకవా జీతం 4,290,67,808 రూపాయలుగా పేర్కొంది. పనితీరు ఆధారిత బోనస్ ఒక కోటి 50 లక్షల 30వేలతోపాటు ఈ మొత్తం ఉంది. అంతకుముందు ఏడాది అయుకవాజీతం 3,95,44,573 రూపాయలుగా ఉంది. పనితీరు ఆధారితబోనస్ 1,27,45వేలుగా ఉంది. కంపెనీ ఛైర్మన్‌ఆర్‌సి భార్గవ మొత్తం పరిహారం ఈఆర్థికసంవత్సరంలోరూ.99లక్షలుగా ఉంది. ఈమొత్తంలో 91.5 లక్షల రూపాయలు కమిషన్ 7.5 లక్షలు ఫీజు బోర్డు సమావేశాలకు హాజరయిన ఫీజులువంటివి ఉన్నాయి. మొత్తం ఆయన 2015-16 ఆర్థిక సంవత్సరంలో పరిహారం రూ.87.5 లక్షలుగా ఉన్నాయి. ఈ మొత్తంలో 77.5 లక్షలు కమిషన్‌గాను, పదిలక్షల రూపాయలు ఫీజులుగాను ఉన్నాయి. మారుతిసుజుకి ఇండియా మాతృసంస్థ ఛైర్మన్ ఓసాము సుజుకి కంపెనీలో నాన్‌ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా కూడా ఉన్నారు. ఆయన పరిహారం మొత్తం సంవత్సరానికి నాలుగులక్షలుగా ఉంది. కేవలం బోర్డు సమావేశాలకు హాజరయినందుకుమాత్రమే ఈఫీజు ఉంది. ఎస్ఎంసి ప్రెసిడెంట్ తోషిహిరో సుజుకి కూడా కంపెనీలోనాన్‌ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గాఉన్నారు. ఆయన జీతం ఆరులక్షల రూపాయలు పొందారు. అంతకుముందు సంవత్సరంలో ఆయననాలుగులక్షలుమాత్రమే పొందారు. మారుతిసుజుకి ఇండియా జెఎండి తోషియాకి హాస్యుకి పూర్తికాలపు డైరెక్టర్‌గా ఉన్నకాలంలో పరిహారం రూ.2.35కోట్లు అందుకున్నారు. ఈమొత్తంలో 82లక్షలు పనితీరు ఆధారితబోనస్‌గా నిలిచింది. ఆయన 2015-16లో 3.41 కోట్లు డ్రాచేసారు. పనితీరు ఆధారిత బోనస్ 1.08 కోట్లు అందుకున్నట్లు కంపెనీ వార్షిక నివేదికలో వెల్లడించింది.



బిఎస్ఎన్ఎల్ అపరిమిత బ్రాడ్‌బాండ్ ఆఫర్

న్యూఢిల్లీ, ఆగస్టు 15: ప్రభుత్వరంగంలోని భారత్‌సంచార్‌నిగమ్(బిఎస్ఎన్ఎల్)ఎంట్రీ స్థాయి ప్యాక్‌ను విడుదలచేసింది. అపరిమితబ్రాడ్‌బ్యాండ్‌ను రూ.249 ప్లాన్‌లోనే భారత్ దేశవ్యాప్తంగా అందిస్తోంది. నెలకు 300 జిబివరకూ వినియోగించుకునే అవకాశం ఉంది. రాత్రివేళల్లో ఉచిత కాల్స్‌చేసుకోవచ్చు. ప్రవేశస్థాయి ఈ ఆఫర్ కొత్త కస్టమర్లను కూడా పెంచుతుందని, ఏడాదికాలానికి ఈ సిమ్‌కాలవ్యవధి ఉంటుందని, ఆతర్వాత బిబిజి కాంబో యుఎల్‌డి రూ.499 ప్లాన్‌కు బదలాయించుకోవాల్సి ఉంటుందని బిఎస్ఎన్ఎల్ ప్రకటించింది. రూ.249 ప్లాన్‌లో కస్టమర్లు రోజువారి 10జిబిని పొందుతారు. 5జిబి డేటా వరకూ 2ఎంబిపిఎస్ వేగంతో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆ తర్వాత 1ఎంబిపిఎస్‌కు పడిపోతుంది. జమ్ముకాశ్మీర్, అండమాన్‌నికోబార్ దీవులు మినహా దేశం మొత్తం అమలులోఉంటుంది. రూ.249 ప్లాన్ లో చందాదారులు ఉచిత కాల్స్‌ను రాత్రి 9నుంచి ఉదయం ఏడుగంటలవరకూ చేసుకోవచ్చు. ప్రస్తుతం మార్కెట్‌లో వేగంగా నడుస్తున్న రిలయన్స్‌జియోను అందుకునేందుకు బిఎస్ఎన్ఎల్ తనవంతు కసరత్తులు చేస్తోంది.

డిసిఎంశ్రీరామ్ రాబడులు రూ.2052కోట్లు

ముంబయి, ఆగస్టు 15: డిసిఎంశ్రీరామ్ సంస్థల రాబడులు తొలిత్రైమాసికంలో 36శాతం పెరిగాయి. నికరలాభాలు కూడా 40శాతం వృద్ధిని సాధించినట్లు కంపెనీ ప్రకటించింది. మొత్తం రూ.350 కోట్ల పెట్టుబడులు ప్రాజెక్టుల్లో కొనసాగుతున్నట్లు కంపెనీ వివరించింది. ఇక రసాయనాలవిభాగం విక్రయాలు 42శాతంపెరిగితే చక్కెర విభాగం విక్రయాలు 116శాతం పెరిగినట్లు డిసిఎం శ్రీరామ్ వెల్లడించింది. జనవరినాటికి 150 కిలోలీటర్ల రోజువారి ఉత్పత్తిసామర్థ్యం ఉన్న మొలాసిస్ ఆధారిత డిస్టిలరీ ప్రారంభం అవుతుంది. క్లోర్ ఆల్కాలి విస్తరణ కోటలో జూన్‌నాటికి ప్రారంభిస్తామని వివరించింది. అలాగే 60 టన్నుల సామర్థ్యం ఉన్న ఆన్‌హైడ్రస్ అల్యూమినియం క్లోరైడ్ కేంద్రం వచ్చే ఏడాది జూన్‌నాటికి ప్రారంభిస్తామని కంపెనీ వివరించింది. ఇక్రా తమ కంపెనీని దీర్ఘకాలిక రేటింగ్‌లో డబుల్‌ఎ మైనస్‌నుంచి డబుల్ ఎ ప్లస్ కేటగిరికి చేర్చింది. మొత్తం రాబడులు తొలిత్రైమాసికంలో 1514 కోట్ల రూపాయలనుంచి రూ.2052 కోట్లకు పెరిగాయి. నిర్వహణ లాభాలు రూ.50 కోట్ల నుంచి రూ.342 కోట్లకు పెరిగాయి. పన్నుల చెల్లింపులకుముందు మార్జిన్ 226 కోట్ల నుంచి రూ.311 కోట్లకు పెరిగిందని కంపెనీ వివరించింది. ఆర్థిక విభాగంలో ఖర్చులు 20కోట్లనుంచి రూ.24కోట్లకు పెరిగాయి. నికర లాభం కూడా రూ.167 కోట్ల నుంచి రూ.233 కోట్లకు పెరిగినట్లు డిసిఎం శ్రీరామ్ వెల్లడించింది. చక్కెర విభాగంలో లాభాలు 205శాతం పెరిగాయి. ఎక్కువశాతం విక్రయాల మద్దతునిచ్చినరట్లు కంపెనీ వివరించింది. రసాయనాల్లో లాభాలు 37శాతం పెరిగాయని మార్జిన్లు స్థిరంగా ఉన్నట్లు వివరించింది. ఇక బయోసీడ్‌పరంగా భారత్, అంతర్జాతీయ వ్యాపారాల్లో కొంత విక్రయాలు ఊపందుకున్నాయి. మొత్తంగా పిబిడిఐటి మార్జిన్ 16.7శాతంగా ఉంది. కంపెనీ స్థూల రుణం రూ.817 కోట్లుగా ఉంటే నికరంగా రూ.331కోట్లుగా ఉందని డిసిఎం వివరించింది. కంపెనీ వైస్‌ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ శ్రీరామ్ మాట్లాడుతూ ఫలితాలు సంతృప్తికరంగా ఉన్నాయని, లాభాలు, విక్రయాల్లో కూడా అంచనాలకు మించి వృద్ధి ఉన్నదన్నారు. రసాయనాలు, చక్కెరవిభాగాల్లో మంచి పనితీరు రాబట్టగలిగామని వివరించారు. ఇతర యూనిట్లు కూడా స్థిరమైన ఆర్థికపరిపుష్టిని తెచ్చాయన్నారు.

టాటా సిఎఫ్‌ఒగా పిబి బాలాజీ

న్యూఢిల్లీ, ఆగస్టు 15: హిందూస్థాన్ యూనిలీవర్ చీఫ్‌ఫైనాన్షియల్ అధికారిగా పనిచేస్తున్న పిబి బాలాజీని టాటామోటార్స్ గ్రూప్ సిఎఫ్‌ఒగా నియమించారు. 46 ఏళ్ల బాలాజీ ఫైనాన్స్, ఐటి రంగాలకు డైరెక్టర్‌గా వ్యవహరిస్తారు. 24 ఏళ్లపాటు యూనిలీవర్‌లో పనిచేసిన బాలాజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఫైనాన్స్, ఐటి సిఎఫ్‌ఒగా బాధ్యతలు నిర్వహించారు. కంపెనీ బయట అవకాశాలకోసం ఆయన యూనిలీవర్ కంపెనీకి రాజీనామాచేసారు. టాటామోటార్స్ బాలీజా నియామకాన్ని ధృవీకరించింది. సెప్టెంబరు 30 వ తేదీ రిటైర్ అవుతున్న సి.రామకృష్ణన్ స్థానంలో ఆయన బాధ్యతలు స్వీకరిస్తారు. టాటా మోటార్స్ సిఇఒ, ఎండి గ్యూంటర్ బట్‌షెక్



మాట్లాడుతూ బాలాజీ కంపెనీలో కీలకపాత్ర పోషిస్తారన్నారు. అంతర్జాతీయఆర్థికవేత్తగా అనుభవం ఉన్న బాలాజీ తన కెరీర్‌ను యూని లివర్‌లో 1995లో ప్రారంభించారు. ఆసియా, స్విట్జర్లాండ్, యుకె, భారత్‌లలో పనిచేసిన అనుభవంఉంది. 2014నుంచి యుపిలీవర్‌లో సిఎఫ్‌ఒగా ఉన్నారు. అంతకుముందు యూనిలీవర్ గ్రూప్ లండన్‌లో చీఫ్ అకౌంటెంట్‌గాపని చేసారు. చెన్నైఐఐటినుంచి పట్టభద్రుడైనబాలాజీ ఐఐఎం కోల్‌కతా నుంచి మేనేజ్‌మెంట్ పిజి డిగ్రీ పొందారు.

ఇ-పేలేటర్ ద్వారా ఐఆర్‌సిటిసి టికెట్లు

హైదరాబాద్, ఆగస్టు 15: ఐఆర్‌సిటిసి తత్కాల్ సేవ టికెటింగ్ వేగం సౌలభ్యం పెంచేందుకుగాను సంస్థ ఇపేలేటర్‌తో ఒప్పందంచేసుకుంది. బుక్‌నౌ పే లేటర్ సేవతో ఐఆర్‌సిటిసి ముందుకువచ్చింది. ముంబై కేంద్రంగా పనిచేస్తున్న అర్థశాస్త్ర ఫిన్‌టెక్‌కంపెనీ ఈపేలేటర్‌సంస్థ ద్వారా కస్టమర్లు ఒకే ఒక్క క్లిక్, ఒటిపిద్వారా టికెట్‌లను ఎంతో సులువుగా బుక్‌చేసుకోవచ్చు. క్రెడిట్‌కార్డు, నెట్‌బ్యాంకింగ్ వంటి పద్ధతిలో కంటే సులువైన వేగంగా టికెట్లు బుక్‌చేసుకోవచ్చని పేలేటర్ కంపనీ వివరించింది. బుకింగ్ ప్రక్రియలోభాగంగా పాన్‌కార్డు, ఆధార్‌కార్డుతోపాటు కొన్ని ప్రాథమిక వివరాలను పూరించాల్సి ఉంటుంది. యాజమాన్య ఆల్గోరిథంలను ఉపయోగించడం ద్వారా ఇ-పేలేటర్ కస్టమరుకు సమయం, వ్యవధిలో కూడా ఖర్చుపరిమితులను కేటాయిస్తుందని, ఆ తర్వాత బుకింగ్‌లను కూడా ఉపయోగించుకోవచ్చని సంస్థ చెపుతోంది. కస్టమరు బుక్‌చేసిన 14రోజుల్లో ఎప్పుడైనా ఆన్‌లైన్‌లో చెల్లించవచ్చని వివరించింది. 2015లో ముంబైలో స్థాపించిన ఈపేలేటర్ ఒక పేమెంట్ పరిష్కారసంస్థగా ఉంది. బయ్‌నౌ, పే లేటర్ ద్వారా 14రోజుల క్రెడిట్ టర్మ్ తరచు ఆన్‌లైన్ కొనుగోలుదారుల కోసం పనిచేస్తుంది. క్రెడిట్‌కార్డు వివరాలను పదేపదే జోడించే అడ్డంకులను ఇపేలేటర్ తొలగిస్తోంది.

స్మాల్, మిడ్‌క్యాప్ స్టాక్స్ భారీ ర్యాలీ

ముంబయి, ఆగస్టు 15: చిన్న, మధ్యతరహా కంపెనీల షేర్లుబిఎస్ఇలో ఈ ఏడాదిమొత్తంగా ర్యాలీ తీసాయి. 28శాతం వరకూ ఇన్వెస్టర్ల రిటర్నులు పెరిగాయి. భారీక్యాప్ సంస్థలకంటే స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ కంపెనీల షేర్లకే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చినట్లు తేలింది. మిడ్‌క్యాప్‌సూచి 25.44శాతం పెరిగింది. బిఎస్ఇ బెంచ్‌మార్క్ సెన్సెక్స్ 18.11శాతం పెరిగితే 30షేర్ సూచి రికార్డుస్థాయికి అంటే ఆగస్టు ఒకటవ తేదీ 32,686.48 పాయింట్లకు చేరింది. మిడ్‌క్యాప్‌సూచి జీవితకాలగరిష్టస్థాయికి ఈనెల 8వ తేదీ చేరింది. 15,642.07పాయింట్లకు చేరింది. అలాగే స్మాల్‌క్యాప్‌సూచి కూడా ఆల్‌టైమ్‌రికార్డుస్థాయికి చేరింది.జూలై 26వతేదీ 16,186.13 పాయింట్లు వృద్ధిచేసుకుంది. సెన్సెక్స్, నిఫ్టీ గడచిన ఆరు వారాల్లో మొట్టమొదటిసారి పతనం అయ్యాయి. సెన్సెక్స్ 1111.82 పాయింట్లు నిఫ్టీ 355.60 పాయింట్లు క్షీణించాయి. బిఎస్ఇ స్మాల్‌క్యాప్ సూచి మిడ్‌క్యాప్‌సూచి నష్టాలు గతవారంలో 5.59 శాతం, 4.60 శాతంగా ఉన్నాయి. ఈ కేలండర్ సంవత్సరంలోనే గతవారం ఎక్కువ నష్టాలుచవిచూసింది. గతవారంలోనే నిఫ్టీ రికార్డు స్థాయిని మార్క్‌చేసిన అరంతరంతిరిగి 9700కు చేరింది. గతమూడు వారాల్లోను జరిగిన ర్యాలీ మొత్తం బలహీన పడిందనే చెప్పాలి. అమెరికా, ఉత్తరకొరియాల మధ్యజరుగుతున్న భౌగోళిక ఉద్రిక్తతలు కూడా ఇందుకు కొంతకారణంగా ఉన్నాయి. చిన్నస్టాక్స్‌ను సహజంగా స్థానిక ఇన్వెస్టర్లే కొనుగోలుచేస్తారు. విదేశీ ఇన్వెస్టర్లు బ్లూచిప్ కంపెనీలపై ప్రాధాన్యం చూపిస్తారు. మిడ్‌క్యాప్స్ సూచి బ్లూచిప్ కంపెనీల్లో ఐదోవంతు ఉన్న కంపెనీల్లో ఉన్న ట్రేడింగ్ దోరణులను నిశితంగా పరిశీలిస్తున్న నిపుణులు భారీసంస్థలమార్కెట్‌విలువల్లో పదిశాతం స్మాల్‌క్యాప్‌సంస్థలకుఉంటుందని అంచనావేసారు.





న్యూఢిల్లీ ఎర్రకోట వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా సైనికుల పెరేడ్‌లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోడీ



మంగళవారం ఎర్రకోటపై స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం అనంతరం వేడుకకు హాజరైన చిన్నారులతో కరచాలనం చేస్తున్న ప్రధాని నరేంద్రమోడీ

విచ్ఛిన్న శక్తులపై పోరాడుదాం

కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ పిలుపు - ఎఐసిసి కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

న్యూఢిల్లీ, ఆగస్టు, 15 : ఉగ్రవాదంతో సరిసమానంగా దేశంలో హెచ్చు మీరుతున్న విద్వేష పూరిత విచ్ఛిన్న శక్తులకు వ్యతిరేకంగా అన్ని వర్గాలు కలిసి పోరాడాల్సిన అవసరం ఉందన్నారు కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అక్బర్ రోడ్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆమె జాతీయ జండా ఎగర వేసిన అనంతరం మాట్లాడుతూ, 71వ స్వాతంత్ర్య దినోత్సవం దేశ ప్రజల ఆర్థిక పురోగతికి మరింత ఆలంబన కావాలని ఆకాంక్షించారు. దేశం ముందకు సాగుతోంది, మరింత ముందుకు సాగాలి అంటూ నేతలు ప్రసంగాలు చేయటంమాని సమాజంలో చెలరేగుతున్న మతతత్వ హింసను, ద్వేషాన్ని వ్యాప్తి చేయటంలో చెలరేగుతున్న శక్తులను ఉక్కుపాదంతో అణచివేయాలంటూ కేంద్ర ప్రభుత్వానికి అన్యోపదేశంగా హితవు చెప్పారు. ప్రజల ప్రాథమిక హక్కులు కాపాడటం ప్రభుత్వాల విధి, దీనిలో జరుగుతున్న వైఫల్యం తమని ఎంతగానో ఆందోళనకు గురి చేస్తోందని, స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా దేశంలో పరిస్థితి బ్రిటీష్‌కాలం నాటికి తిరోగమనం చెందుతున్నట్లు కనిపిస్తోందన్నారు. లోపభూయిష్ట విధానాలు సరిదిద్దుకొని, మతతత్వశక్తుల పట్ల ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించడమే అత్యున్నత మార్గమని, దీనినే ప్రజలు కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు సోనియా.



మంగళవారం ఎఐసిసి కార్యాలయంలో త్రివర్ణపతాకం ఎగురవేసిన తదుపరి పార్టీ నేతలకు అభివాదం చేస్తున్న కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ

ఈ జెండా వందన కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌తో పాటు పలువురు పార్టీ సీనియర్ నేతలు హాజరయ్యారు.

ఈ దేశంలో పుట్టకున్నా, సుప్రీం న్యాయమూర్తి కాగలిగా

ఇదీ భారత రాజ్యాంగ గొప్పదనం

సామాన్యులే రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని అయ్యారు : సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహార్

న్యూఢిల్లీ, ఆగస్టు 15 : ఈ దేశ పౌరుడిగా జన్మించకున్నా, పౌరుడిగా మారాక తనకు పూర్తి సమానత్వాన్ని కల్పించడం ఈ దేశ రాజ్యాంగ గొప్పతనమని, ఇందుకు తానే పెద్ద ఉదాహరణ అని పేర్కొన్నారు సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహార్. మంగళవారం సుప్రీంకోర్టు ప్రాంగణంలో జరిగిన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలలో త్రివర్ణపతాకాన్ని ఎగురవేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ దేశంలో ఏ పౌరుడైనా తన మతం, ప్రాంతం, జాతీయతలు గొప్పవిగానే భావించుకోవాలని, జన్మత: నేను సిక్కుడనైనందుకు గర్విస్తున్నా అని వ్యాఖ్యానించారు. భారతీయ రాజ్యాంగం ఇచ్చిన సమాన హక్కులే ఇందుకుప్రధాన కారణమని



చెప్పారు. ప్రజలకు సమాన హక్కులు కల్పించడంలో ప్రపంచదేశాలలోని రాజ్యాంగాలలో కెల్లా విశిష్టమైనది భారత రాజ్యాంగమేనని అన్నారు. ఈ దేశంలో అట్టడుగు స్థాయి నుంచి అత్యున్నత పదవులలోకి ఎదిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ప్రస్తుత రాష్ట్రపతి కోవింద్, ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ప్రధాని నరేంద్ర మోడీలు ఇలా స్వయం కృషితో ఎదిగినవారేనని చెప్పారు. ఈ క్రమంలోనే తన తాత ముత్తాతలు ఈ దేశానికి స్వాతంత్ర్య రాక పూర్వం కెన్యా వలస వెళ్లిపోయిందని, తను అక్కడే జన్మించినా, భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక తిరిగి వచ్చిన తన కుటుంబాన్ని అక్కున చేర్చుకుని, తమలో ఒకడిగా చేసుకుని అందరితో సమాన అవకాశాలు కల్పించిందని, చివరికి తాను ఈ దేశ అత్యున్నత న్యాయస్థానానికి ప్రధాన న్యాయమూర్తిని అవ్వటం కూడా రాజ్యాంగం గొప్పదనమని వ్యాఖ్యానించారు జస్టిస్ ఖేఖార్.

ఉద్దేశ్యపూర్వక బకాయిలు రూ.92వేల కోట్లు

9వేల మందికి పెరిగిన మొండిబకాయిదారులు

న్యూఢిల్లీ, ఆగస్టు 15: ప్రభుత్వరంగ బ్యాంకుల్లో మొండిబకాయిలు 20శాతంవరకూ పెరిగాయి. తొమ్మిదివేల మంది ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారుల నుంచి బ్యాంకులకు 92వేల కోట్ల రూపాయలు బకాయిలు రావాల్సి ఉంది. మార్చి చివరినాటికే ఈ మొత్తం భారీగా ఉంటే మిగిలిన కాలంలో మరింత వృద్ధితో ఉంటుందని ంచనా. ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారుల బకాయిలు 92,376 కోట్ల రూపాయలుగా ఉన్నాయి. అంతకుముందు ఏడాది మార్చినాటికి రూ.76,685కోట్లు ఉన్న ఈ బకాయిలు మరింతగా పెరిగాయి. మొత్తం 20.4శాతం పెరిగినట్లు అంచనా. అదేసమయంలో ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారుల జాబితా పదిశాతంపెరిగింది. ఉద్దేశ్యపూర్వక బకాయిదారులు 8915మంది వరకూ మార్చినాటికి పెరిగిన సంఖ్యగాఉంది. అంతకుముందు ఏడాది 8167మంది ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారులు ఉన్నారు. మొత్తం 8915కేసుల్లో బ్యాంకులు ఇప్పటి వరకూ 1914 కేసుల్లో ఎఫ్ఆర్‌లు దాఖలుచేసాయి. వీటి బకాయి మొత్తంరూ.32,484 కోట్లుగా ఉంది. 2016-17 ఆర్థికసంవత్సరంలో ప్రభుత్వరంగ బ్యాంకులు ఎస్‌బిఐతోపాటు ఐదు అనుబంధ బ్యాంకులు రూ.81,683 కోట్ల రుణాలను రద్దు చేశాయి. గడచిన ఐదేళ్లలో ఇదే భారీ మొత్తంగా పరిగణిస్తున్నారు. ఈ మొత్తం అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే 41శాతం ఎక్కువగాఉంది. ఎస్‌బిఐ అనుబంధ బ్యాంకులు మొత్తం రూ.27,574 కోట్లు నిరర్థక ఆస్తులను రద్దు చేశాయి. ఎస్‌బిఐ అనుబంధ బ్యాంకులను ఈ ఏడాది ఏప్రిల్‌లో విలీనంచేసుకున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వరంగ బ్యాంకుల్లో మొత్తం స్థూల నిరర్థక ఆస్తులు అంటేమొండిబకాయిలు రూ.6.41లక్షల కోట్లుగా ఉన్నాయి. అంతకుముందు ఏడాది ఇదేకాలంలో రూ.5.02 లక్షలకోట్లుగా ఉన్నవి కాస్తా మరింతపెరిగాయి. ఉద్దేశ్యపూర్వక బకాయిల ఎగవేతదారులపై ఆర్‌బిఐ కొంతమేర నిబంధనలు కఠినతరం చేయడంతో బకాయి ఉన్న కంపెనీ ఇకపై తప్పించుకునేందుకు వీలులేకుండా ఉంది. కంపెనీలో పూర్తికాలపు డైరెక్టర్‌కాకపోయినా బకాయిలు చెల్లించాలిసన బాధ్యత వారిపైనే ఉంటుంది. కంపెనీ పూర్తికాలపు డైరెక్టర్ కాకపోయినా నిర్దిష్టమైన రుజువులు లేకుండా ఆయనపై చర్యలు తీసుకు నేందుకు అవకాశాలు ఉండేవికావు.ఇపుడా పరిస్థితి లేదు. ఆర్‌బిఐ బకాయిదారులపై నేమ్అండ్‌షేమ్ విధానం అమలుచేస్తోంది.ప్రముఖ పత్రికల్లో వీరిఫోటోలు వారి బకాయిలను ప్రచురించే చర్యలు చేపట్టింది.

ఎర్రకోటపైకి దూసుకొచ్చిన నల్ల పతంగం

నిరాఘాటంగా సాగిన ప్రధాని మోడీ ప్రసంగం- చిన్నపిల్లలు ఎగరేసిన గాలిపటంగా పేర్కొన్న పిఎంఒ

న్యూఢిల్లీ, ఆగస్టు 15 : ఎర్రకోటపై స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగాన్ని చేస్తున్న సందర్భంగా పోడియం ముందుకు నల్లటి గాలిపటం దూసుకు వచ్చి పడటం సర్వత్రా విస్మయం వ్యక్తమవుతోంది. ఎర్రకోటలో ప్రధాని త్రివర్ణపతాకం ఎగురవేత, కృష్ణాష్టమి ఇలా వరుస కార్యక్రమాల నేపథ్యంలో ఢిల్లీలో పూర్తి భద్రతా ఏర్పాట్లు చేసారు. ప్రతి ఒక్కరినీ అణువణువున పరిశోధించి ఎర్రకోట ప్రాంతాన్ని పూర్తి దిగ్బంధం చేసేందుకు 9,100 ఢిల్లీ పోలీసులతో సహా వేలాదిగా భద్రతా సిబ్బందితో గస్తి నిర్వహించినా, ప్రధానికి నిరసన తెలియజేసేందుకు పతంగిని వినియోగించడంపై సర్వత్రా ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. అనేకమంది మంత్రులు, అధికారులు, పలుదేశాల నుంచి ప్రతినిధులు, 40 వేల మంది వరకు ప్రజలు పాఠశాల చిన్నారులు ఎర్రకోటలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీంతో ఈ ప్రాంతమంతా పారామిలటరీ, బ్లాక్‌క్యాట్ కమెండోల అధీనంలో ఉన్నా, నల్లరంగు గాలిపటం దూసుకురావటంపై అధికారులు దృష్టిసారించారు. వీడియో ఫుటేజ్‌లను పరిశీలిస్తు, అనుమానిత ప్రాంతాలలో భవనాలను శోధిస్తున్నట్లు తెలియవచ్చింది. అయితే ఎర్రకోట సమీపంలో పాఠశాల చిన్నారులు పతంగులు ఎగురవేసారని, వాటిలో అనేక రంగుల పతంగులు ఉన్నా, నల్లరంగు పతంగి తెగిపడి ప్రధానివైపు దూసుకువచ్చినట్లు ప్రధాని కార్యాలయ సిబ్బంది ఒకరు చెప్పారు. 58 నిమిషాల పాటు ప్రధాని మోడీ ప్రసంగించినా, పతంగిని ఆయన గమనించలేదని పేర్కొన్నారు. ఈ ఘటనని పెద్దగా పట్టించుకోనవసరం లేదని, దీని వెనుక ఎలాంటి దుష్ట ఆలోచనలు లేవని ఆయన చెప్పారు.

యుపి మదర్సాల నుంచి వినిపించని జాతీయ గీతాలు

సిఎం ఆదిత్యనాథ్ ఆదేశాలు బేఖాతరు
జెండా వందనం, 'సారే జహాసె అచ్ఛా...'లతో సరి
మత ప్రయోజనాలే తమకు ముఖ్యమన్న నిర్వాహకులు

లక్నో, ఆగస్టు 15 : రాష్ట్రంలోని మదర్సాలన్నీ ఖచ్చితంగా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు జరపాలంటూ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను అనేక మదర్సాలు బేఖాతరు చేసాయి. మంగళవారం కొన్ని మదర్సాలలో జెండాను ఎగరేసినా, జాతీయ గీతాలను ఆలపించ కుండా కేవలం సారే జహాసు అచ్ఛా అనే దేశ భక్తిగేయాన్ని విద్యార్థులు ఆలపించడంతో కార్యక్రమాన్ని ముగించారు. కాగా మదర్సాలలో పంద్రాగస్టు నిర్వహించడంతో పాటు యావత్ కార్యక్రమాలను వీడియో చిత్రీకరించి అందించాలంటూ ఉత్తరప్రదేశ్ మదర్సా నిర్వహణా సంస్థ ఇచ్చిన ఆదేశాలు మదర్సాలలో అమలు కాలేదు. వీడియో చిత్రీకరించాలన్న నిబంధనలు తాము అమలు చేయబోమని అనేక యాజమాన్యాలు మీడియా ప్రతినిధులను సైతం కార్యక్రమల చిత్రీకరణ చేయవద్దని అనుమతించకపోవటం విశేషం. జాతీయ పండగలైన పంద్రాగస్టు, రిపబ్లిక్‌డేలలో జెండా వందనం చేయటం మినహా జాతీయగీతాల ఆలాపన ఏనాడూ జరగలేదని, తమకు కేవలం మత సాంప్రదాయాలే ముఖ్యమని ఓ మదర్సా అధినేత స్పష్టం చేసారు. అయితే ప్రభుత్వం నుంచి నిధులు పొందుతున్న అనేక మదర్సాలలో జెండా వందనాలతో పాటు జాతీయ గీతాలాపన జరిగిందని మైనార్టీ సంక్షేమాధికారులు మీడియాకు చెప్పడం విశేషం. అయితే ప్రభుత్వ ఆదేశాలు పాటించని మదర్సాలపై చర్యలు తీసుకోవటంతో పాటు నిధులు అందించే విషయంలో తగిన యోచన చేసే యత్నంలో యోగి సర్కారు ఉన్నట్లు సమాచారం.



మంగళవారం యుపిలోని ఓ మదర్సావద్ద జాతీయ జండా ఎగురవేస్తున్న నిర్వాహకులు

సుప్రీంలో షరీఫ్ రివ్యూ పిటిషన్

అనర్హత వేటుపై సమీక్షించాలని పాక్ మాజీ ప్రధాని వేడుకోలు

కరాచీ, ఆగస్టు 15 : పనామాలీక్స్‌తో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ పదవి నుంచి తొలగింపబడ్డ పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ తన అనర్హతను వ్యతిరేకిస్తూ తీర్పును సమీక్షించాలంటూ సుప్రీంలో పిటీషన్ దాఖలు చేసారు. మంగళవారం సుప్రీం సమీక్షా పిటీషన్ దాఖలు చేసినట్లు నవాజ్ తరపు న్యాయవాది ఖ్వాజా హారీస్ వెల్లడించారు. జూలై 28న ఐదుగురు సభ్యులున్న సుప్రీం ధర్మాసనం షరీఫ్, ఆతని కుటుంబ సభ్యులు, సన్నిహితులు ప్రధాని పదవిని అడ్డుపెట్టుకుని పెద్ద ఎత్తున ప్రజాధనం కూడగట్టి, విదేశాలలో ఆస్తులు సమకూర్చుకున్నట్లు పనామాలీక్స్ పత్రికలలో ఆరోపణలుపై విపక్ష నేత, క్రికెటర్ ఇమ్రాన్‌ఖాన్ పిటీషన్ దాఖలు చేసారు. దీనిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు షరీఫ్‌పై వచ్చిన రుజువవ్వటంతో అనర్హత వేటు వేసిన విషయం విదితమే. ఈ క్రమంలో ప్రధాని పదవికి రాజీనామా చేసిన షరీఫ్ తన వారసుడిగా తన సోదరుడిని ఎంపిక చేసినా, జనరల్ అసెంబ్లీకి ఎన్నికయ్యేందుకు 45 రోజులు సమయం ఉండటంతో తాత్కాలిక ప్రధానిగా తన సన్నిహితుడు షాహిద్ ఖకన్ అబ్బాసీని నియమించిన విషయం తెలిసిందే.



మరోవైపు షరీఫ్ సైతం తన కుమారుడు హుస్సేన్ నవాజ్‌కు చెందిన కంపెనీ దుబాయ్‌లో విశేష సేవలందిస్తూ, ఆర్థికంగా పుజుకోవటం వల్ల ఆస్తులు సంపాదించుకున్నవే కాని, దేశం నుంచి సంస్థ ఎలాంటి ప్రయోజనాలూ అందుకోలేదని స్పష్టం చేసారు. ఈ క్రమంలోనే సుప్రీం తీర్పును గౌరవించి పదవి నుంచి తప్పుకున్నానని, అయితే వాస్తవాలు ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉన్నందున తీర్పును పునర్‌పరిశీలించాలని కోరుతూ పిటీషన్ దాఖలు చేస్తున్నట్లు మీడియాకు చెప్పారు మాజీ ప్రధాని నవాజ్‌షరీఫ్.

పన్ను మినహాయింపులకు మార్గాలివిగో

ఉద్యోగుల రిటర్నులకు ప్రణాళిక సిద్ధం

హైదరాబాద్,ఆగస్టు 15 ప్రభాతవార్త: ఉద్యోగులకు పన్ను ఆదా చేసేలా పలు మార్గాలున్నాయి.2017 పన్ను ముగింపు దశలో పన్ను మినహాయింపులకు చేయగలిగిందేమి లేదు కానీ వచ్చే ఆర్థిక ఏడాదిలో పన్ను ప్రణాళికను ఇప్పటి నుంచే ప్రారంభిస్తే పన్ను ఆదా చేసుకోవచ్చు. అప్పుడే కనిష్ట పన్నులేకుండా రిటర్ను ఫైల్ చేసుకోవచ్చు. తల్లిదండ్రులు పిల్లలకు మంచి చదువు చెప్పిచే క్రమంలో విద్యాసంస్థల్లో లక్షల్లో ఫీజులు చెల్లిస్తున్నారు. ఈట్యూషన్ ఫీజుకు సెక్షన్ 80 సి కింద పన్ను మినహాయింపులను ఆదాయపు పన్ను శాఖకు క్లెయిం చేసుకోవచ్చు. అలాగే ఉద్యోగులకు కంపెనీ వసతి కల్పించకపోతే ఇంటి అద్దెపై మినహాయింపు పొందవచ్చు. పట్టణాలు,నగరాల్లో ఉండే ఉద్యోగులు సొంత ఇళ్లకోసం తీసుకున్న గృహ రుణాల కోసం చెల్లించే నెలసరివాయిదాలను చూపి పన్ను తగ్గించుకోవచ్చు. అసలు, వడ్డీకి, వాయిదా చెల్లింపులలో వడ్డీకి సెక్షన్ 24 కింద, చెల్లించే అసలుకు 80 సి కింద పన్ను మినహాయింపు లభిస్తుంది. ఇక పిల్లల ఉన్నత చదువుల కోసం తీసుకునే బ్యాంకు రుణాలపై ట్యూషన్ ఫీజుకు పన్ను మినహాయింపులు ఉన్నట్లే విద్యా రుణానికి చెల్లించే ఈఎంఐపైనా ప్రయోజనాలుపొందొచ్చు. విద్యార్థుల ఉపకారవేతనం లేదా గ్రాంట్లపై ఆదాయపు పన్ను లేదు. పదవీ విరమణచేసిన వారు డబ్బు సమకూర్చుకునేలా ప్రవేశపెట్టిన పెన్షన్‌పండ్స్‌లో డిపర్ట్ యాన్యూటీ, ఇమ్మీడియట్ యాన్యుటి రెండుగా ఉంటాయి. డిపర్ట్ యాన్యూటిలో పదవీ విరమణ వరకు ప్రతిఏడాదీ పెట్టుబడి పెడుతూ పదవీ విరమణ తదుపరి అందులోంచి 60% తీసుకొని మిగిలిన మొత్తాలను యాన్యుటీ ఫండ్స్‌లో పెట్టుబడిగా మార్చాలి. ఇమ్మిడియట్ యాన్యుటీల్లో ఒకేసారిపెద్ద మొత్తం పెట్టుబడి పెట్టి నెలవారీ పించను పొందవచ్చు. అలాగే విహార యాత్రలు ఖర్చులను కూడా పన్ను మినహాయింపు ఉంది. ఈమేరకు ఎల్‌టిసి ఖర్చులపై పన్ను మినహాయింపులకు క్లెయిం చేయవచ్చు.

వైద్య ఖర్చులకూ వర్తింపు

వైద్య ఖర్చులు నుంచి స్వాంతన పొందేందుకు ఆరోగ్య భీమా లేదా ముందస్తు వైద్య పరీక్షల ఖర్చులపై సుమారు 60 వేల వరకూ పన్ను మినహాయింపు పొందేందుకు అవకాశం ఉంది. ఇక జీవిత భీమాకు సైతం సెక్షన్ 80 సి కింద కట్టే ప్రీమియంలో గరిష్టంగా 1.50 లక్షల వరకు మినహాయింపు కోరవచ్చు. అలాగే కంపెనీలు ఉద్యోగులకు పిఎఫ్ రూపంలో డబ్బు జమ చేస్తుంటే వేతనంలో మినహాయించే డబ్బును 80సి కింద మినహాయింపు చూపొచ్చు. పిఎఫ్ వడ్డీ, మెచ్యూరిటి సొమ్ముకు సైతం పన్ను మినహాయింపు ఉంది ఉద్యోగులు తమ కూతురు పేరిట డబ్బు పొదుపుకు ప్రయోజకారి సుకన్య సమృద్ధి యోజన. ఈ పథకంలో రాబడి కొంత ఎక్కువే. అయినా రిస్క్ లేనిది ఇంది. దీని డిపాజిట్ సొమ్ముకు 80సి కింద పన్ను మినహాయింపు ఉంది. అలాగే పోస్టాఫీసు డిపాజిట్ల పైపన్ను మినహాయింపు సౌకర్యం ఉందని గమనించండి.

వరదల్లోనూ ఎగిరిన మువ్వన్నెల జెండా

అసోంలో వరదల్లో మోకాలు నీట మునిగిన పాఠశాల
పంద్రాగస్టు నిర్వహించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు

గువాహతి, ఆగస్టు 15 : ఓ వైపు రాష్ట్రంలో గత కొంత కాలంగా కురుస్తున్న భారీ వర్షాలకు తమ పాఠశాల నీట మునిగినా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకోవాలన్న విద్యార్థుల ఆకాంక్షని నెరవేర్చారు అక్కడి ఉపాధ్యాయులు. అస్సాంలోని వరదధాటికి ధుబ్రీ జిల్లాలో నస్కారాలో ఉన్న ప్రాథమిక పాఠశాల ఈ నెల 13 నుంచి నీటమునిగిఉండటంతో పాఠశాలకు సెలవులిచ్చేసారు. అయితే మంగళవారం దేశమంతటా 71వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నవేళ తమ పాఠశాలలోనూ వేడుకలు జరపాలని శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు టాజిమ్ ప్రత్యేకసమావేశం నిర్వహించి నిర్ణయించారు. ఇందుకు విద్యార్థులతో ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారంచుట్టారు. అయితే వరదలు అతలాకుతలం చేయటంతో తమ పాఠశాలలో జెండా పండుగ జరగదని విద్యార్థులు మారాం చేస్తున్న విషయాన్ని గమనించిన ప్రధానోపాధ్యాయుడు సహచర ఉపాధ్యాయులతో కల్సి మోకాలి నీటిలోనే పాఠశాలను చేరుకుని, జెండా వందన కార్యక్రమాన్ని చేసారు. ఈ కార్యక్రమంలో ఇద్దరు పాఠశాల విద్యార్థులు కూడా పాల్గొన్నారని, వరదనీటిలో చిన్నారులను ఎక్కువ సమయం ఉంచడం శ్రేయస్సు కానందున జెండా ఎగురువేత అనంతరం జాతీయ గీతం, వందేమాతరం ఆలపించామని పాఠశాల ఉపాధ్యాయుడు రహ్మాన్ చెప్పారు. ఏది ఏమైనా జెండా పండుగ అంటే తమకు కార్యాలయ సెలవు రోజు అని అనుకునే అధికారులు ఉన్న క్రమంలో వరదనీటిలో పాఠశాల మునిగినా జెండాపండగ నిర్వహించిన ఉపాధ్యాయుల పట్ల సర్వత్రా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.



అసోంలోని ధుబ్రీ జిల్లా నస్కారాలో నీట మునిగిన పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలు జరుపుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

యోగి ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి

సిపిఐ నేత చాడ వెంకటరెడ్డి డిమాండ్



గోరఖ్‌పూర్ శిశువుల మరణానికి కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి ఘటిస్తున్న చాడ వెంకటరెడ్డి, తదితరులు

హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 15 ప్రభాతవార్త: ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో పసిపిల్లలను బలిగొన్న ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అధిత్యనాథ్ ప్రభుత్వాన్ని తణమే బర్తరఫ్ చేయాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. కాషాయిలు కసాయిలుగా మారారని, సన్యాసి అయిన అధిత్యనాథ్ శిశువులను చంపుతారా?అని ఆయన ప్రశ్నించారు. నేడు దేశవ్యంగా ప్రజలు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకులు జరుపు కుంటుండాగా సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో మంగళవారం ట్యాంక్ బండ్ వద్దగల డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఎదుట అనేకమంది సిపిఐ కార్య కర్తలు కొవ్వొత్తులతో శిశువులకు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించిన సందర్భంగా ఆయన ప్రసంగించారు. గోరఖ్‌పూర్ ఆసుపత్రిలో అక్సిజన్‌కు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం డబ్బులు చెల్లించక పోవడంతోనే అక్సిజన్ కంపెనీ గ్యాస్ సరఫరాను నిలిపివేసిందని, దీంతో 70 మంది శిశువులు ప్రాణాలను కోల్పోయారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శిశు వులు మరణానికి ఆ రాష్ట్ర ప్రభుత్వమే కారణమని స్పష్టం చేశారు. కేంద్ర, రా ష్ట్ర ప్రభుత్వాలు వైద్యాన్ని గాలికి వదిలివేశాయని, రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులైన విద్యా, వైద్యంను అమలు చేయకపోవడం దారుణమన్నారు. సన్యాసులు, దేశాన్ని, రాష్ట్రాలను పాలిస్తే పరిస్థితులు ఇలాగే ఏర్పడతాయని సన్యాసు లకు పిల్లలు, వారి తల్లిదండ్రుల బాధలు తెలియవని, పసిపిల్లల మరణాలు సర్వసాధారణమేనని బిజెపి జాతీయ అధ్యక్షుడు అమీత్‌షా, ప్రధాని నరేంద్రమోదీ ఎర్రకోటపై శిశువుల మరణం బాధకరంగా ఉందని వ్యాఖ్యానించి చేతులు దులుపుకున్నారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆర్.శంకర్‌నాయక్, బి.వెంకటేశ్, ఎస్.ఛాయాదేవి, ఎం.అనిల్‌కుమార్, సలీంఖాన్, రాజేందర్, చంద్ర మోహన్ విరేశం, తదితరులు పాల్గొన్నారు.

పక్కదారి పడుతున్న ఫ్రెండ్లీ పోలీసింగ్

- ఉన్నతాధికారుల అజమాయిషీ కొరవడడంతో అడ్డదారులు తొక్కుతున్న కిందిస్థాయి అధికారులు
- పేట్ బషీరాబాద్, మోమీన్‌పేట్‌లలో విచారణ పేరిట అమాయకులను చావబాదిన పోలీసులు
- ఎల్‌బి నగర్‌లో లారీ డ్రైవర్లపై బౌన్సర్ల చేత దాడి చేయించిన ఆర్టీఏ అధికారిణి...నోరు మెదపని పోలీసులు
- నేరెళ్లలో ఇసుక మాఫియాకు కొమ్ముకాసి దళితులపై లాఠీ దెబ్బలు
- తాజాగా రాయదుర్గంలో భూతగాదా కేసులో ఏకంగా అదనపు డిసిపి సహా నలుగురి బాగోతం రట్టు
- అదనపు డిసిపి సహా అందరిపైనా కేసుల నమోదు, క్షేత్రస్థాయి అధికారుల అడ్డగోలు వ్యవహారంతో దిగజారుతున్న పోలీసు ప్రతిష్ట

డి. మురళీధర్ అమర్‌నాథ్/ హైదరాబాద్

పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీసింగ్. (తెలుగులో ప్రజా మిత్రుత్వ పోలీసింగ్ అని అర్థం) తెలంగాణ పోలీసులు ప్రతీసారి చెబుతున్న మాటలివి. ప్రజలతో మమేకం అవడం కోసం, అన్ని విషయాల్లో వారి సహాయ సహకారాలు తీసుకునేందుకోసం ఈ అంశాన్ని పదే పదే చెబుతూ పోలీసు శాఖ పేరు ప్రతిష్టను పెంచేందుకు ఉన్నతాధికారుల తోపాటు సర్కారు కూడా నిత్యం ప్రయత్నిస్తూనే వుండడం గమనార్హం. కానీ ఇదంతా నాణానికి ఒకవైపు మాత్రమే. రెండవ వైపు వున్న అంశాలు పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీ సింగ్ పక్కదారి పడుతుండడంపై ప్రజలతో పాటు అన్ని వర్గాల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. గడచిన ఆరు నెలల వ్యవధిలో వెలుగు చూసిన కొన్ని ఘటనలు ఇందుకు ఉదాహరణలుగా నిలుస్తాయని చెప్పాలి. సైబరాబాద్ పరిధిలోని పేట్ బషీరాబాద్ పోలీసు స్టేషన్‌లో ఓ యువ ఎస్ఐ సివిల్ వివాదంలో ఒక వ్యక్తిని పోలీసు స్టేషన్‌కు అక్రమంగా తీసుకువచ్చి గొడ్డును బాదినట్లు బాది, బాధితుడి హాహాకారాలను సెల్‌ఫోన్లో తనకు ఫిర్యాదు చేసిన వ్యక్తికి వినిపించడం సంచలనం రేపింది. ఈ ఘటన మరువక ముందే రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్న రంగారెడ్డి జిల్లాలోని మోమీన్‌పేట్‌లో ఓ వ్యవసాయ అధికారిణి ఫిర్యాదు మేరకు నిజానిజాలు విచారించకుండా ఒక యువకుడిని పోలీసు స్టేషన్‌కు పిలిపించిన ఎస్ఐ సహచర కానిస్టేబుళ్లతో చావగొట్టగా ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ ఆ యువకుడు ఆసుపత్రిలో నెలల పాటు వుండాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీని తరువాత సిరిసిల్ల జిల్లా నేరెళ్లలో ఇసుక మాఫియాకు కొమ్ముకాసిన పోలీసులు అమా యకదళితులను లాఠీలతో చావగొట్టిన ఉదంతం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. ఇక తాజాగా సైబరాబాద్ పరిధిలోని రాయదుర్గం ప్రాంతంలో ఓ భూతగాదా వి షయంలో ఏకంగా అదనపు డిసిపి, ఇన్‌స్పెక్టర్, ఎస్ఐ, కానిస్టేబుళ్లు అడ్డంగా దొరికిపోయిన వైనం మరో సంచలనానికి తెరలేపింది. క్షేత్ర స్థాయిలో పనిచేసే అధికారులపై ఉన్నతాధికారుల అజమాయిషీ కొరవడడంతోనే ఇలాంటి అడ్డగోలు వ్యవహారాలు వెలుగు చూస్తున్నాయని చెప్పాలి. రాష్ట్రంలో ఇంతకు ముందు కూడా ఈ తరహా ఘటనలు అనేకం వెలుగు చూశాయి. ఇటువంటి ఘటనలు పోలీసు శాఖ ప్రతిష్టను దిగజార్చు తుండగా సర్కారు పరువును బజారుకీడుస్తున్నాయి.

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక ఇతర విభాగాలతో పోలిస్తే పోలీసు శాఖకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇవ్వడం తెలిసిందే. భారీ నిధులతో పాటు మౌలిక వసతుల కల్పన, కొత్త యూనిట్‌ల ఏర్పాటు వంటివి వేగంగా జరిగాయి. ఇదే సమయంలో ఇతరత్రా అంశాలలో కూడా పోలీసు శాఖకు సర్కారు భారీ తోడ్పాటును అం దించడం తెలిసిందే. పోలీసు శాఖకు ఇన్ని వసతులు సమకూర్చిన సర్కారు ఇదే సమయంలో ప్రజలచేత మర్యాదగా మెలగాలని, వారి గౌరవ మన్నలను పొందాలని నిత్యం చెబుతూనే వుంది. ఇదే సమయంలో సివిల్ వివాదాలు, అనవసర గొడవల్లోకి వెళ్లరాదని కూడా హెచ్చరిస్తూనే వుంది. ఫిర్యాదుల విషయంలో ఒకటికి పదిమార్లు ఆచీ తూచీ వ్యవహరించాలని మరోవైపు ఉన్నతాధికారులు కిందిస్థాయి అధికారులకు నిత్యం చెబుతూనే వున్నారు. కానీ క్షేత్ర స్థాయిలో జరుగు తున్న ఘటనలు ఇందుకు పూర్తిగా భిన్నంగా వుండడం ఓవైపు ఉన్నతా ధికారులకు షాక్‌ల మీద షాక్‌లు ఇస్తుండగా మరోవైపు ప్రజల్లో పోలీసు శాఖ పరువు మరింత పలచన అవు తోంది. గత మార్చి నెలలో పేట్‌బషీరాబాద్ పోలీసు స్టేషన్‌లో భూ వివాదం కారణంగా ఒక యువ ఎస్ఐ ఒక పార్టీ తరపునా వకాల్తా పుచ్చుకుని దీనిపై ఫిర్యాదు తీసుకున్నాడు. అనం తరం ఈ ఫిర్యాదు ఆధారంగా రెండవ పార్టీకి చెందిన వ్యక్తిని తెలివిగా ఒక చోట రమ్మని పిలిచి జీపులో పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చి గొడ్డును బాదినట్లు చావబాదాడు. ఈ ఘటనలో ఎస్ఐకి కొందరు కానిస్టేబుళ్లు కూడా సహకరించారు. ఇదే సమయంలో బాధితుడి ఆర్తనాదాలను ఎస్ఐ తన సెల్‌ఫోన్ ద్వారా మొదటి పార్టీకి వినిపించి ఎక్కువ డబ్బులు డిమాండ్ చేశాడు. కాగా ఈ ఘటనను బాధితుడి తరపున వున్న మరో వ్యక్తి తన సెల్‌ఫోన్‌లో తెలివిగా చిత్రీకరించి సోషల్ మీడియాలో వుంచడం తో పోలీసుల బండారం రట్టయింది. ఈ ఘటనపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి అమాయకుడిని చావబాదిన ఎస్ఐతో పాటు ఇతర సిబ్బందిపై కేసులు నమోదు చేయగా వారం రోజుల పాటు వారంతా పారిపోయారు. చివరగా వారంతా కోర్టు నుంచి బెయిలు తీసుకున్నారు. ఈ కేసులో ఉన్నతాధికారులు కొందరిపై వేటు వేశారు. అయినప్పటికీ పోలీసుల చేతిలో చావుదెబ్బలుతిన్న వ్యక్తి ఆసుపత్రిలో కోలుకోవడానికి చాలా రోజులు పట్టింది. ఇందుకుగానూ వైద్యం కోసం భారీగా ఖర్చు చేయాల్సి వ చ్చింది. ఈ ఘటన తరువాత రంగారెడ్డి జిల్లా మోమీన్‌పేట్‌లో జరిగిన మరో ఉదంతం పోలీసు శాఖను మరింత ఇరుకున పెట్టింది. బిటెక్ చదివిన ఓ నిరుద్యోగి సొం తంగా ఎరువులు, క్రిమి సంహారాల మందుల దుకాణం పెట్టుకునేందుకు వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగా ఇందుకు 20 వేల రూపాయల లంచం కావాలని స్థానిక వ్యవసాయ అధికారిణి డిమాండ్ చేసింది. లంచం ఇచ్చేందుకు ఆ యువకుడు నిరారించి, దీనిపై ఎసిబికి ఫిర్యాదు చేశాడు. అయితే ఈ విషయమై రహస్యంగా దర్యాప్తు చేయాల్సిన ఎసిబి అధికారులు రచ్చ చేయడంతో విషయం కాస్తా లీక్ అయ్యింది. దీంతో ఆగ్రహం చెందిన వ్యవసాయ అధికారిణి తనను కలిసిన కన్నారెడ్డి అనే యువకుడిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనను వేధిస్తుండ డంతో పాటు విధులకు ఆటంకం కలిగిస్తున్నాడని ఆమె ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదుపై మోమీన్‌పేట్ పోలీసులు ఎలాంటి విచారణ చేయకుండా నిజా నిజాలు తెలుసుకోకుండా కన్నారెడ్డిని స్టేషన్‌కు పిలిపించారు. అనంతరం ఎస్ఐ రాజుతో పాటు ఇతర సిబ్బం ది కన్నారెడ్డిని ఒళ్లు హూనమయ్యేలా చావబాదడంతో పాటు గుంజీలు కూడా తీయించారు. పోలీసుల దెబ్బలకు తాళలేక పోయిన ఆ యువకుడు రెండు మూత్ర పిండాలు దెబ్బతిని నాలుగు నెలల పాటు ఆసుపత్రి పాలయ్యాడు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు యువ కుడిని చావబాదిన ఎస్ఐతో పాటు ఇంకొందరు కానిస్టేబుళ్లపై కేసులు నమోదు చేయడంతో పాటు వారిని బదిలీ చేశారు. ఈ ఘటనలు అలా వుంచితే రవాణా శాఖలో సహాయ అధి కారిగా వున్న స్వాతి గౌడ్ ఒక లారీ డ్రైవర్‌ను బౌన్సర్ల చేత చావబాదించడం సంచలనం రేపింది. ఈ ఘటనలో డ్రైవర్‌ను చావగొట్టిన సదరు అధికారిణి తనపైనే డ్రైవర్ దౌర్జన్యం చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేసిం ది. ఈ ఫిర్యాదుపైనా పోలీసులు నిజానిజాలు విచారించకుండా లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు. చివరకు దీనిపై బాధితుడు తనపై జరిగిన దౌర్జన్యంపై స్థానికంగా వున్న సిసి కెమెరాలలోని ఫుటేజీలను మీడియాకు విడుదల చేయడంతో ఈ వ్యవహారం పెద్ద దుమారం రేపింది. దీనిపై విచారించిన రవాణా శాఖ ఉన్నతాధికారులు స్వాతి గౌడ్ నిబంధనలకు విరుద్ధంగా మరోచోట లారీలను తనిఖీ చేసిందని, దీంతో పాటు లారీ డ్రైవర్‌పై బౌన్సర్ల చేత దౌర్జన్యం చేయించిందని తేలడంతో ఆమెపై వేటు వేశారు. కాగా ఈ ఘట నలో ఆమెపై ఎలాంటి కేసులు నమోదు చేయక పోవడం గమనార్హం. ఈ ఘట నలకన్నా భిన్నమైనది నేరెళ్లలో ఇసుక మాఫియాకు కొమ్ముకా సిన పోలీసులు దీనిని అడ్డుకున్న దళితులపై లాఠీలు ఝుళిపించారు. పోలీసుల లాఠీ దెబ్బలకు తాళలేని పలువురు ఇప్పటికీ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. నేరెళ్ల ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ ఘటనపై ప్రతిపక్షాలతో పాటు హక్కుల సంఘాలు కూడా ఆందోళన చేయడంతో దిగివచ్చిన సర్కారు ఎస్ఐపై బదిలీ వేటు వేసి ఈ ఘటనపై డిఐజి చేత విచారణకు ఆదేశించింది.

భూతగాదాల్లో అడ్డంగా దొరికిపోయిన అదనపు డిసిపి అండ్ కో...

ఇదంతా ఒక ఎత్తయితే తాజాగా వెలుగు చూసిన మరో గోల్‌మాల్ వ్యవ హారంలో ఏకంగా ఓ అదనపు డిసిపి స్థాయి అధికారి పాత్ర వుండడం సంచలనం రేపింది. సంగారెడ్డిలో వివాదంలో వున్న ఓ భూమికి సంబం ధించి రాచకొండ హెడ్ క్వార్టర్స్ అదనపు డిసిపిగా వున్న పులిందర్ రెడ్డి సైబరాబాద్‌లోని రాయదుర్గం పోలీసులపై ఒత్తిడి తెచ్చి అబూబకర్ అనే రియల్టర్‌పై తప్పుడు కేసులు నమోదు చేయించడంతో పాటు అతని నుంచి బలవంతంగా 60 లక్షల రూపాయల విలువ చేసే చెక్కులను తీసుకున్నాడు. రియల్టర్‌గా వున్న తన కూతురు ఐశ్వర్య రెడ్డికి ఆర్థికంగా ప్రయోజనం చేకూర్చేందుకే పులిందర్ రెడ్డి ఇలా చేశాడని, బాధితుడు అబూ బకర్ సైబరాబాద్ పోలీసు కమిషనర్ సందీప్ శాండిల్యాకు ఫిర్యాదు చేయడంతో ఈ బండారం రట్టయింది. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన కమిషనర్ పులిందర్‌రెడ్డితో పాటు రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ దుర్గా ప్రసాద్, ఎస్ఐ రాజశేఖర్, కానిస్టేబుల్ లక్ష్మీ నారాయణలపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. కొత్వాల్ ఆదేశాల మేరకు అదనపు డిసిపితో పాటు మిగతా ముగ్గురిపై ఐపిసి 448, 365, 342,384, 147, 506, రెడ్‌విత్ 149 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి వీరిని విధుల నుంచి తొలగించారు. కాగా ఈ ఘటన రాష్ట్ర పోలీసు విభాగంలో కలకలం రేపింది. పులిందర్ రెడ్డిపై ఇంతకు ముందు కూడా ఆరోపణలు వున్నాయి. తనకు సంబంధం లేని వ్యవహారాల్లో తలదూర్చి ఇతరులను బెదిరించినట్లు ఆయనపై అభియోగాలున్నాయి. పోలీసు శాఖలో ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు విరుద్ధంగా జరిగిన ఈ ఘటనలు సర్కారు పరువును బజారుకీడ్చగా పోలీసుశాఖ ప్రతిష్టలను పూర్తిగా దిగజార్చాయి. ఇటు వంటి ఘటనలు అనేకం జరిగినా వెలుగులోకి రాకపోవడం విశేషం. ఈ విషయంలో సర్కారు ఇకనైనా కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

సమస్యలతో సతమతమవుతున్న ప్రాజెక్టులు

- మారుతున్న పథకాల డిజైన్లు, పెరుగుతున్న అంచనాలు, భూసేకరణ
- అనుమతుల్లోనూ ఎదురవుతున్న సమస్యలు, సరిపోని నిధులు

హైదరాబాద్ ఆగస్టు 15, ప్రభాతవార్త: గడువులోగా చేపట్టిన ప్రాజెక్టులను పూర్తి చేయాలని తెలంగాణ ప్రభుత్వం కోటి ప్రయత్నాలు చేస్తుంటే అవి శతకోటి సమస్యలతో సతమతమవుతున్నాయి. ఒక సమస్యను పరిష్కరించుకుంటే మరో సమస్య వెంటనే వచ్చి పడుతోంది. దీంతో ప్రాజెక్టుల పనులు ఒక అడుగు ముందుకు, రెండడుగులు వెనక్కు అన్న చందంగా తయారైంది. పనుల్లో జాప్యం, పలు ప్రాజెక్టుల సామర్థ్యం పెంపు, వాటికి భూసేకరణ, డిజైన్లను అనుమతులు, పర్యావరణ అనుమతులు, పొరుగు రాష్ట్రాల నుంచి ఎదురవుతున్న సమస్యలు వంటివి ప్రాజెక్టుల పనుల వేగాన్ని తగ్గిస్తుండడంతో వాటి అంచనా వ్యయాలు ఊహించనంత ఎక్కువగా పెరుగుతున్నాయి. దీంతో ముందు వేసుకున్న అంచనా మేర కేటాయించిన నిధులు వాటి పూర్తికి ఏమాత్రం సరిపోవడం లేదు. నాబార్డు, జాతీయ బ్యాంకులు, కేంద్రం సహాయం కోసం ప్రయత్నిస్తున్నా అవి ఆశించిన మేర ఫలితాన్ని ఇవ్వడం లేదు. తాము కేటాయించిన నిధులను సైతం పూర్తిగా ఇవ్వలేకపోవడం, అదనపు నిధులు రాకపోవడంతో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల పూర్తిచేయడం టిఆర్ఎస్ సర్కార్‌కు సవాల్‌గా మారింది.కాళేశ్వరానికోసం కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేయగా తొలుత ఆంధ్రాబ్యాంకు కన్సార్టియం ద్వారా రూ.7400కోట్లు రుణం రాగా తాజాగా రెండో విడతలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ కన్సార్టియంతో సంప్రదింపులు జరపగా దాని ఆధ్వర్యంలో రూ.11,400కోట్ల రుణం ఇవ్వడానికి బ్యాంకులు ముందుకు వచ్చాయి. కాళేశ్వరం మొత్తం అంచనా ఇప్పటికే రూ.80వేల కోట్లు దాటింది. ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు ఏడాదికి రూ.6వేల కోట్లే. అంటే దీని పూర్తికి నిధుల విషయంలో ఇంకా ఎక్కువ కసరత్తులు చేయాల్సి ఉంది. అసలు నిధుల్లోనే కోత పడిందంటే ప్రాజెక్టుల నిర్మాణాలు, వ్యయం, అనుమతుల వంటి విషయాల్లో అనేక లోటుపాట్లు కూడా వీటి నిర్మాణాలు పూర్తయి ఫలాలు అందడానికి అవరోధంగా మారాయి. అధికారులు నిర్మాణాలపై చూపుతున్న శ్రద్ధ అనుమతులు ఇతరత్ర పనులపై చూపడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఉదహరణకు పరిశీలిస్తే... కల్వకుర్తి ప్రాజెక్టుకు ఏడేళ్ల క్రితం అంచనా రూ.2990కోట్లు. తర్వాత అంచనాలు భారీగా పెరిగాయి. ఇప్పటి వరకు ఈ ప్రాజెక్టుకోసం రూ.3264కోట్లు ఖర్చు చేశారు. కేవలం 150ఎకరాల అటవీ భూమికి అనుమతి లేని కారణంగా ఈ ప్రాజెక్టు నుంచి ఆయకట్టుకు నీరందడం లేదు. దేవాదులను రూ.9427కోట్లతో చేపట్టగా దీని అంచనావ్యయం రూ.13445కోట్లకు పెరిగింది. ఇప్పటి వరకు రూ.8390కోట్లతో పనులు చేసినా కేవలం 830ఎకరాల అటవీ భూమికి సంబంధించి అనుమతులు తీసుకోలేదు. భీమా ప్రాజెక్టులోనూ భూసేకరణ సమస్యనే నెలకొంది. ఎస్సారెస్పీ రెండో దశలో ఆర్అండ్‌బి రోడ్ల సమస్యలు, వరదకాల్వ పనుల్లో పునరావాసం, నెట్టెంపాడు విషయంలో రైల్వే క్రాసింగ్ వంటి సమస్యలు ఉన్నాయి. ఇలాంటి సమస్యలను అధిగమించడంలో శ్రద్ధ చూపకపోవడం వల్ల నిర్మాణాల్లో జాప్యం జరుగుతోంది. ఈ సమస్యలతో ఇప్పటికే 7 భారీ, 8 మధ్యతరహా ప్రాజెక్టుల అంచనాలను సవరించాల్సి వచ్చింది. ఈ 15ప్రాజెక్టుల వాస్తవ అంచనా రూ.23907.44కోట్లు కాగా పెరిగి రూ.53,800.71కోట్లకు చేరుకున్నాయి. అంటే కేవలం సమస్యల పరిష్కారంలో జాప్యం కారణంగా ఈ 15ప్రాజెక్టుల అంచనా వ్యయం రూ.9893.27కోట్లు పెరిగింది. ఇదే నెలలో కల్వకుర్తి, మత్తడివాగు,నీల్వాయి ప్రాజెక్టుల సవరించిన అంచనాలు కూడా ఆమోదం పొందాయి. ఈ 15ప్రాజెక్టుల పరిస్థితి ఇలా ఉంటే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు మోత మోగించింది. దీనిని తొలుత రూ.35,200కోట్లతో పరిపాలనాపరమైన అనుమతులిచ్చి ఆమోదించారు. ఈ అంచనాల మేరకు నిర్ణయించిన ప్రకారం శ్రీశైలం నుంచి 60రోజుల్లో 90టిఎంసీల నీరును తీసుకుని 10లక్షల ఎకరాలకు సాగునీరివ్వాలని నిర్ణయించారు. తర్వాత దీని సామర్థ్యాన్ని పెంచి 60రోజుల్లో 120టిఎంసీల నీటిని తీసుకుని 12.3లక్షల ఎకరాలకు పెంచారు. ఫలితంగా దీని అంచనా రూ.50,985కోట్లకు చేరింది. ఈ ఒక్క దానికే రూ.15,785కోట్లు పెరిగింది. ఇందులో స్టాండర్డ్ షెడ్యూల్ల రేట్లు, వ్యాట్, ఎక్సయిజ్ డ్యూటీ వంటివి కూడా ఉన్నాయి. దీనికి డిస్ట్రిబ్యూటరీ కాల్వల సర్వే కావాల్సి ఉంది. ఇది కూడా పూర్తయితే వీటి నిర్మాణానికి రూ.10వేల కోట్లు అవసరమవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇలా వివిధ ప్రాజెక్టుల పెరిగిన అంచనాలకు కాళేశ్వరం అంచనాలను కూడా కలుపుకుంటే మొత్తం ప్రాజెక్టుల అంచనా వ్యయం రూ. మూడు కోట్లకు చేరుకుంటోంది.

చేయాల్సిన భూసేకరణ 90వేల ఎకరాలు: రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులకోసం ఇప్పటికే సేకరించిన భూమి పోనూ మరో 90వేల ఎకరాలను సేకరించాల్సి ఉంది. దీంతో అందరి చూపు 2013 భూసేకరణ చట్ట సవరణ బిల్లుపైనే అందరి దృష్టి కేంద్రీకృతమై ఉంది. ఈ బిల్లు చట్టంగా మారితే తప్ప ఈ భూసేకరణ సాధ్యం కాదు. ఇప్పుడు కేంద్రం ఆమోదంతో ఈదిశగా ఓ అడుగు పడినట్లయింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భారీ, మధ్య, చిన్న తరహా ప్రాజెక్టులకు మొత్తం 3,67,218.03ఎకరాలు అవసరం. దీనిలో ఇప్పటి వరకు 2,77,409.23 ఎకరాలను సేకరించారు. అంటే మరో 89,808.80ఎకరాలు సేకరించాల్సి ఉంది. దీనిలో ప్రధాన ప్రాజెక్టుల కింద సేకరించాల్సిన భూమిని పరిశీలిస్తే.. ఒక్క కాలేశ్వరం పరిధిలోని పథకాలు, ప్రాజెక్టులకు 35,729ఎకరాలు సేకరించాల్సి ఉంది. మరో ప్రధాన ప్రాజెక్టు పాలమూరు - రంగారెడ్డి కోసం12,445ఎకరాలు, ప్రాణహిత కోసం 4,505ఎకరాలు, దేవాదుల కోసం 5,642ఎకరాల భూమి సేకరించాల్సి ఉంది.




మంగళవారం హైదరాబాద్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపి అసదుద్దీన్

ప్రైవేటు ఆసుపత్రుల్లోకి ప్రభుత్వ మలేరియా కిట్లు!

ఆశా వర్కర్లకు బదులు ల్యాబ్ టెక్నీషియన్ల చేతుల్లోకి

వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లో వెలుగు చూసిన వైనం



హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త: ప్రభుత్వ ఆసుపత్రులలో ఉండాల్సిన మలేరియా కిట్లు ప్రైవేటు ఆసుపత్రులకు చేరుతున్నాయి. వరంగల్, మహబూబాబాద్, జనగామ జిల్లాల్లో వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు ప్రైవేటు ఆసుపత్రులలో తనిఖీలు చేసిన సందర్భంగా ఈ విషయం వెలుగు చూసింది. మలేరియా వ్యాధి సోకిందీ లేనిదీ ఈ కిట్ల ద్వారానే పరీక్షలు చేసి నిర్ధారిస్తారు. అయితే, ఈ కిట్లు ప్రైవేటు ఆసుపత్రులకు ఎలా చేరుతున్నాయనే విషయాన్ని మలేరియా విభాగం ఉన్నతాధికారులు సైతం చెప్పలేక పోతున్నారు. ప్రస్తుత వర్షాకాలంలో మలేరియా, చికున్ గున్యా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వాటిని పరీక్షల ద్వారా నిర్ధారించి వెంటనే చికిత్సలు అందజేయడానికి రాష్ట్ర మలేరియా విభాగం ఆధ్వర్యంలో రోగ నిర్ధారణ కిట్లను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీ), కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఔషధ, మౌలిక సౌకర్యాల కల్పన సంస్థ (టీఎస్ఎంఎస్ఐడీసీ) రాష్ట్రానికి ఎన్ని కిట్లు అవసరం అవుతాయనే అంచనా వేసి వాటిని ఇండెంట్ రూపంలో కేంద్ర ప్రభుత్వ అధీనంలోని సెంట్రల్ డ్రగ్ స్టోర్‌కు పంపిస్తారు. టీఎస్ఎంఎస్ఐడీసీ పంపించిన ఇండెంట్ ఆధారంగా కేంద్ర మలేరియా విభాగం అధికారులు రాష్ట్రానికి కిట్లను పంపిణీ చేస్తారు. ఇవి జిల్లాలోని ప్రాజెక్టు అధికారుల ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చేరతాయి. జిల్లాలలోని గ్రామీణ, మారుమూల ప్రాంతాలు, ఏజెన్సీ ఏరియాల్లో నివసించే నిరుపేద ప్రజలు దోమ కాటుకు గురైన సందర్భంలో వారికి మలేరియా సోకిందీ లేనిది తెలుసుకోవడానికి పీహెచ్‌సీలనే ఆశ్రయిస్తారు. అయితే, ఇవి ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో లేకుండా ప్రైవేటు ఆసుపత్రులకు చేరుతుండటంతో ఈ సౌకర్యం అందుబాటులో లేక తప్పనిసరి పరిస్థితులలో ప్రైవేటు ఆసుపత్రులనే ఆశ్రయిస్తున్నారు. ఇదే అదనుగా ప్రైవేటు ఆసుపత్రులు మలేరియా నిర్ధారణ పరీక్షల పేరుతో అడ్డంగా దోచుకుంటున్నారు. ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూరు పట్టణంలోని ఓ ఆసుపత్రిలో మలేరియా రోగ నిర్ధారణ పరీక్షల కోసం వెళ్లిన రోగులకు సంబంధిత ఆసుపత్రి ల్యాబ్ టెక్నీషియన్ ప్రభుత్వం సరఫరా చేసిన మలేరియా నిర్ధారణ కిట్‌తో పరీక్షలు చేశారు. ఈ విషయం బయటపడటంతో అక్కడి జిల్లా కలెక్టర్ దేవసేన ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఆ ఆసుపత్రిలో తనిఖీలు చేయగా మొత్తం 9 మలేరియా నిర్ధారణ కిట్లు బయటపడ్డాయి. వాటిలో రెండు కిట్లు తెరచి ఉండగా, మరో 7 ఇంకా సీల్‌లోనే ఉండటం విశేషం. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఏదో ఒక జిల్లా ప్రాజెక్టు అధికారి ద్వారా ప్రైవేటు ఆసుపత్రిలో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ వీటిని తెప్పించినట్లు ప్రాథమికంగా బయటపడింది. వీటిని సీజ్ చేసిన స్థానిక వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు ఇవి ఎక్కడి నుంచి ల్యాబ్ టెక్నీషియన్‌కు అందాయనే విషయంపై ఆరా తీస్తున్నారు.

విచారణ నిర్వహిస్తున్నాం : డా.ప్రభావతి

ప్రభుత్వ ఆసుపత్రులలో ఉండాల్సిన మలేరియా నిర్ధారణ కిట్లు ప్రైవేటు ఆసుపత్రులకు ఎలా చేరాయనే విషయంపై విచారణ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మలేరియా విభాగం అడిషనల్ డైరెక్టర్ డా.ప్రభావతి చెప్పారు. కొన్ని జిల్లాలలో కిట్లు ప్రైవేటు ఆసుపత్రులకు చేరిన విషయం కొద్ది రోజుల క్రితం తమ దృష్టికి కూడా వచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వం సరఫరా చేసిన కిట్ల ద్వారా ఆశా వర్కర్లు రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి 24 గంటల్లోగా చికిత్స అందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వీటిని ల్యాబ్ టెక్నీషియన్లకు ఇవ్వడానికి లేదని ఆమె చెప్పారు.

ఎనిమిది రోజుల్లోగా ఫీజు బకాయిలు ఇవ్వాలి

రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి సిద్ధమన్న కృష్ణయ్య



మంగళవారం హైదరాబాద్‌లో విద్యార్థి సదస్సులో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్ (విద్యానగర్), ఆగస్టు 15,ప్రభాతవార్త: ఫీజు బకాయిలను ఎనిమిది రోజులలోపు చెల్లించకపోతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు తప్పవని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. రీఎంబర్స్‌మెంట్ లక్ష్యాన్ని నీరుగార్చి బడుగులను ఉన్నత విద్యకు దూరం చేస్తారా అని ప్రశ్నించారు. మంగళవారం విద్యానగర్‌లోని బిసిభవన్‌లో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యవర్గసమావేశం జరిగింది. పెండింగ్‌లో ఉన్న 1800 కోట్ల ఫీజుల బకాయిలు, ఫలితంగా విద్యార్థులకు ఎదురవుతున్న సమస్యలపై ఇందులో చర్చించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ 1800 క్లో రూపాయల పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించాలన్నారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్ జరగని కారణంగా విద్యార్థులను కళాశాలల యాజ మాన్యాలు వేధిస్తున్నాయని చెప్పారు. చదువుపూర్తయినా సర్టిఫికెట్ రాక విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లలేక పోతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. కులవృత్తుల కోసం వందల కోట్లు ఇస్తామంటున్న పాలకులకు బిసి విద్యార్థుల చదువులకు నిధులు ఇవ్వకపోవడంలోని ఆంతర్యమేమిటన్నారు. గొల్లకుర్మలకు 4500 కోట్లు, రజకులకు250 కోట్లు సహా నిధులిస్తు కులవృత్తులను ప్రోత్సహించడం మంచిదే కానీ అదే సమయంలో బిసిల విద్యాభివృద్ధికి ఎందుకు మద్దతు ఇవ్వరని నిలదీశారు. వచ్చే ఎనిమిది రోజుల్లో ఫీజు బకాయిలు చెల్లించాలని, లేదంటే పెద్దఎత్తున ఉద్యమం తప్పదన్నారు. ఎస్సీ, ఎస్టిల తరహాలోనే ఇంజనీరింగ్, ఎంబిఎ, ఎంసిఎ చదివే బిసి విద్యార్థుల ఫీజులను పూర్తిగా ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘం కన్వీనర్ జి.అంజి అధ్యక్షతన జరిగిన సమావేశంలో గుజ్జ కృష్ణ, కోట్ల శ్రీనివాస్, పి.సతీష్, టిఆర్ చందర్, కృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాష్ట్రం ముందుకు వెళ్తోంది

ఆర్‌డబ్ల్యుఎస్ ఇఎన్‌సి సురేందర్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 15 ప్రభాతవార్త: ఏ ఆశయంకోసం మహానుభావులు స్వాతంత్ర్యం కోసం పోరాడారో ఆ లక్ష్యాన్ని సాధించే దిశగా తెలంగాణ రాష్ట్రం పురోగమిస్తుందని ఆర్‌డబ్ల్యుఎస్ ఈఎన్‌సి సురేందర్‌రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు మార్గనిర్దేశనంలో అన్ని రంగాల్లో తెలంగాణ సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయితీరాజ్ కార్యాలయంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరగాయి. పంచాయితీరాజ్ ఇఎన్‌సి సత్యనారాయణరెడ్డి జాతీయ పతాకాన్ని ఎగువేసారు. ఆ తరువాత ఉద్యోగులంతా సంకల్ప్ సిద్ధి ప్రతిజ్ఞ చేశారు. ప్రతి ఒక్కరూ తమ తమ రంగాల్లో కష్టపడి పనిచేస్తే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. అది కూడా దేశభక్తేనన్నారు. ఆతరువాత ఇఎన్‌సి సురేందర్‌రెడ్డి సురేందర్‌రెడ్డి మాట్లాడారు. దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుందన్నారు. ఇంటింటికో నల్లాతో సురక్షిత మంచినీటిని అందిస్తూ యావత్ దేశానికి రోల్ మోడల్‌గా తెలంగాణ నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఈ సంవత్సరం డిసెంబర్ నాటికి రాష్ట్రంలోని అన్ని ఆవాసాలకు రక్షిత మంచినీటిని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ ప్రాజెక్టు డైరక్టర్ రాములు నాయక్, మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్లు జగన్‌మోహన్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డి, విజయపాల్‌రెడ్డి, కన్సల్టెంట్ నర్సింగరావు, రిటైర్డ్ ఈఎన్‌సి కొండల్‌రావులు పాల్గొన్నారు.



చెస్ ఛాంపియన్‌షిప్‌లో సత్తా చాటిన సుహాస్, అర్పిత

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర అండర్-7 చెస్ సెలక్షన్ ఛాంపియన్‌షిప్‌లో ఏ సుహాస్, అర్పిత సత్తా చాటారు. జాతీయ స్థాయి చెస్ టోర్నీ కోసం నిర్వహించిన ఈ టోర్నీలో వీరిద్దరూ విజేతగా నిలిచి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. వీరితో పాటు ఈ టోర్నీలో రెండో స్థానాల్లో నిలిచిన ప్రయాన్‌ష, అక్షర కూడా రాష్ట్ర జట్టులో చోటు దక్కించుకున్నారు. బాలుర మ్యాచుల్లో రంగారెడ్డి కింగ్స్ చెస్ అకాడమీకి చెందిన సుహాస్ (4పాయింట్లు), అర్జున్ ఆదిరెడ్డిపై గెలుపొందగా, మరో గేమ్‌లో ఆదిత్య (3.5పాయింట్లు) నంబియార్ ఆరవ్ (3పాయింట్లు)ను ఓడించాడు.బాలికల విభాగంలో అక్షర (4పాయింట్లు), అర్పిత (4 పాయింట్లు)ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది. అయితే మెరుగైన టైబ్రేక్ స్కోరు ఆధారంగా అర్పిత విజేతగా నిలిచింది. రాష్ట్ర జట్టుకు ఎంపికైన ఈ నలుగురు చిన్నారులు విజయవాడలో సెప్టెంబర్ 3 నుంచి 12వరకు జరిగే జాతీయ స్థాయి టోర్నీలో పాల్గొంటారు.

ధోనీ రికార్డు బ్రేక్

విరాట్ కోహ్లీ పేరిట మరో రికార్డు



పల్లెకెలె: విదేశాల్లో అత్యధిక టెస్టు విజయాలను సాధించిన రెండో భారత క్రికెట్ కెప్టెన్‌గా విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. శ్రీలంకపై విజయంతో భారత కెప్టెన్ కోహ్లీకి ఏడో టెస్టు విదేశీ గడ్డపై దక్కింది. దీంతో ఆయన మహేంద్రసింగ్ ధోనిపై ఉన్న రికార్డును అధిగమించినట్లైంది. గతంలో ధోని ఆరు విదేశీ టెస్టు విజయాల్ని సాధించారు. ఆరికార్డును కోహ్లీ చెరిపేశారు. విదేశాల్లో అత్యధిక టెస్టు విజయాలను సాధించిన భారత క్రికెట్ జట్టు కెప్టెన్‌గా గంగూలీ పేరిట ఉంది. గంగూలీ పేరిట 11 విదేశీ టెస్టు విజయాల్ని సాధించిన రికార్డు ఉంది. భారత జట్టు కెప్టెన్‌గా గంగూలీ 49 టెస్టులకు సారథ్యం వహించాడు. ధోని 60 టెస్టులకు కెప్టెన్‌గా భాధ్యతలను నిర్వర్తించాడు. కోహ్లీ ఇప్పటికీ 29 టెస్టులకు సారథిగా చేశారు. శ్రీలంక మూడో టెస్టులో భారత్ ఇని న్నింగ్స్ 171పరుగుల తేడాతో విజయం సాధించింది. మూడు అంతకంటే ఎక్కువ టెస్టుల సిరీస్‌ను గెలిచిన భారత జట్టుగా విరాట్ సేన నిలిచింది.

ధోనీని తీసెయ్యడానికి కఁష్మె వరు?

ఎంఎస్‌కె ప్రసాద్‌పై ధోనీ అభిమానుల ఆగ్రహం



న్యూఢిల్లీ: బిసిసిఐ చీఫ్ సెలెక్టర్ ఎంఎస్‌కె ప్రసాద్‌పై టీమిండియా మాజీ సారథి ధోని అభిమానులు ఆగ్ర హం వ్యక్తం చేస్తున్నారు. మహీ గురించి మాట్లాడేందుకు అసలు నువ్వు ఎవరు? అంటూ కాస్త ఘాటు గానే విమర్శిస్తున్నారు. శ్రీలంకతో టీ20, వన్డే మ్యాచ్‌లకు బిసిసిఐ సెలెక్టర్లు జట్టును ప్రకటించారు. టీమిండియా ప్రపంచకప్‌ల హీరో యువరాజ్‌సింగ్‌ను ఎంపిక చేయలేదు. అతడికి తనకిష్టమైన నీలం రంగు జెర్సీ వేసుకోలేదని పతాక శీర్షికల్లో వచ్చిన వార్తలు దుమారం రేపాయి. ఈనేపథ్యంలో యువీకి తలుపులు మూసుకుపోలేదని అతడికి విశ్రాంతి కల్పించామని ఎంఎస్‌కె ప్రసాద్ వివరణ ఇచ్చారు. అందులో భాగంగా ఎంపిక చేసే ప్రక్రియలో ధోనీ సహా అందరు ఆటగాళ్లపై చర్చిస్తామన్నారు. ఆశించిన రీతిలో ప్రదర్శన బాగా లేకుంటే మహీకి ప్రత్యామ్నాయం ఆలోచిస్తామన్నారు. దీంతో ధోనీ గురించి మాట్లాడ్డానికి నువ్వు ఎవరు అంటూ బిసిసిఐ చీఫ్ సెలెక్టర్‌పై ట్విట్టర్‌లో శ్రుతిమించిన వ్యాఖ్యలు పెడుతున్నారు అతడి అభిమానులు. వెస్టిండీస్‌తో జరిగిన చివరి వన్డేలో ధోనీ 114 బంతుల్లో 54 పరుగులు చేసి చెత్త రికార్డు మూటగట్టుకున్న సంగతి తెలిసిందే.

కుల్దీప్‌పై అంచనాలున్నాయి : ఎంఎస్‌కె ప్రసాద్

న్యూఢిల్లీ: చైనామన్ బౌలర్ కుల్దీప్ యాదవ్‌పై భారీ అంచనాలున్నాయని, అతడ్ని జాగ్రత్తగా వినియో గించుకోవాలని టీమిండియా మేనేజ్‌మెంట్ భావిస్తు





న్నట్లు చీఫ్ సెలెక్టర్ ఎంఎస్‌కె ప్రసాద్ వెల్లడించారు. శ్రీలంకతో ముగిసిన పల్లెకలె టెస్టులో కుల్దీప్ యాదవ్ పొదుపుగా బౌలింగ్ చేయడంతో పాటు ఐదు వికెట్లు తీసి భారత్ విజయంలో క్రియాశీలకంగా వ్యవహరించిన విషయం తెలిసిందే. 2019 ప్రపం చకప్ కోసం ఈ ఉత్తరప్రదేశ్ స్పిన్నర్ సిద్ధమయ్యేలా, అన్ని ఫార్మట్లలో తగినన్ని అవకాశాలు ఇవ్వనున్నట్లు ఎంఎస్‌కె స్పష్టం చేశారు. జట్టు ఎంపికలో సెలెక్టర్లుగా మాకు స్వల్ప,దీర్ఘకాలిక ప్రణాళికలున్నాయి. త్వరలోనే ఆస్ట్రేలియా,న్యూజిలాండ్‌తో సిరీస్‌ల్లో కుల్దీప్‌కి ఎక్కువ అవకాశాలిస్తాం. ఎందుకంటే మా ప్లాన్ 2019 ప్రపంచకప్‌కి జట్టుని సిద్ధం చేయడమే. టీ20, వన్డేల్లో అవకాశం ఇవ్వడం ద్వారా ప్రతిభని వెలుగులోకి తీయడం వెస్టిండీస్ పర్యటతోనే ఆరంభించాం అని ఎంఎస్‌కె వివరించారు.

శ్రీలంకలో జెండా ఎగరేసిన కోహ్లీ



ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని టీమిండియా శ్రీలంకలో వేడుకలు జరుపుకుంది. 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరిఒంచుకొని చివరి టెస్టు గెలిచిన క్యాండీలోనే బిసిసిఐ జెండా పండుగ ఏర్పాట్లు చేసింది. భారత క్రికెటర్లు, ప్రధాన కోచ్ రవిశాస్త్రి, సహాయ సిబ్బంది హాజరైన ఈ వేడు కల్లో కెప్టెన్ విరాట్ కోహ్లీ జెండా ఎగురువేశాడు. 15మంది ఆటగాళ్లు, అక్కడికి వచ్చిన కుటుంబ సభ్యులు, సహాయక సిబ్బంది తెలుపు రంగుదుస్తుల్లో వరుసగా నిలబడ్డారు. కోహ్లీ జెండా ఎగురవేసిన అనంతరం జాతీయ గీతం జనగణమనను ఆలపించారు. శ్రీలంకతో సుదీర్ఘ సిరీస్ నేపథ్యంలో భారత్ జట్టు ప్రస్తుతం అక్కడే పర్య టిస్తోంది. ఇప్పటికే ముగిసిన మూడు టెస్టుల సిరీస్‌లో తిరుగులేని ఆధిపత్యం ప్రదర్శించిన టీమిండియా విదేశీగడ్డపై తొలిసారి క్లీన్‌స్వీప్ సాధించి అరుదైన రికార్డు నెలకొల్పింది.

క్రికెటర్ల స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు: స్వాతంత్ర్య దినోత్స వం సందర్భంగా క్రికెట్ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పుడు మనమంతా పీలుస్తున్న స్వేచ్ఛా వాయువులు ప్రసాదించిన అమరులను గుర్తుచేసుకున్నారు. భారత త్రివర్ణ పతాకం శిఖరాన్ని మించిన ఎత్తులో ఎగరాలని కోరుకున్నారు. దేశం మరింత అభివృద్ధి మార్గం లో దూసుకపోవాలని ఆకాంక్షించారు.



– స్వాతంత్ర్య సమరయోధుడు, సైనికులు, పోరాటం చేసిన ప్రతి ఒక్కరినీ స్మరించుకుందాం. పేదరికం, విద్వేశం నుంచి మనకు స్వాతంత్యం లభించు గాక : **వీరేంద్ర సెహ్వాగ్**

– స్వతంత్ర్య భారతావనికి 70 ఏళ్లు. రోజురోజుకు మరింత బలపడుతున్నాం. భారతీయులందరికీ శుభాకాంక్షలు : **రవిచంద్రన్ అశ్విన్**

– మెరుగైన రేపటిని మనం చూసేందుకు చేసిన అమరవీరులకు వందనం. స్వేచ్ఛను గౌరవిద్దాం : **రోహిత్ శర్మ**

– అందరికీ స్వాతంత్ర్య దినోత్స వ శుభాకాంక్షలు. అంతర్జాతీయ వేదికపై భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు ఎంతో గర్విస్తున్నా: **శిఖర్ ధావన్**

– ఈ అద్భుత గడ్డపై పుట్టినందుకు గర్విస్తున్నా. మన జాతీయ పతాకం ఎల్లప్పుడూ శిఖరాన్ని మించిన ఎత్తులో ఎగరాలి. స్వేచ్ఛను ప్రసాదించిన మహనీయులకు నివాళులు : **మహ్మద్ కైఫ్**

– ఈస్వాతంత్ర్య దినోత్స వంనాడు మన పూర్వీకుల ధైర్యసాహసాలను, వారిచ్చిన స్వేచ్ఛ బహుమానాన్ని వేడుక చేసుకుందాం. మన త్రివర్ణ పతాకం ఎప్పుడూ అందనంత ఎత్తులో ఎగరాలి: **వివిఎస్ లక్ష్మణ్**

–మన మువ్వన్నెల జెండా అత్యంత ఎత్తులో ఎగరాలి. స్వాతంత్ర్య దినోత్స వశుభాకాంక్షలు : **అనిల్ కుంబ్లే**

భారతీయులను కట్టిపడేసిన అఫ్రిది: 71వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ప్రపంచ నలుమూలల నుంచి భారత్‌కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. పాకిస్తాన్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది ప్రత్యేక శుభాకాంక్షలు పలువురిని ఆకట్టుకుంటున్నాయి. ట్విట్టర్ ద్వారా భారత్‌కు స్వాతంత్ర్య దినోత్స వ శుభాకాంక్షలు తెలిపిన అఫ్రిది భారతీయులకు సోషల్ మీడియా వేదికగా ఓ సందేశం ఇచ్చారు. భారత్-పాక్ కలిసి ఉమ్మడిగా సహనశీలమైన శాంతియుత సమాజం కోసం కృషి చేయాలని ఆకాంక్షించాడు. దాయాది దేశాలు ఉమ్మడిగా కలిసి ముందుకు సాగడానికి మార్గం లేదా..! శాంతి, సహనం కోసం అందరం కలిసి పనిచేద్దాం. మానవతా విలువలను వ్యాప్తి చేయడానికి కృషి చేద్దాం అని అఫ్రిది పేర్కొన్నాడు. ఈ ఆశ వమ్ముకాకూడదంటూ తనదైన శైలిలో 'హోప్ నాటౌట్ 'అనే హ్యాస్ ట్యాగ్ జత చేశాడు. అఫ్రిది ట్వీట్ పెట్టిన కొద్దిసేపటికే ఆయన అభిమానులు, పాక్‌నెటిజన్లు కూడా భారత్‌కు స్వాతంత్ర్య దినోత్స వ శుభాకాంక్షలు చెబుతూ కామెంట్లు పెట్టడం విశేషం. ఇందుకు పలువురు భారతీయ నెటిజన్లు స్పందిస్తూ వారికి ధన్యవాదాలు తెలిపారు. భారత్, పాక్ మధ్య తాజా పరిస్థితుల నేపథ్యంలో అఫ్రిది చేసిన వ్యాఖ్యలు పలువురి మనసుకు హత్తుకున్నాయి. ఇరు దేశాల మధ్య సంబంధాలు ఎప్పుడూ ఇదేరీతిన ఉంటే, అంతకంటే సంతోషం ఏముంటుంది.



దుబాయ్‌లో అశ్విన్ క్రికెట్ అకాడెమీ?



దుబాయి: భారత ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ క్రికెట్ అకాడమీని దుబాయిలో ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నాడా, అంటే అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే చెన్నైలో జెన్ నెక్ట్స్ క్రికెట్ అకాడమీ అండ్ కింగ్స్ పేరుతో అశ్విన్ ఒక శిక్షణ కేంద్రాన్ని నడుపుతున్నాడు. ఇందులో కొత్త తరహా టెక్నాలజీని వినియోగించి యువ స్పిన్నర్లకి శిక్షణ ఇస్తున్నారు. దీనికి బ్రాంచ్ రూపంలో దుబాయ్‌లో ఒక అకాడమీని ఏర్పాటు చేయాలని అశ్విణ్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. శ్రీలంకతో ముగిసిన మూడు టెస్టుల సిరీస్‌లో అశ్విన్ 18 వికెట్లతో సత్తాచాటాడు. అయితే, వన్డే, టీ20 సిరీస్ నుంచి అతనికి సెలెక్టర్లు విశ్రాంతి నివ్వడంతో అశ్విన్ ఈ అకాడమీ పనులను పూర్తిచేసే పనిలో పడ్డాడట. కొద్దిరోజుల్లోనే ఇంగ్లాండ్‌లో జరుగుతున్న కౌంటీలు ఆడేం దుకు ఈ స్పిన్నర్ వెళ్లాలనుకుంటున్న విషయం తెలిసిందే. బిసిసిఐ నుంచి ఇప్పటికే అనుమతి కూడా లభించింది. అప్పటి లోపే ఈ అకాడమీ పనులు పూర్తి చేయాలని అశ్విన్ భావిస్తున్నాడట. కౌంటీల్లో వర్సెస్టర్‌షైర్ జట్టు కోసం సంతకం చేసిన అశ్విన్ దాదాపు నెలరోజుల పాటు అక్కడే మ్యాచ్‌లు ఆడనున్నాడు.

మన ఓపెనర్లకి కెరీర్‌లో బెస్ట్ ర్యాంకులు

రాకెట్‌లా దూసుకుపోయిన ధవన్, రాహుల్



దుబాయి: మూడు టెస్టుల సిరీస్‌లో శ్రీలంకని క్లీన్‌స్వీప్ చేయడంతో భారత ఆటగాళ్ల ర్యాంకులు దూసుకపోయాయి. టెస్టు విజయాల్లో కీలకంగా వ్యవహరించిన భారత ఓపెనర్లకి కెరీర్‌లో బెస్ట్ ర్యాంకులు దక్కాయి. ధవన్, రాహుల్‌లు ఐసిసి టెస్టు ర్యాంకింగ్స్‌లో కెరీర్‌లో అత్యుత్తమం సాధించారు. సోమవారం టెస్టు సిరీస్ ముగిసిన నేపథ్యంలో ఐసిసి మంగళవారం టెస్టు ర్యాంకింగ్స్‌ని ప్రకటించింది. ఈ సిరీస్‌లో రెండు శతకాలు బాది మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా ఎంపికైన ఓపెనర్ శిఖర్ ధావన్ పది స్థానాలు ఎగబాకి 29వ స్థానానికి చేరుకున్నాడు. మరో ఓపెనర్ కెఎల్ రాహుల్ ఆడిన రెండు టెస్టుల్లోనూ అర్ధశతకాలు సాధించి రెండు స్థానాలు మెరుగుపరుచుకుని 9వ స్థానానికి చేరుకున్నాడు. ఈ ఇద్దరికీ ఇవే కెరీర్‌లో బెస్ట్ ర్యాంకులు కావడం విశేషం. ఈసిరీస్‌లో టెస్టుల్లోకి అరంగేట్రం చేసిన హార్ధిక్ పాండ్యా, చివరి టెస్టులో 86 బంతుల్లోనే శతకం బాది అందర్నీ ఆశ్చర్య పరిచిన విషయం తెలిసిందే. తొలి టెస్టులో అర్ధశతంక బాది 113 స్థానంతో ర్యాంకు వేట ప్రారంభించిన హార్ధిక్, శతకంతో ఏకంగా 45 స్థానాలు ఎగబాకి ప్రస్తుతం 68 స్థానంలో నిలిచాడు. పేసర్లు మహ్మద్ షమీ, ఉమేశ్ ఒక్కోస్థానానికి ఎగబాకారు. షమీ 19, ఉమేశ్ యాదవ్ 21వ ర్యాంకుల్ల ఉన్నారు. చివరిటెస్టులో నిషేధానికి గురైన జడేజా బౌలింగ్ జాబితాలో నం.1స్థానాన్ని నిలబెట్టుకున్నా ఆల్ రౌండ్ జాబితాలో రెండు పాయింట్లు కోల్పోయి రెండో స్థానానికి పడిపోయాడు. బంగ్లాదేశ్ ఆల్‌రౌండర్ షకిబ్ అల్ హసన్ మళ్లీ అగ్రస్థానానికి చేరుకున్నాడు. అశ్విన్ మూడోస్థానానికి పరిమితమయ్యాడు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో జడేజా అగ్రస్థానం, అశ్విన్ మూడో స్థానంలో ఉండగా బ్యాటింగ్‌లో చతేశ్వర పుజారా, సారథి విరాట్ కోహ్లీ వరుసగా 4, 5 స్థానాల్లో కొనసాగుతున్నారు. జడేజా స్థానంలో జట్టులోకి వచ్చి 5వికెట్లు తీసిన చైనామన్ బౌలర్ కులదీప్ 29 ర్యాంకులు మెరుగు పరుచుకుని 58కు చేరుకున్నాడు.

శ్రీలంక మేనేజ్‌మెంట్ తీరుతోనే ఓటములు: అర్జున రణతుంగ




కొలంబో: జట్టు మేనేజ్‌మెంట్ తీరుతోనే శ్రీలంక ప్రదర్శన రోజురోజుకి తీసికట్టుగా మారుతోందని ఆదేశ మాజీ కెప్టెన్ అర్జున రణతుంగ అభిప్రాయపడ్డారు.సోమవారం ముగిసిన మూడు టెస్టుల సిరీస్‌లో శ్రీలంక 0-3తేడాతో భారత్ చేతిలో ఓటమి పాలైంది. పల్లెకలెలో జరిగిన చివరి టెస్టు, మరీ రెండున్నర రోజుల్లోనే ఆట ముగియడం, కనీసం ఒకరు కూడా చెప్పుకోదగ్గ స్కోరు చేయకపోవడంతో సర్వత్రా లంక జట్టుపై విమర్శలు చెలరేగాయి. అయితే ఓటములకి జట్టుని విమర్శించడం సరికాదని, తప్పులంతా మేనేజ్‌మెంట్ చేస్తోందని రణతుంగ పెదవి విరిచాడు. శ్రీలంక జట్టు సంక్షోభం దిశగా వేగంగా వెళ్తోంది. ఇక్కడ ఆటగాళ్లని మాత్రమే నిందించలేం. వారు ఇప్పటికే నిరుత్సాహంలో ఉన్నారు. ఇక్కడ తప్పులన్నీ జట్టు మేనేజ్‌మెంట్ చేస్తోంది. ఆటగాళ్లలో క్రమశిక్షణ కోసం ప్రయత్నించకపోవడం జట్టు ఎంపికలో కఠినమైన నిర్ణయాలకి వెనుకంజ వేయడం లాంటివి శ్రీలంక ఓటములకి కారణం అని రణతుంగ వివరించాడు.

కట్టుబాట్ల ముసుగులో అరాచకాలు, వెలివేతలు

కొల్లేరు గ్రామాలలో కొనసాగుతున్న ఆటవికపాలన

మండవల్లి:కృష్ణాజిల్లా:ఆగస్టు 15 ప్రభాతవార్త: స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు అయినప్పటికి నేటికి కొల్లేటిప్రాంత గ్రామాలలో కట్టుబాట్లు పేరున అటవికపాలన కొనసాగుతూనే ఉంది.మనది ప్రజాస్వామ్య దేశమైనప్పటికి కొల్లేటిగ్రామాలలో ప్రజాప్రతినిధులకు గుర్తింపులేదు.కొంతమంది ఎంపికచేసిన పెద్దలదే దాదాగిరి వారు ఏమిచేసినా ప్రశ్నించేవారు ఉండరూ. ఎవ్వరైనా ధైర్యంతో ప్రశ్నిస్తే వారిని చిత్రహింసలు పెట్టడం ప్రారంభం అవుతుంది.పెద్దల అరాచకత్వాలు అనేకమంది గ్రామాలలో అస్తులు కూడా అమ్ముకుని ఊరినుండి వెల్లిపోయిన సంఘటనలు కూడా ఉన్నట్లు తెలుపుతున్నారు.పెద్దల విధానాలను ప్రశ్నించిన మాజి ప్రతినిధిని 8 గంటలపాటు వృధ్ధుడు అని కూడా కనికరం లేకుండా నిలబెట్టడవంటి సంఘటనలు వెలుగులోకి రాగా ఇదేవిషయంపై అన్యాయమని చెప్పినవారిని కూడా గ్రామం నుండి వెలివేతకు గురైనట్లు తెలిసింది.రొయ్యలసాగులో నష్టపోయి అప్పులపాలైన వ్యక్తి తన అస్తి మొత్తాన్ని అమ్మి అప్పులవాళ్లకు చెల్లించాలని పెద్దలను కోరగా కొంతమంది పెద్దలు ఇంటికి తాళం వేసి ఇంటి యజమానిని నడిబజారుపాలు చెయ్యడం జరిగింది.ఒకటి కాదు రెండు కాదు అనేకమంది పెద్దల కభంధహస్తాల మధ్య నలిగిపోతూ అస్తులు కోల్పోతూ పెద్దల పెట్టే అరాచకాలకు అత్యహత్యలకు పాల్పడటానికి పూనుకున్నట్లు తెలుస్తుంది.బయటకు చెప్పుకోవడానికి గ్రామాలలో వున్న పరిస్దితి కారణంగా నోరువిప్పలేక పెద్దలకు ఎదురుచెప్పలేక భాధతో గ్రామాలలో అనేకమంది కుంగిపోతున్నట్లు తెలుస్తుంది.గతంలో కూడా కొల్లేటిగ్రామాలలో ఏర్పడిన వివాదాలకు పూర్తిగా నష్టపోయిన గ్రామాలు చేసిన తప్పును తెలుసుకుని మరలా అభివృద్ధిపై అడుగులు వేస్తుండగా కొన్నిగ్రామాలలోని పెద్దలు కొల్లేటిసరస్సులోని మత్యసంపద ద్వారా వస్తున్న అదాయం కారణంగా అరచకాలకు పాల్పడుతూ విలాసవంతమైన జీవితాలు గడుపుతున్నారనే వాఖ్యలు కూడా కొల్లేటి గ్రామాలలో సర్వదా వినిపిస్తున్నాయి.పెద్దలు ఏదిచేసినా అడ్డుచెప్పేవారికి కొల్లేటి ద్వారా వచ్చే అదాయాన్ని అడ్డుకట్ట వేస్తారని గ్రామాలలో పంచాయితీలు పెట్టి లక్షలాదిరూపాయిలు తప్పుగావేసి వసూలు చేయ్యడం జరుగుతుందని అందువలన భయపడిన పేదవర్గాలు బాధితులు పెద్దలకు అడ్డుచెప్పేందుకు భయపడటం జరుగుతున్నట్లు తెలుపుతున్నారు.పలు గ్రామాలలో పోలీసులు మైత్రి సమావేశాలు ఏర్పాటుచేసి కట్టుబాట్లు గ్రామాభివృద్ధికే కాని తప్పులు వంటి సంఘటనలు ఏర్పడిన పెద్దలపై చర్యలు చేపడతామని చెప్పినప్పటికి న్యాయ వ్యవస్ద కూడా కొల్లేటి గ్రామాలలో న్యాయవిజ్నాన సదస్సులను ఏర్పాటుచేసి కట్టుబాట్లు ముసుగులో అరాచకాలు సృష్టిస్తే చట్టం ఊరుకోదని హెచ్చరికలు చేసినా సాక్ష్యం చెప్పేవారు ఉండరనే అండతో కొల్లేటి గ్రామాలలో నేటికి పెద్దల పాలన పేదప్రజలకు ప్రాణాంతకంగా మారుతున్నట్లు తెలుపుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్వేచ్ఛాపాలనలేని కొల్లేటిగ్రామాలలో



కట్టుబాట్ల ముసుగులో గ్రామస్తులపై అరాచకత్వానికి పాల్పడుతున్న పెద్దలను గుర్తించి వర్గాన్ని చేతిలోకి తీసుకుని లక్షలాదిరూపాయిలు తప్పులు వేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కొల్లేటిప్రజలలో ప్రజాపాలన ఏర్పడేలా చర్యలు చేపట్టాలని కట్టుబాట్ల గ్రామాభివృద్ధికి మార్గంగా వుండి ప్రజలు స్వేచ్ఛగా ఉండేలా చర్యలు చేపట్టాలని కొల్లేటిప్రాంత ప్రజలు కోరుతున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/15-17 **Air Surcharge:** Delhi : 40 Ps.